RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :156 బుధవారం , సెప్టెంబర్ 24, 2025, పేజీలు -20 వెల :5/-



రాజన్న సిరిసిల్ల జిల్లా కీలక అంశాలపై సీఎం రేవంత్‌తో చర్చ

-12

## మేడారం సందర్శన..

## అభివృద్ధి పనులపై సమీక్ష

గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు



-కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది మేడారం చేసుకున్న పాపమేంది
-ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే
-కేంద్రానికి సిఎం రేవంత్ డిమాండ్
-జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు
-నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క - సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు - మిగతా2లో

## మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా



- ఒక్క ఇంటికీ నీరు ఇచ్చిన దాఖలాలు లేవు
- రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచిన కెసిఆర్ ప్రభుత్వం
- మంత్రి వివేక వెంకటస్వామి విమర్శలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ అని మంత్రి వివేక్ వెంకటస్వామి విమర్శించారు. 42 వేల కోట్ల రూపాయలతో మిషన్ భగీరథ పథకం తీసుకొచ్చి ఒక్క ఇంటికి చుక్క తాగు నీరు అందించలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్ల ప్రజా ధనాన్ని దోచుకుందని విమర్శించారు. మందమర్రి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు మంగళవారం 2లో

## సింగరేణి అభ్యున్నతికి కృషి

కాకా నుంచి నేటి వరకు ప్రత్యేక శ్రద్ధ: వివేక్ 2లో

(తెలంగాణ పత్రిక ప్రతినిధి)సింగరేణి సంస్థ లాభాల్లో ఉండడానికి దివంగత నేత, తన తండ్రి కాకా వెంకటస్వామి కారమణని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కాకా నుంచి తన తనయుడి వరకు సింగరేణి ఉన్నతికి కృషి చేస్తున్నారని అన్నారు.

## మేమంతా గిరిజనేతరులమే

- మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు
- మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదన
- స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) ములుగు జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలపై సుప్రీంకోర్టు స్టే విధించింది. మండల పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికల నిర్వహణపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పేర్కొంటూ గతంలో హైకోర్టు ప్రకటించడంపై ఆయా గ్రామాల గిరిజనేతరులు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. మంగపేట మండలంలోని 23 గ్రామాలు గిరిజన పరిధిలో లేవని 1950లో రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ అయ్యాయి.మేమంతా గిరిజనేతరులమే.. మా గ్రామాలను గిరిజన గ్రామాలుగా ఎలా గుర్తిస్తారు అంటూ మంగపేట మండలంలోని 23 గ్రామాల ప్రజల వాదించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో 23 గ్రామాల్లో స్టే విధిస్తూ సుప్రీం ఆదేశం ఇచ్చింది. దీనిపై 2013లో గిరిజన సంఘాలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. నిజాం ఆర్డర్ ఆధారంగా గిరిజన గ్రామాలుగా పరిగణించాలని తీర్పు ఇచ్చింది. రాష్ట్రపతి ఉత్తర్వులను పక్కన పెట్టి.. - మిగతా2లో

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు



-లక్షల కోట్లు అప్పులు చేసి ఆగంచేసారు
-మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి- మిగతా2లో

## 'గ్రూప్-1 తీర్పు'పై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) గ్రూప్-1 జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను రద్దు చేస్తూ.. ఇటీవల వెలువడిన తీర్పుపై హైకోర్టులో మరో అప్పీల్ దాఖలైంది. గ్రూప్-1 ఉద్యోగానికి ఎంపికైన అభ్యర్థి ఒకరు ఈ అప్పీల్‌ను దాఖలు చేశారు. జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని విజ్ఞప్తి చేశారు. దీంతో సదరు అభ్యర్థి అప్పీల్‌ను ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారణకు స్వీకరించింది. టిజిపిఎస్సి కూడా అప్పీల్ దాఖలు చేశారని న్యాయవాది పేర్కొనగా.. ఈ రెండు పిటిషన్లు కలిపి విచారిస్తామని ధర్మాసనం తెలిపింది.

## నల్గొండ ఎప్పటికీ కాంగ్రెస్ అడ్డానే




- కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలం: కోమటిరెడ్డి

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలయ్యిందని..అది మునిగిపోయే నావ అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నల్గొండ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన ఆయన.. నల్గొండ జిల్లాలో ఓ నాయకుడు ఉన్నాడు.. ఎప్పుడూ గెలిచిన రెండు వేల లోపు మెజార్టీనే ఇక మళ్ళీ గెలవడని జగదీష్ రెడ్డిని ఉద్దేశించి సెటైర్ వేశారు. నల్గొండ గడ్డ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.. కాంగ్రెస్ కండువా మోసే నిఖార్సైన కార్యకర్తలే పార్టీకి బలం అని చెప్పారు. 30 ఏళ్లుగా తనను అక్కున చేరుకున్న కార్యకర్తలకు ఏమిచ్చినా ఋణం తీర్చుకోలేనన్నారు. ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేర్చే బాధ్యత కార్యకర్తలదేనని చెప్పారు. గ్రామీణ రోడ్లు అన్ని డబుల్ రోడ్లుగా మారుస్తా .. విద్యా,వైద్యంలో ఇంకా మెరుగైన సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ వ్యాప్తంగా వంద శాతం కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడాలని చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

## జిఎస్టీపై ఎనిమిదేళ్లుగా దోపిడీ

ఇప్పుడేమో సంబరాలా: పొన్నం ఆగ్రహం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి) జీఎస్టీ విషయంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటన దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశ ప్రజలను దోచుకునేందుకే నాడు జీఎస్టీని ఆయుధంగా వాడారని, వాళ్లే పన్నులు వేసి, వాళ్లే తగ్గించి, ఇప్పుడు వాళ్లే సంబురాలు చేసుకుంటున్నారని దీనిని మించిన మూర్ఖత్వం మరొకటి ఉండదని ఆయన దుయ్యబట్టారు. మంగళవారం గాంధీ భవన్‌లో మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడుతూ 8 ఏళ్లుగా జీఎస్టీ పేరుతో పేదల రక్తం తాగి ఇప్పుడు పేదలకు లబ్ధి చేసినట్టు- బిజెపి నాయకులు బిల్డప్ ఇస్తున్నారని ఆయన ఫైర్ అయ్యారు. జీఎస్టీ తగ్గింపు అంత ఎన్నికల డ్రామా అని, ఇంకా జీఎస్టీ ఫలాలు పేదోడికి అందలేదన్నారు.

## కెసిఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్ అభివృద్ధి

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి 2లో

## కెటిఆర్‌కు అరుదైన గౌరవం

2లో

తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025కు ఆహ్వానం

## నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమీషన్

కేంద్ర,రాష్ట్ర ప్రబుత్వాలపై మండిపడ్డ హరీష్ రావు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) నెలల తరబడి రేషన్ కమీషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్‌రావు మండిపడ్డారు. - మిగతా2లో



## యువత నిరుద్యోగ సమస్యకు ఓటు చోరీనే కారణం.. రాహుల్ ఆరోపణ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ 'ఓటు చోరీ'కి పాల్పడుతోందంటూ పదేపదే విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ తాజాగా దేశంలోని యువత నిరుద్యోగానికీ, ఓటు చోరీకి ముడిపెట్టి విమర్శలు చేశారు. బీజేపీ చేస్తున్న ఓటు చోరీ ఫలితంగానే దేశంలోని యువత నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారని అన్నారు. ప్రజల సమస్యలను కేంద్రం పట్టించుకోవడం లేదని, కేవలం సంస్థలను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికారంలో కొనసాగుతోందని ఆరోపించారు. -2లో

## చివరి అంకానికి 'స్థానిక' ఎన్నికలు

- 42 శాతం బిసి రిజర్వేషన్ల దాదాపు ఖరారు..
-బీసీలకు 13 జడ్పీ, 237 ఎంపీపీ, జడ్పీటీసీ,
-2,421 ఎంపీటీసీ, 5,359 పంచాయతీ స్థానాలు..
-పంచాయతీరాజ్ శాఖ నుంచి ప్రభుత్వానికి నివేదిక.




(తెలంగాణ పత్రిక ప్రతినిధి)రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ముహూర్తం దగ్గర పడుతోంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ముందస్తు ప్రక్రియను ప్రభుత్వం వేగవంతం చేసింది. ఈ ఎన్నికల్లో బిసి రిజర్వేషన్లే ప్రధాన అంశంగా ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉంది. ఇక ఎంత మాత్రం ఆలస్యం చేయకుండా ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావడంతో ఆ ప్రక్రియ చివరి అంకానికి చేరింది. రిజర్వేషన్లను తేల్చాల్సిన బాధ్యతను పంచాయతీరాజ్ శాఖకు అప్పగించడంతో ఆ శాఖ దాదాపుగా ఖరారు చేసి ప్రభుత్వానికి మంగళవారం అందజేసినట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వం పరిశీలన తర్వాత ప్రత్యేక జివోను జారీ -2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నినాదం



## మేమంతా గిరిజనేతరులమే

-మొదటి పేజీతరువాయి: నిజాం ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకోవడంపై స్థానికులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ గ్రామాలను గిరిజన గ్రామాలుగా పరిగణించవద్దని పిటిషన్‌లో పేర్కొన్నారు. 1950లో రాష్ట్రపతి ఇచ్చిన ఉత్తర్వుల్లో మంగపేట మండలంలో 23 గ్రామాలు లేవని గిరిజనేతరుల తరఫు న్యాయవాది విష్ణువర్ధన్ రెడ్డి కోర్టులో వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతున్న వేళ స్టే ఇవ్వాలని కోరారు. దీంతో ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం.. హైకోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మంగపేట పరిధిలోని 23 గ్రామాల్లో స్థానిక ఎన్నికలపైనా స్టే ఇస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## కెసిఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్ అభివృద్ధి

-మొదటి పేజీతరువాయి: గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన నిధులతోనే బీర్కూర్‌ను అభివృద్ధి చేశానని ప్రస్తుత ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గతంలో ఎన్నో విధాలుగా నియోజకవర్గానికి నిధులు తీసుకుని వచ్చానని అన్నారు. బీర్కూర్ ఎస్సీ వాడలో రూ.65 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు- చేసిన సభలో మాట్లాడారు. సొంత స్థలాలు ఉన్నవారు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవాలని సూచించారు. ప్రభుత్వం రైతులకు బోనస్ ఇచ్చే ఆలోచనలో ఉందని చెప్పారు. ఆగ్రో ఛైర్మన్ కాసుల బాల్ రాజ్, సొసైటీ- ఇన్‌ఛార్జి ఛైర్మన్ రాములు, శంకర్, శశికాంత్, రాములు, కాంతు రెడ్డి, బస్వరాజ్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు అరుదైన గౌరవం

-మొదటి పేజీతరువాయి: బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్‌కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరగనున్న ప్రతిష్టాత్మక 'తాల్ హాస్పిటల్స్ హెల్త్‌ఫెస్ట్ 2025' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని తాల్ హాస్పిటల్స్ సీఈఓ శ్రీ సాయి గుండవెల్లి హైదరాబాద్‌లో కేటీఆర్‌కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్శిటీ- మాజీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్ కూడా గుండవెల్లి వెంట ఉన్నారు. అక్టోబర్ 24న కాలిఫోర్నియాలోని యూనివర్సిటీ- ఆఫ్ కాలిఫోర్నియా శాన్ డియాగో లో ఈ 'హెల్త్‌ఫెస్ట్ 2025' నిర్వహించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య నిపుణులు, విధాన నిర్ణేతలు, ఆవిష్కర్తలు, మార్పు తీసుకొచ్చేవారిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, భవిష్యత్ ఆరోగ్య సంరక్షణపై చర్చించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, వ్యక్తిగత వైద్యం, డిజిటల్ హెల్త్‌కేర్ ఆవిష్కరణలు, సమీకృత వైద్య సంరక్షణ, ప్రపంచవ్యాప్తంగా మెరుగైన ఆరోగ్య సేవలకు మార్గాలు వంటి అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ అంతర్జాతీయ కార్యక్రమంలో కేటీ-ఆర్ కీలకోపన్యాసం ఇవ్వనున్నారు. తెలంగాణలో -టె-క్నాలజీ ఆధారిత పాలన, ఆవిష్కరణలతో కూడిన అభివృద్ధి, ఆరోగ్య రంగంలో తీసుకువచ్చిన విధానాలు ప్రపంచ ప్రజలకు ఎంతో విలువైనవిగా ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ఆహ్వానాన్ని కేటీఆర్ అంగీకరించినందుకు టచ్-ఎ-లైఫ్ ఫౌండేషన్ ధన్యవాదాలు తెలిపింది. హెల్త్‌ఫెస్ట్ 2025లో ఆయన భాగస్వామ్యం ఈ వేదికపై అర్థవంతమైన చర్చలకు దోహదపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## యువత నిరుద్యోగ సమస్యకు ఓటు చోరీనే కారణం.. రాహుల్ ఆరోపణ

-మొదటి పేజీ తరువాయి: 'ఈ దేశంలోని యువత ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య నిరుద్యోగం. దీనికి ఓటుచోరీతో నేరుగా ప్రమేయం ఉంది. ఏ ప్రభుత్వమైనా ప్రజావిశ్వాసం పొంది గెలిచినట్లయితే యువతకు ఉపాధి, అవకాశాలు కల్పించేందుకు తొలి ప్రాధాన్యత ఇస్తుంది. కానీ బీజేపీ నిజాయితీగా ఎన్నికల్లో గెలువదు. ఓట్లు చోరీ చేసి, సంస్థలను గుప్పిట్లో పెట్టుకుని అధికారం సాగిస్తోంది' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ పేర్కొన్నారు. సంస్థలను బీజేపీ గుప్పిట్లో పెట్టుకోవడం వల్ల ఉద్యోగాలు తగ్గిపోయి, రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కుప్పకూలిందని, యువకుల భవిష్యత్‌ను చీకట్లోకి గెంటుతున్నారని ఆరోపించారు. 'దేశ యువతకు కష్టించే స్వభావం ఉంది. కలలు కంటారు. భవిష్యత్ కోసం పోరాడతారు. కానీ మోదీ మాత్రం పీఆర్‌తో బిజీగా ఉంటారు. బిలియనీర్లకు లబ్ది చేకూరుస్తుంటారు. యువత కలలను భగ్నం చేస్తారు' అని రాహుల్ విమర్శించారు. పరిస్థితి మారుతోంది దేశ యువత ఉద్యోగాల లూటీలు, ఓటు చోరీలను సహించేందుకు సిద్ధంగా లేరని, పరిస్థితి మారుతోందని రాహుల్ అన్నారు. తమ నిజమైన పోరాటం కేవలం ఉద్యోగాలకే పరిమితం కాదని, ఓటు చోరీకి సంబంధించినదని గ్రహిస్తున్నారని చెప్పారు. ఎన్నికల చోరీ కొనసాగినంత కాలం నిరుద్యోగం, అవినీతి పెరిగిపోతూనే ఉంటుందన్నారు. నిరుద్యోగం, ఓటు చోరీ నుంచి దేశాన్ని విముక్తి చేయడమే నిజమైన దేశభక్తి అని రాహుల్ పేర్కొన్నారు.

## కెసిఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

-మొదటి పేజీ తరువాయి: రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

## మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష

-మొదటి పేజీతరువాయి: ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని



నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు. చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.

## మిషన్ భగీరథతో 42వేల కోట్లు వృధా

-మొదటి పేజీ తరువాయి: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో అక్రమ కేసులు, అక్రమ అరెస్టులతో కేసీఆర్ రాచరిక పాలన సాగించాడని విమర్శించారు. పదేండ్లలో రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసిన రూ.8లక్షల కోట్ల అప్పుకు నెలకు రూ.5 వేల కోట్ల వడ్డీ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో కేవలం బీఆర్‌ఎస్ లీడర్లకే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారని.. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశానని తెలిపారు. 9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పదేండ్లలో ఒక్క రేషన్ కార్డు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్‌లో పాల్గొనకుండా చేసిందని.. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవని.. తానొచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి చేపట్టానని తెలిపారు. కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించిందని ఆరోపించారు.అమృత్ స్కీంతో మందమర్రి ప్రజలకు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుందని చెప్పారు.

## సింగరేణి అభ్యున్నతికి కృషి

-మొదటి పేజీ తరువాయి: మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని శాంతి నగర్ ఏరియాలో ఉన్న దుర్గా మాత మండపంలో మంత్రి వివేక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్‌కి ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు, రాష్ట్ర ప్రజలు సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నానని తెలిపారు. 1995లో సింగరేణి నష్టాల్లోకి వెళితే ఆనాటి కేంద్ర మంత్రి, తన తండ్రి కాకా వెంకటస్వామి ప్రధానిని ఒప్పించి సింగరేణికి రూ.10 వేల కోట్లు- సహకారం అందించారని గుర్తు చేశారు. ఇవాళ సింగరేణి లాభాల్లో ఉందంటే దానికి కారణం కాక వెంకటస్వామి అని అన్నారు. సింగరేణి అభివృద్ధి కోసం కాకా వెంకటస్వామి నుంచి తన కుమారుడు, ఎంపీ గడ్డం వంశీ కృష్ణ వరకు కృషి చేస్తున్నారని చెప్పారు. తాను పెద్దపల్లి ఎంపీగా ఉన్న కాలంలో రామగుండం ఫెర్టిలైజర్ కంపెనీ మూతపడితే.. దానిని తెరిపించడం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రూ.6 వేల కోట్ల ఆర్థిక సహాయం అందేలా చూశానని గుర్తు చేశారు.

## నెలల తరబడి పెండింగ్‌లో రేషన్ కమిషన్

-మొదటి పేజీ తరువాయి: నెలల తరబడి రేషన్ కమిషన్ చెల్లించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల జీవితాలతో చెలగాటం ఆడటం దుర్మార్గం అని మాజీ మంత్రి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఏ హరీశ్‌రావు మండిపడ్డారు. పేదలకు రేషన్ బియ్యం పంపిణీ చేస్తూ, వారి ఆకలి తీర్చుతున్న రేషన్ డీలర్లకు.. కాంగ్రెస్, బిజెపి ప్రభుత్వాల తీరుతో పస్తులుండే పరిస్థితి రావడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించిన కమిషన్ అందక వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటు-ంటే ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తుండటం దారుణమని అన్నారు. రేషన్ డీలర్లు మంగళవారం నగరంలోని తన నివాసంలో హరీశ్‌రావును కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, అభయహస్తం పేరిట విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో రేషన్ డీలర్లకు 5 వేల గౌరవ వేతనంతో పాటు- కమిషన్ పెంపు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు.అధికారంలోకి వచ్చి 22 నెలలు అవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదని, ఎన్నికల ముందు అబద్ధపు హామీలతో నమ్మించి, ఇప్పుడు నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాటలు తప్ప చేతలులేని కోతల ప్రభుత్వం ఇది అని విమర్శించారు. బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో సచివాలయానికి రేషన్ డీలర్లను ఆహ్వానించి వారి సమస్యలను విని పరిష్కరించామని గుర్తు చేశారు. మెట్రిక్ టన్నుకు ఇచ్చే కమిషన్‌ను 900 నుంచి 1400 రూపాయలకు పెంచామని, ప్రభుత్వంపై 139 కోట్ల అదనపు భారం పడుతున్నా రేషన్ డీలర్ల సంతోషం కోసం కెసిఆర్ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. 2014లో మెట్రిక్ టన్నుకు 200 రూపాయలుగా ఉన్న కమిషన్‌ను, 1400 రూపాయలకు పెంచామని, 17వేలకు పైగా ఉన్న రేషన్ డీలర్ల ముఖాల్లో చిరునవ్వులు నింపామని అన్నారు. కమిషన్ చెల్లించడమే కాదు, కరోనా సమయంలో సేవలందిస్తూ మరణించిన 100 మంది డీలర్ల వారసులకు కారుణ్య నియామకం కింద డీలర్‌షిప్ మంజూరు చేశామని చెప్పారు. రేషన్ డీలర్‌షిప్ వయో పరిమితిని 40 నుంచి 50 ఏళ్లకు పెంచామని అన్నారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీని సైతం అమలు చేయకుండా రేషన్ డీలర్ల పాలిట శకునిలా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. రేషన్ డీలర్లకు బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల సంబురాన్ని లేకుండా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దుర్మార్గ వైఖరిని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న కేంద్ర ప్రభుత్వ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సెప్టెంబర్ కమిషన్‌ను వెంటనే విడుదల చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు- 5 వేల గౌరవ వేతనం, కమిషన్ పెంపు ప్రకటించాలని హరీశ్‌రావు బిఆర్‌ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

## చివరి అంకానికి 'స్థానిక' ఎన్నికలు

-మొదటి పేజీ తరువాయి:
ఇందుకు అవసరమైన క్షేత్రస్థాయి ఏర్పాట్లు జరిగిపోయాయి. ఇక రిజర్వేషన్లు కూడా తేలిపోవడంతో జిల్లాల్లో యంత్రాంతం సిద్ధంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 12,760 గ్రామపంచాయతీలు, 1,12,534 వార్డులు, 5,763 ఎంపీటీసీలు, 565 ఎంపీపీలు, 565 జడ్పీటీసీలు, 31 జడ్పీ ఛైర్‌పర్సన్ స్థానాలకు రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియ సోమవారం రాత్రి వరకు ముమ్మరంగా సాగింది. వార్డు సభ్యుల రిజర్వేషన్లను ఎంపీడీవోలు, సర్పంచ్, ఎంపీటీసీల రిజర్వేషన్లను ఆర్డీవోలు, ఎంపీపీ, జడ్పీటీసీలకు జిల్లా కలెక్టర్లు, జడ్పీ ఛైర్మన్ల రిజర్వేషన్లను పంచాయతీరాజ్ శాఖ కమిషనర్లు ఖరారు చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. బీసీ రిజర్వేషన్లకు 2024 కుల సర్వే వివరాలను పరిగణనలోకి తీసుకుని ఖరారు చేసినట్లు సమాచారం. 42 శాతం బిసిలకు రిజర్వేషన్ అమలైతే ఇలా ఉండొచ్చు విశ్వసనీయ సమాచారం మేరకు 42 శాతం బిసి రిజర్వేషన్ల విధానం అమలైతే బీసీలకు 13 జడ్పీ, 237 ఎంపీపీ, జడ్పీటీసీ, 2,421 ఎంపీటీసీ, 5,359 పంచాయతీ స్థానాలు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ప్రభుత్వం అధికారికంగా జీవో వచ్చిన తర్వాత మాత్రమే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇక ఎస్సీ, ఎస్‌టి కులాలకు 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోనున్నట్లు తెలుస్తోంది. గతంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం 2019 ఎన్నికల్లో 2,345 గ్రామ పంచాయతీలు, 90 జడ్పీటీసీలు, 95 ఎంపీపీలు, 1,011 ఎంపీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకునేందుకు వీలుగా బిసిల రిజర్వేషన్లను పెంచేలా ఇచ్చిన హామీని నిలబెట్టుకునేందుకు ప్రయత్నిస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో ఆమోదించిన బిల్లుపై కేంద్రం నుంచి ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువడలేదు. మరోవైపు హైకోర్టు విధించిన గడువు సెప్టెంబర్ 30 సమీపిస్తుండటంతో ప్రభుత్వం జివో జారీ చేసి రిజర్వేషన్లను అమలు చేసేలా ప్రత్యామ్నాయ మార్గాన్ని అనుసరిస్తోంది. దీంతో ఈ ప్రక్రియను కొనసాగించేందుకు గడువు పొడిగించాలని హైకోర్టును కోరే యోచనలో ప్రభుత్వం ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను పెంచుతూ జీవో తదితర అంశాలపై రానున్న రెండు మూడు రోజుల్లోనే జరిగే సీఎం, మంత్రుల సమావేశంలో అధికారికంగా ప్రకటన వస్తుందని సమాచారం. కాగా మరో వైపు ప్రభుత్వం నుంచి ప్రత్యేక జివో విడుదలైన తర్వాత ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నద్ధంగా ఉంది. గ్రామ స్థాయి నుంచి ఎన్నికల ఏర్పాట్లలో అధికార యంత్రాంగం కాగా పంచాయతీ ఎన్నికలు, పరిషత్ ఎన్నికల నిర్వహణకు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అధికార యంత్రాంగం నిమగ్నమైంది. ఎన్నికల తేదీలను ప్రభుత్వం ఏ క్షణమైనా ఖరారు చేస్తే సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్లు, జెడ్పీ సీఈవోలు, డీపీవోలు, గ్రామ కార్యదర్శులందరికి ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. కులాల వారీగా రిజర్వేషన్లు, బూత్‌ల వారీగా బ్యాలెట్ పేపర్లు, పోలింగ్ బూత్‌ల ఏర్పాట్లలో పకడ్బంధీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాజకీయ పార్టీల గుర్తులపై ఎంపిటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలే మొదట జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. అన్ని జిల్లాల్లోల్లో పంచాయతీ కార్యదర్శులు వార్డుల వారీగా ఓటర్ల జాబితాలపై కులాల వారీగా మార్కింగ్ మొదలుపెట్టారు. రెండురోజుల్లోగా ఈ ప్రక్రియ పూర్తికావొచ్చునని తెలిసింది. రాష్ట్రం యూనిట్‌గా తీసుకొని ఆయా సామాజిక వర్గాలకు జడ్పీ సీట్లను ప్రభుత్వం కేటాయిస్తుంది. జిల్లాల వారీగా వీటిని పంచాయతీరాజ్ కమిషనర్ ఖరారు చేస్తారు. -ఎంపీపీల స్థానాలను ఏ స్థానం ఎవరికి రిజర్వ్ చేయాలనేది జిల్లా కలెక్టర్ నిర్ణయిస్తారు.- జెడ్పీటీసీ, ఎంపిటిసి స్థానాల రిజర్వేషన్లను కూడా జిల్లా కలెక్టర్ ఖరారు చేస్తారు. 2018 పంచాయతీరాజ్ చట్టం ప్రకారం మొదట ఎస్టీలకు, ఆ తర్వాత ఎస్సీలకు, బీసీలకు, తర్వాత మహిళలకు సీట్లు రిజర్వు చేస్తారు. ఇక మిగిలిన సీట్లు జనరల్ కేటగిరీగా నిర్ధారిస్తారని అధికార వర్గాల సమాచారం. -కాగా సర్పంచ్‌ల రిజర్వేషన్, స్థానాలు ఆర్డీవోలు, వార్డు సభ్యుల రిజర్వేషన్లు ఎంపీడీవోల స్థాయిలో ఖరారు అవుతాయని చెబుతున్నారు. దీంతో స్థానిక ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు దాదాపు పూర్తి చేసింది. ఇక నిర్ణయం ప్రకటించడమే ఆలస్యమని తెలుస్తోంది.

# లయన్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

పెద్దపల్లి, నియోజకవర్గం సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక)

లయన్స్ ఇంటర్నేషనల్ సంస్థ 320జి ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా స్థాయి బతుకమ్మ వేడుకలను పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని సరస్వతి శిశుమందిర్ పాఠశాల లో డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ లయన్ రేకులపల్లి సుష్మ అధ్యక్షతన నిర్వహించనైనది. ఈ వేడుక పెద్దపల్లి లో ఉన్న లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు నాన్ లయన్స్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ లయన్ రేకులపల్లి సుష్మ మాట్లాడుతూ, ప్రపంచంలోనే పూలను పూజిస్తూ పూలతో జరుపు కునే అతిపెద్ద పండుగ తెలంగాణ బతుకమ్మ పండగ అని అన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ అని తెలంగాణ అస్తిత్వం బతుకమ్మలోనే ఉంది అని అన్నారు.మన సంస్కృతిని కాపాడుకోవడంలో భాగంగా లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో బతుకమ్మ



వేడుకలను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ వేడుకల లో పాల్గొన్న వారిలో నుండి 3ఉత్తమ బతుకమ్మల కు 1,2,3,వ బహుమతులు అందజేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న వారిలో నుండి 10 మందికి లక్కీ డిప్ ద్వారా ఆకర్షనీయ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ రీజియన్ 8 చైర్మన్ రేకులపల్లి శశాంక్,డిస్ట్రిక్ట్ మైక్రో క్యాబినెట్



మెంబెర్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి,జోన్ చైర్మన్లు సాదుల వెంకటేశ్వర్లు,తోడుపునూరి శ్రీనివాస్,వివిధ క్లబ్బుల అధ్యక్షులు బోడకుంట రాంకిషన్,చంద్రగిరి వంశీరాజ్ లైశెట్టి అనిత కావేటి రాజగోపాల్,వేల్పుల రమేష్, కంకటి శ్రీనివాస్,మీసాల సత్యనారాయణ, మహేందర్ రావు, జక్కుల సాయిలు,దుబాసి కుమార్, మహేందర్ రెడ్డి,మట్టి రాంరెడ్డి,లయన్ వరాహ గిరి,కోల అనిత తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ లో చేరిన బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు

**- గులాబీ కండువా కప్పి ఆహ్వానించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 23 :-

నెరడిగొండ మండల బిజెపి కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేష్ మంగళవారం రోజు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరితో పాటు కిసాన్ మోర్చా మండల కార్యదర్శి ఉయిక గంగాధర్, మండల ఉపాధ్యక్షుడు గస్కంటి సంజీవ్, బిజెపి నాయకులు చెట్పల్లి సంతోష్, రవి గార్లు గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కిసాన్ మోర్చా అధ్యక్షుడు చెట్పల్లి వెంకటేష్ మాట్లాడుతూ



రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమని అనిల్ జాదవ్ నాయకత్వంలోనే బోథ్ నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడుస్తుందని నమ్మి పార్టీలో చేరడం జరిగిందన్నారు. అనంతరం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీఆర్ఎస్ పార్టీ విజయదంఖా మోగియ్యనుందని ప్రతీ కార్యకర్త కంకణం కట్టుకొని పార్టీ బలోపేతానికి కృషి



చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ ఎంపిపి రాథోడ్ సజన్, దేవేందర్ రెడ్డి, నాయకులు సాబ్లే సంతోష్ రాథోడ్ రాజశేఖర్, రాథోడ్ సురేందర్, గులాబ్, లక్ష్మణ్, గణేష్ నాయక్, మాజీ సర్పంచ్ మురళి, గోపి, వెంకటరమణ, చవాన్ రాంకుమార్ లతో పాటు తదితరులు ఉన్నారు.

## స్వయం సహాయక సంఘాలలో చేరి మహిళా సభ్యులకు రాబోయే రోజులు మంచి భవిష్యత్తు

**- ఉట్నూర్ ఐటీడీఏ ట్రైబల్ ఏరియా డిపిఎం ఉట్నూరు మండల ప్రత్యేక అధికారి జాడి మల్లేష్.**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 23 :-

స్వయం సహాయక సంఘాలలో చేరడానికి ముందుకు వచ్చే మహిళలకు రాబోయే రోజులలో మంచి బంగారు భవిష్యత్తు ఉంటుందని ఉట్నూర్ ఐటీడీఏ ట్రైబల్ ఏజెన్సీ ఏరియా డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ ఉట్నూర్ మండల ప్రత్యేక అధికారి జాడి మల్లేష్ అన్నారు. సోమవారం ఉట్నూరు మండలం లోని చింతగూడ గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రామ సంఘ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై. సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలన్నీ స్వయం సహాయక సంఘాల ఉన్న మహిళలపైరెట్టితే అమలు చేయబోతుందని. ప్రచుస్తము సంఘాలలో లేని మహిళలు 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులు మహిళలు వికలాంగులు కిషోర్ బాలికలు. కొత్తగా సంఘాలు



ఏర్పాటు చేసి ఆ సంఘాలలో చేరితే రాబోయే రోజులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరంగా అమలు చేసే ప్రతి పథకం మహిళలకు దరికి చేరుతుందని అన్నారు. స్వయం సహాక సంఘాలలో ఉన్న ప్రతి మహిళలకు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి బ్యాంకు స్త్రీనిధి ఎస్ వి ఈ పి పి ఎం ఈ జి పి ఈఎంఎఫ్ఎం ఈ రుణాలను తక్కువ వడ్డీకి రుణాలు లభిస్తాయని అన్నారు. స్వయం సహాయక సంఘాలు ఉన్న ప్రతి మహిళలకు ప్రమాద బీమా



కల్పించబడుతుందని అన్నారు. అనంతరం అదే గ్రామంలో పదిమంది గ్రూప్లో చేయడానికి ముందుకు రావడంతో అక్కడనే ఉండి నూతన స్వయం సహాయక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సీసీకే నరసయ్య వివో ఏ గ్రామ సంఘాల ఓబీలు కార్య నిర్వాహక సభ్యులు పాల్గొన్నారు. అనంతరం డిపిఎం సీసీలు కలిసి వెదురు బాంబు చెట్లుని ఖాళీ స్థలాలు ఉన్న చోట వెళ్లి రైతులతో వెదురు చెట్లను నాటించారు.

# 2011 జనాభా లెక్కల ఆధారంగా స్థానిక సంస్థల రిజర్వేషన్ల ఖరారు

**- ఈ నెల 23 నాటికి రిజర్వేషన్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎస్ ఆదేశం**

**- వందల కోట్లు ఖర్చు పెట్టి చేసిన కుల గణన బూడిదలో పన్నీరు**

సంగారెడ్డి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం జడ్పీటీసీ, జడ్పీ చైర్పర్సన్, ఎంపీటీసీ, ఎంపీపీ, సర్పంచ్, వార్డు సభ్యుల రిజర్వేషన్ల ప్రక్రియను ఖరారు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశం కలెక్టర్లు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, జడ్పీల సీఈవోలు, జిల్లా పంచాయతీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్ ఈ నైపథ్యంలో జరగనున్న ఎన్నికలకు సన్నద్ధం కావాలని, బీసీలకు కులగణన సర్వే ద్వారా 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లను ఖరారు చేయాలని. రిజర్వేషన్ల ఖరారు వివరాలను బయటికి వెల్లడించరాదని ఆదేశాలు జారీ.



# గౌరెల్లి టు భద్రాచలం హైవే రోడ్డు లో భూమి కోల్పోయిన రైతులు

**- వలిగొండ ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేత.**

**- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సమక్షంలో.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 23.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సమక్షంలో వలిగొండ తహసిల్దారికి రైతులు కలసి వినతి పత్రం అందజేసినారు. రైతులు మీడియాతో మాట్లాడుతూ భద్రాచలం టు గౌరెల్లి హైవే రోడ్డులో 160 ఎకరాలు భూమి కోల్పోయిన రైతులు ప్రొద్దుటూరు గ్రామం.ఎదుల్లగూడెం గ్రామం. రెడ్ల రేపాక గ్రామం. మల్లేపల్లి గ్రామం నుండి అధిక



సంఖ్యలో రైతులు వచ్చి మాకు న్యాయం చేయాలని ఒక ఎకరం కోటి రూపాయల నుండి ఒక కోటి 50 లక్షల వరకు ఓపెన్ మార్కెట్ విలువ ఉన్నదని. పై అధికారులు జిల్లా అధికారులు జిల్లా కలెక్టర్ గారు ఆర్డీవో గారు ఇట్టి విషయం గమనించాలని మేము అందరమూ సన్నకారు రైతులమని దయచేసి అధికారులు ఓపెన్ మార్కెట్ విలువ ను దృష్టిలో ఉంచుకొని మాకు సరైన నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని మీడియా ద్వారా కోరుతూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో రైతులు యాదిరెడ్డి వి వెంకటరెడ్డి కే వెంకటరెడ్డి మల్లారెడ్డి నవీన్ రెడ్డి మహేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి బిక్షపతి మోహన్ ఎల్లయ్య తానేష అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## మండలంలో బతుకమ్మ నవరాత్రి ఉత్సవాలు





వాంకిడి ,సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలో బతుకమ్మ మరియు నవరాత్రి ఉత్సవాలు వేడుకల మధ్య ప్రారంభమయ్యాయి. దసరా సెలవులతో గ్రామాలకు రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహం గా పాల్గొంటున్నారు. ప్రతి సాయంత్రం బతుకమ్మ ఆడిపాడుతున్నారు. దేవాలయాల్లో నవరాత్రి పూజలు వైభవంగా జరుగుతున్నాయి. కాలనీల్లో దుర్గామాత విగ్రహాలు ప్రతిష్ఠించారు. లక్ష్మీనగర్లో యువ నేత దీపక్ ముండే ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొంటూ సామూహిక ఐక్యతను చూపిస్తున్నారు.

## రాష్ట్ర మంత్రిని కార్యక్రమానికి ఆహ్వానించిన బౌద్ధ సంఘాల నాయకులు



వాంకిడి, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక ):-

వాంకిడి మండలంలోని భారతీయ బౌద్ధ మహాసభ మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో అక్టోబర్ 7న వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్లో జరగనున్న వర్షవాస్ ముగింపు కార్య క్రమానికి రాష్ట్ర బొగ్గు గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామిని సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయనను కార్యక్రమానికి ఆహ్వానించగా, మంత్రి హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, సమత సైనిక్ దళ్ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సునీల్ డోంగ్రే,సమత సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి దుర్గం సిద్ధార్థ పాల్గొన్నారు.

## వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెగా హెల్త్ క్యాంపు నిర్వహణ.

**- మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణు మాధవి ఆధ్వర్యంలో.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబర్ 23.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని వేములకొండ గ్రామంలో మెగా హెల్త్ క్యాంప్ ను డాక్టరు వేణు మాధవి సమక్షంలో ఏర్పాటు చేసినారు. మీడియా ద్వారా డాక్టర్ శోభ మేడం మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల వారికి అందుబాటులో ఉండే విధంగా అరూరు గ్రామంలో మెగా హెల్త్ సెంటర్ ప్రోగ్రాంలో నిర్వహించినామని ముఖ్యంగా గర్భిణీలకు బాలింతలకు గైనకాల జిస్ట్లకు సంబంధించిన వారి చెకప్ కోసం ప్రత్యేకంగా ఈ మెగా క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని దాదాపు 300 మంది వరకు హాజరై చెకప్ చేయించుకున్నారని. ప్రత్యేకంగా స్త్రీలకు గర్భకోశ కు సంబంధించిన చెకప్ పిల్లలకు ప్రత్యేక వైద్య సౌకర్యం కల్పించినామని టెస్టులు కూడా చేయించినమని మూత్రం పరీక్ష.రక్తం పరీక్ష. బీపీ.షుగర్. జనరల్ చెకప్ స్పెషల్ వైద్యుల చేత మెగా క్యాంపులో ఏర్పాటు చేసినమని మాట్లాడి నారు. ఈ మెగా క్యాంపుకు హాజరైన వారి అందరికీ అన్న ప్రసాదం స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల నరసయ్య సేవా సమితి అధ్యక్షులు,మాజీ మత్స్యగిరి గుట్ట డైరెక్టర్, కసిర బోయిన లింగయ్య యాదవ్ ఏర్పాటు చేసి ఆయన స్వయంగా ఏర్పాట్లు చూసుకున్నారని వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు వైద్య సిబ్బంది తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది గ్రామ పెద్దలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## ఎమ్మెల్యే చొరవ తో గిరిజన భవన్‌లకు మౌలిక వసతుల కోసం 16.50 కోట్లు నిధులు మంజూరు

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ- సెప్టెంబర్ 23:-



ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ కృషితో ఖానాపూర్ నియోజక వర్గ అభివృద్ధికి భారీగా నిధులు విడుదల అవుతున్నాయి. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడమే కాకుండా రోడ్లు, భవనాలు, విద్య, వైద్యం మెరుగు పర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నారు. అభివృద్ధికి నిధులు తీసుకోరావడం లో సఫలీకృతు లులాతున్నారు. ఇప్పటికే రవాణా, విద్య, వైద్య సదుపాయాల కల్పనకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ గిరిజన భవనాలకు అదనపు సదుపాయాలు కల్పించేందుకు నిధులు మంజూరు చేయించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఉన్న గిరిజన భవన్ లలో మౌలిక సదుపాయాల కల్పనకు ఎమ్మెల్యే ప్రాతినిద్యం తో ప్రభుత్వం రూ. 16.50 కోట్లు మంజూరు చేసింది. అందులో ఉట్నూర్ లోని గిరిజన భవన్ లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 50లక్షలు, నిర్మల్ లోని గిరిజన భవన్ కు రూ. 50 లక్షలు మంజూరు అయ్యాయి.

## 'గర్భిణీలు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలి'

- మెడికల్ ఆఫీసర్ సాయికుమార్.



సదాశివనగర్, సెప్టెంబర్23(తెలంగాణ పత్రిక):

గర్భిణీ మహిళలు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఉత్తునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ సాయికుమార్ తెలిపారు. మంగళవారం ఆరోగ్య కేంద్రంలో అమ్మఒడి కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణీలకు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేయడం జరిగింది. మహిళలు రక్తహీనతలెత్తకుండా పౌష్టికాహారం తీసు కోవాలని సూచించారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే సుఖప్రసవాలు చేసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇచ్చోడ సోనార్ గల్లీలో దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్.



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ-సెప్టెంబర్ 23 :-

ఇచ్చోడ మండల కేంద్రంలోని సోనార్ గల్లీలో మంగళవారం రోజున దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్. అలాగే మండల కేంద్రంలో నూతన అజ్మెర ఫ్యాషన్ షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటో కెమెరామెన్ (1)) మరియు వీడియో కెమెరామెన్ (1) పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం కలెక్టర్ జితేష్ వి.పాటిల్




భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 23 ( తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని నిరుద్యోగ యువతకు తెలియజేయడానికి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజా సంబంధాల అధికారి కార్యాలయంలో అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పబ్లిసిటీ అసిస్టెంట్ (ఫోటో కెమెరామెన్ (1)) మరియు వీడియో కెమెరామెన్ (1) పోస్టులకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నారు. సెప్టెంబర్ 26వ తేదీ శుక్రవారం సాయంత్రం 5:00 గంటలలోపు దరఖాస్తులను సమర్పించాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రకటించారు. డిగ్రీ అర్హత మరియు అనుభవం ఉన్న అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఓను ఆహ్వానిస్తున్నారు.

# డిజిటల్ అరెస్ట్ అనేది సైబర్ మోసం

- దీని పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 23



డిజిటల్ అరెస్ట్ అనేది పూర్తిగా ఒక సైబర్ మోసం. దీనిని ఎవరూ నమ్మవద్దు అని డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసం అంటే సైబర్ నేరగాళ్లు తాము పోలీస్ అధికారులు,సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ లేదా ఇతర ప్రభుత్వ విభాగాల సిబ్బంది అన్నట్లుగా నటిస్తూ,మీపై కేసు ఉందని భయ పెట్టడం, వీడియో కాల్ లో అరెస్ట్ చేస్తున్నాం అని చూపించడం,డబ్బులు బదిలీ చేస్తే తప్పించుకుంటారని మోసం చేయడం వంటి నేరాలు పెరుగుతున్న నేపద్యంలో ఇలాంటి నేరాలను నివారించడానికి ప్రజల కు అవగాహన తప్పనిసరి అన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసానికి గురైన వెంటనే 1930 నంబర్ కి కాల్ చేస్తే డబ్బు తిరిగి రికవరీ అయ్యే అవకాశం ఉంటుంది. ఆలస్యం చేస్తే నష్టపోవాల్సిందే అని తెలిపారు. డిజిటల్ అరెస్ట్ మోసాల పట్ల ప్రజలకు జిల్లా పోలీసుల సూచనలు. ఎలాంటి ప్రభుత్వ శాఖలు లేదా పోలీసులు డబ్బులు అడగరు. మీ పై కేసులు ఉన్నాయన్న కారణంగా ఎవరైనా వీడియో కాల్ ద్వారా బెదిరిస్తే నమ్మకండి. వెంటనే 1930 నెంబర్ లేదా 100 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలి. మోసపూరిత కాల్స్,మెసేజెస్, వాట్సాప్ వీడియో కాల్స్ కు స్పందించవద్దు. ఈ రకమైన నేరాల నుండి రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ సైబర్ సేఫ్టీ పై అవగాహన పెంపొందించు కోవాలి అని ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు తెలియజేశారు.

# రాష్ట్రాలకు పన్నుల్లో 60 శాతం వాటా కేటాయించాలి

- జీఎస్టీ పై అవగాహన కార్యక్రమంలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 23



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మంగళ వారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా యూపీఏ ప్రభుత్వం పన్నుల విధానం సరళీకృతం చేయాలని, వినియోగదారుల పై పన్ను భారం తగ్గించాలనే లక్యంతో పన్నుల విధానం రూపొందిం చారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైన జీఎస్టి పన్నుల విధానం పై వాస్తవాలను గ్రహించడం సంతోషకరం. కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ పన్నులు ఇప్పుడు తగ్గించామని చెప్తున్నారు అంటే గతంలో అధిక పన్నుల భారం వేశామని చెప్పకనే చెప్తోంది. వినియోగదారులు ఎనిమిదేళ్లుగా ఆర్థిక భారం మోస్తున్నారు. జీఎస్టి స్లాబులు 5,18, 40 స్లాబులు గా ఏర్పాటు చేయడం పై ఆహ్వానిస్తున్నాం. ప్రతి వస్తువు పై గతంలో ఎంత రేటు ఉండే ఎంత తగ్గించారని వంటి వివరాలతో దుకాణం ఎదుట బోర్డు ఏర్పాటు చేయాలి. ఓల్డ్ స్టాక్ పేరిట పాత పన్ను విధానం తో వినియోగదారుడి పై భారం మోపుతుండడం సరికాదు. జీఎస్టి పన్నుల విధానం పై జిల్లా పరిపాలన అధికార యంత్రాంగం పర్యవేక్షించాలి. జీఎస్టీ తగ్గింపు ఫలాలు వినియోగ దారులకు చేరాలి. నూతన జీఎస్టీ అమలుతో ఆదాయం కోల్పోతున్న రాష్ట్రాలకు కేంద్రం ఆదాయం సమకూర్చాలి. రాష్ట్రాలకు పన్నుల్లో 60 శాతం వాటా కేటాయించాలి. పెట్రోల్, డీజిల్ పన్నులతో ప్రతి వస్తువు పై భారం పడుతుంది. పొగాకు, మాదక ద్రవ్యాల పై 40 శాతం స్లాబులో చేర్చడం పై ఎవరికి భిన్నాభిప్రాయం లేదు. కేంద్రం, రాష్ట్రాలు పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న పన్నులు 50 శాతం దాటుతు న్నాయి. పొగాకు,మాదకద్రవ్యాల పై విధించే జీ ఎస్టీ పన్ను కన్నా పెట్రోల్, డీజిల్ పై విధిస్తున్న పన్నులు అధికంగా ఉన్నాయి. కేంద్రం, రాష్ట్రాలు వినియోగ దారుల సంక్షేమాన్ని ప్రధానంగా పరిగణలోకి తీసుకోవాలి. పెట్రోల్, డీజిల్ లగ్జరీ వస్తువులు కాదు నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెట్రోల్,డీజిల్ ధరల పై ఆధారపడి ఉన్నాయి. 18 శాతానికి తగ్గించడం సంతోషం. పన్నుల్లో రాష్ట్రాలకు 60 శాతం కేంద్రానికి 40శాతం పన్నులు కేటాయించాలి. వినియోగదారుల పై పన్నుల భారం తగ్గించాలనే ఆలోచననే పెద్ద సంక్షేమ పథకం. క్షేత్ర స్థాయిలో ప్రజాభిప్రాయం మేరకు ప్రధాని మోడీ చొరవ తీసుకొని, పెట్రోల్, డీజిల్ పై ఒకే దేశం ఒకే పన్ను విధానం అమలు చేయాలి. వినియోగదారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పెట్రోల్, డీజిల్ 18 శాతం జీఎస్టీ స్లాబ్ లో చేర్చాలి. జీఎస్టీ అమలుతో రాష్ట్రాలు తమ ఆదాయం కోల్పోతున్నామనే భావన లేకుండా కేంద్ర పన్నుల వాటాలో 60 శాతం రాష్ట్రాలకు కేటాయించాలి. రాష్ట్రాలు స్వయం సంవృద్ధి సాధించే దిశగా కేంద్రం చొరవ తీసుకోవాలి. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని ప్రతి వ్యాపార సంస్థ ఎదుట నూతన పన్ను విధానం ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలి. పాత పన్నులు రెట్లు, జీఎస్టీ రేట్ల అమలు వినియోగదారుడికి తెలిసేలా బోర్డు ఏర్పాటు చేయాలి. జీఎస్టీ పన్నుల విధానం లబ్ది వినియోగ దారులకు చేరేలా పర్యవేక్షించాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి జీల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.

# హనుమాన్ దేవస్థానానికి 20 లక్షల మంజూరు

- ఏళ్లుగా నోచుకోని దేవాలయాలకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహర్దశ.
- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ప్రణవ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు.

హుజూరాబాద్ సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)





ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని దేవాలయాలకు కాంగ్రెస్ ప్రభుత్వం,హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో అభివృద్ధి ప్రథంలో ముందుకు వెళ్తున్నాయని హనుమాన్ దేవస్థాన చైర్మెన్ కొలిపాక శంకర్ అన్నారు. మంగళవారం నాడు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేవస్థాన అభివృద్ధికి, కమిటీ హాల్ కు 20 లక్షల ఎస్డిఫ్ నిధులు మంజూరు చేశారని నిధులు మంజూరు చేపించడానికి కృషి చేసిన ప్రణవ్ కు,జిల్లా మంత్రులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. హుజూరాబాద్ నడిబొడ్డున ఉన్న హనుమాన్ దేవస్థానాన్నీ ఏళ్లుగా పాలించిన పాలకులు పట్టించుకునే నాధుడు కరువయ్యాడని ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం రోజున ఇచ్చిన మాట ప్రకారం ప్రణవ్ నిధులు కేటాయించారని,హిందుత్వం అని చెప్పే ఈ ప్రాంత ఎంపీ ఆలయాలకు ఏం నిధులు కేటాయించారో తెలపాలని కోరారు. ప్రజా ప్రభుత్వం లో గుళ్లు,బడులు అభివృద్ధి జరుగుతున్నాయని ఇది శుభపరిణామమని అన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రణవ్‌బాబు చిత్రపటానికి పాలాభి షకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, కమిటీ సభ్యులు, కాంగ్రెస్‌పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మిక సంక్షేమ కార్యాలయం ముందు ధర్నా సిఐటియు

- 2,నియోజకవర్గాల12 మండలాల సిఐటియు అనుబంధ సంఘాల కార్మికులు
- అందుబాటులో ఉండని అధికారులు-ఆవేదన వ్యక్తం కార్మికులు

కోదాడ : సెప్టెంబర్ 23 ( తెలంగాణ పత్రిక )




సూర్యాపేట జిల్లా కోదాడ,హుజూర్ నగర్, రెండు నియోజకవర్గాలకు చెందిన 12 మండలాల భవన నిర్మాణ కార్మికులు కోదాడ పట్టణంలో ఉన్న లేబర్ ఆఫీస్ ను ముట్టడించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 సవరించి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలను అందించాలని అలాగే అక్రమంగా ప్రైవేటు కంపెనీలకు ఇచ్చిన డ్యూ 346.36 కోట్ల రూపాయలను తిరిగి వెల్ఫేర్ బోర్డులోనే జమ చేయాలని కోరుతూ లేబర్ ఆఫీస్ను ముట్టడించామని అలాగే కార్మికులు మృతి చెందిన కాని వారిని పట్టించుకునే అధికారులే కరువయ్యారని, లేబర్ కార్యాలయానికి ఎప్పుడు వెళ్లిన అధికారులు ఎవరూ అందుబాటులో ఉండరని కార్మికులు ఆవేదన వ్యక్తం తెలిపారు. ప్రమాద బీమా మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలు అందజేయాలని కోరారు. అదేవిధంగా వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని తక్షణమే నియమించి పెండింగ్‌లో ఉన్న క్లైములకు నిధులు విడుదల చేయాలని, కార్మికుల అడ్డాలలో మౌలిక వసతులు కల్పించాలని, కార్మికుల సొమ్ము కార్మికుల కోసమే వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం లేబర్ ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ జహింగీర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు యారవ శ్రీనివాస్, లకావత్ బాలాజీ నాయక్, జిల్లా సహాయ కార్యదర్శి నాగలక్ష్మి, కమిటీ సభ్యులు గుంజ రవీందర్ వల్లెపు శ్రీనివాస్ కొమర రాజు జంజనం కోటేశ్వరరావు నూకల కృష్ణయ్య మాదాసు సంగయ్య కోలా ఆంజనేయులు మొలకలపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**– ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సౌజన్యంతో**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం సెప్టెంబరు 23.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఏదుళ్ళగూడెం గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు గౌరవ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ గూడూరు వెంకట్ రెడ్డి మరియు కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేశారు. కాటేపల్లి వెంకట నర్సు గారికి – 40000/, కాటేపల్లి లింగం గారికి –24000/, కాసుల స్వామి గారికి –28000/ రూపాయల చెక్కులను పంచడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ బిసి అధ్యక్షులు కాసుల బాలయ్య, యూత్ ఉపాధ్యక్షులు గునిగంటి నరేష్, గూడూరు యాదిరెడ్డి కోళ్లను ప్రతాపరెడ్డి జూకంటి వెంకటేశం బుర్ర రవి, వారాల నరేందర్ రెడ్డి కాసుల ప్రభాకర్



మునుకుట్ల శ్రీను గౌడ్ గునిగంటి హరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## పిఆర్వో కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ప్రవెట్ పిఆర్వో అసోసియేషన్

ఏన్మార్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23:

ఊరుకులు పరుగుల జీవితంలో నిత్యం తమతో పాటు కలిసి తిరిగిన మిత్రుడు ఆనారోగ్యంతో మృతి చెందడంతో తోటి ప్రవెట్ హస్పిటల్సు అసోసియేషన్ పిఆర్వో యూనియన్ల సభ్యులంతా కలిసి మానవత్వం చాటుకున్నారు.మండల పరిధిలోని తిమ్మారుపేట గ్రామానికి చెందిన ఇసంపల్లి క్రిష్ణ ఇటివలే ఆనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన దశదిన కార్యక్రమానికి ప్రవెట్ హస్పిటల్సు పిఆర్వో ల యూనియన్ జిల్లా అద్యక్షుడు సింగారాపు శ్రీనివాస్ అద్వర్యంలో 32వేల రూపాయలు యూనియన్ సభ్యులతో కలిసి క్రిష్ణ కూమారుడుకి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్షుడు సింగారాపు శ్రీను



మాట్లాడుతూ ప్రతి పిఆర్వో వృత్తిలో ఎన్ని సమస్యలు ఉన్న ధైర్యంగా ఎదుర్కొవాలని పిఆర్వో లు రౌండ్స్ కి వెళ్లేటప్పుడు హెల్మెట్ ద్విచక్ర వాహనానికి సంబంధించిన పత్రాలు వెంట తీసుకొని వెళ్లాలని సూచించారు. పిఆర్వో లకు ఏ ఇబ్బందులు ఉన్న తమ సంఘం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుం దని హమీ ఇచ్చారు.అదేవిధంగా గతంలో మరణిం చిన పిఆర్వో లకు సైతం తమ సంఘం అద్వర్యంలో ఆర్థిక సహాయం చేసి ఆదుకున్నామని తెలిపారు.ఆర్థిక సహాయం చేసిన ప్రవెట్ హస్పిటల్సు అసోసియేషన్ కమిటీకి ఇసంపల్లి క్రిష్ణ కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు అభినందించారు.ముందుగా క్రిష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రవెట్ హస్పిటల్సు పిఆర్వో అసోసియేషన్ సభ్యులు వల్లభనేని విజయ్, కంకణాల రామారావు, షేక్ జానీ పాషా, బానోతు కృష్ణ, ఆదెర్ల కళ్యాణ్, మధు, శివ,సంపత్, రాజేష్, జవీద్,ఉదయ్, రత్నం, శ్రావణ్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం తనిఖీ చేసిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్

మునగాల – ప్రతినిధి, సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక)

పోలీస్ కార్యాలయాల తనిఖీలలో భాగంగా మంగళవారం జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మునగాల పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు. ముందుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి తన సిబ్బందితో కలిసి గౌరవ వందనంతో ఎస్పీ కి స్వాగతం తెలిపారు. కార్యాలయం ప్రాంగణంలో ఎస్పీ మొక్కలు నాటి కార్యాలయం పరిసరాలు పరిశీలించారు. పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డ్స్ ను, కోర్టు విధులను, ఎన్ఫోర్స్మెంట్ రికార్డ్స్ ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సర్కిల్ అధికారిని ఆదేశించారు. కార్యాలయం నందు రికార్డులను పటిష్టంగా నిర్వహించాలని పెండింగ్



లేకుండా ఎప్పటికప్పుడు సమిష్టిగా పని చేయాలని సూచించారు. అధికారుల పర్యవేక్షణ పటిష్టంగా ఉన్నప్పుడే కింది స్థాయిలో ప్రజలకు విలువైన సేవలు అందుతాయని, సిబ్బంది పటిష్టంగా పనిచేస్తే కేసుల పెండెన్సీ తగ్గుతుందని సూచించారు. సర్కిల్ కార్యాలయం నందు నిర్వహిస్తున్న వివిధ రకాల రికార్డులను పరిశీలించారు. జాతీయ రహదారి ఎక్కువగా ఉన్నందున రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సిఐ రామకృష్ణా రెడ్డి, స్థానిక ఎస్సై లను ఆదేశించారు. రోడ్డు భద్రతా మరియు సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. విజయవాడ హైదరాబాద్ లను కలిపే ప్రధాన రహదారి ఉన్నందున అక్రమ రవాణా జరగకుండా నిఘా పటిష్టంగా ఉంచాలని తనిఖీలు ముమ్మరంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణా రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సర్కిల్ ఎస్సైలు, సూర్యాపేట నడిగూడెం ఎస్సై అజయ్ కుమార్, మోతే ఎస్ఐ అజయ్, డిసిఆర్బి ఎస్ఐ యాకూబ్, డిసిఆర్బి ఏఎస్ఐ అంజన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ రెడ్డి, సందీప్ ఉన్నారు.

## మృతుల కుటుంబాలకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**– సీపీఐ సీపీఎం డిమాండ్**

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23.

కోటగిరి మండల కేంద్రంలో ఇంటిపై పాత రైస్ మిల్ గోడకూలి మృతి చెందిన ఇందూర్ మహేష్, నెల పాప కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సీపీఐ, సీపీఎం పార్టీలు డిమాండ్ చేశాయి. మంగళవారం పాత రైస్ మిల్ గోడకూలి ఇల్లు ధ్వంసమైన సంఘటన స్థలాన్ని సీపీఐ కోటగిరి మండల కార్యదర్శి విఠల్ గౌడ్, సీపీఎం ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ పరిశీలించారు. రైస్ మిల్ శిథిలావస్థకు చేరినా యజమాని గోడలను ధ్వంసం చేయకపోవడంతో రెండు నిండు ప్రాణాలు



పోయాయని, ఒకరు ప్రాణపాయస్థితిలో ఉన్నారని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో పాత ఇండ్లు, భవనాలను గుర్తించి, ధ్వంసం చేయడంలో అధికారులు విఫలమయ్యారని ఆరోపించారు. బాన్స్ వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ఉన్నతాధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి



బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నల్ల గంగాధర్, స్థానికులు దత్తు, పోశెట్టి, ముఖేష్ తదితరులు ఉన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శ





తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 23

ఈ రోజు కాజీపేట ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజి కార్పోరేటర్ రావుల సదానందం అనారోగ్యంతో మృతి చెందగా అయన పార్దివదేహనికి వరంగల్ పశ్చిమ నియొజకవర్గం ఎమ్మెల్యే శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి మరియు వారి అల్లుడు కాంగ్రెస్ రాష్ట్ర యువజన నాయకులు విష్ణు వర్ధన్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఆ తరువాత 47వ డివిజన్ కి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాజారపు రంజిత్ కరేంట్ షాక్ తో మృతిచెందగా వారి పార్థివ దేహనికి యువ నాయకులు విష్ణు వర్ధన్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇరు కుటుంబాలను ఒదార్చి, అంతిమ యాత్రల్లో పాల్గొనారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,అయ డివిజన్ ప్రెసిడెంట్లు,ఇంచార్జులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పిల్లలకు ప్రత్యేక వైద్య శిబిరం




ఆత్మకూర్ సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక):

ఆరు సంవత్సరాలలో బాల బాలికలకు ఉచిత ప్రత్యేక వైద్య శిబిరం ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించారు. స్వస్థనారీశక్తి స్వశక్తి పరివార్ అభియాన్లో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆదేశాల మేరకు వైద్యాధికారి డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి హాజరయ్యారు. ఈ సందర్భంగా పిహెచ్చ సి పరిధిలోని అంగన్వాడి కేంద్రాల నుండి బాల బాలికలకు డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ ప్రభుత్వం పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధతో క్యాంపులు నిర్వహిస్తుందన్నారు. జబ్బు పడినపిల్లలకి వైద్య సహాయం అందిస్తామన్నారు ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పాటు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు కార్యక్రమంలో గైనకాలజిస్ట్ డాక్టర్ అక్షయ బిందు ఇఎన్ టీ డాక్టర్ శ్రావణ్ పిడిఎంఓ డాక్టర్ పుష్ప పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ సుమలత సూపర్వైజర్ ఉమాదేవి. హెల్త్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ పీపీ దయాకర్ గౌడ్‌కు సన్మానం



నిజామాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక)

నిజామాబాద్ ఎస్సీ ఎస్టీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన దయాకర్ గౌడ్‌ను మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు నీలగిరి రాజు ఘనంగా సన్మానించారు పిపిగా నియామకం ఆయిన సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మహిళా కోర్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బంటు వసంత్, న్యాయవాది గైక్వాడ్ వినయ్, మాలల ఐక్య వేదిక కోశాధికారి గైని మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## నేడు మేడారం సమ్మక్క సారలమ్మ దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి





తెలంగాణ పత్రిక హనుమకొండ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 23

సమ్మక్క సారలమ్మ గద్దలని దర్శించుకొని. తన ఎత్తు 68 కిలోల బంగారం సమర్పించి ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నారు రాష్ట్ర మంత్రులు వనదేవతకు మొక్కులు చెల్లించుకున్నారు ప్రజలందరూ బాగుండాలని కోరుకున్నారు ఈ సందర్భంగా ప్రజలందరూ మొక్కులు సమర్పించుకునే క్రమంలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందిలు కలగకుండా ఉండాలని అధికారులకు సిబ్బందులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు

# అలుగు పోస్తున్న అడ్లూరు చెరువు.

ప్రభుత్వ విప్ ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం.



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామంలో జల యజ్ఞంలో భాగంగా అశ్వరాయపల్లి ప్రాజెక్టు నుండి టంగుటూరు చెరువు నుండి అలుగు పోసి షారాజీపేట గ్రామం అడ్లూరి చెరువు 250 ఎకరాలు నిండి అలుగు పోయడంతో తూర్పు గూడెం చెరువు నుండి అలుగు పోస్తున్న సందర్భంగా గ్రామ మత్స్య కార్మికులు, చెరువులు పూజలు చేస్తూ చెరువులు నింపినందుకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని మురళి, మాజీ సర్పంచ్ శ్రీశైలం, మత్స్యశాఖ అధ్యక్షులు సత్య నారాయణ, బండి రాములు చంద్రగిరి బాలయ్య, వంగాల బాలయ్య, ఏదుల రాములు, నర్సింలు, సుధ గానీ సురేష్, భారత రాజు ,వెంకటేష్, నరేష్ ,మల్లేష్ ,అఖిల్, ఎలేందర్ శేఖర్ ,వంశీ, నర్సింగరావు, నిఖిల్ ,తదితరులు పాల్గొన్నారు.

# మంతపురి వాసికి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు.



ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపూరి గ్రామానికి చెందిన బండారి ప్రసాదు కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తూనే తనలాగా నిరుపేద కుటుంబం నుండి స్టేటు సెంట్రల్ పోలీసు ఉద్యోగాలకు చదివే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు గ్రూపు వాట్సాప్ మద్యమామ ద్వారా 8000 మందికి ప్రోత్సాహాన్ని ఉచిత బుక్స్ షూస్ ట్రైనింగ్ వంటివి ఇస్తూ 175 మందికి ఉద్యోగాలు వచ్చేలా చేస్తున్నందుకుగాను వారి సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం చే గుర్తింపు పొందిన తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు ను కల్పించారు. ఈ అవార్డును యువజన క్రీడలు మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరి చేతుల మీదుగా సైనిక గ్రూప్ ఆధ్వర్యంలో తీసుకున్నారు.

# తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF) జాతీయ కౌన్సిల్ మెంబెర్‌గా నర్సంపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ అనంతుల రమేష్ గౌడ్ ఎన్నికయ్యారు.



నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

వరంగల్‌లోని శివనగర్ సాయి ఫంక్షన్ హాల్‌లో TWJF 3వ రాష్ట్ర మహా సభలు జరిగాయి. ఈ సభలలో రమేష్ గౌడ్ ను జాతీయ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నుకోవడం జరిగింది. తనను జాతీయ కౌన్సిల్ సభ్యునిగా నియమించిన తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ మీడియా కమిటీ మెంబెర్, TWJF రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోడిగే బసవ పున్నయ్యకు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. రాంచందర్, రాష్ట్ర కార్యదర్శులు బొక్క దయాసాగర్, వరంగల్ ఇంచార్జి ఈ.చంద్ర శేఖర్, బి.రాజశేఖర్, జి.రఘులకు, తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు పోడేటి అశోక్ కు రమేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ మంచిక వెంకటేశ్వర్లు లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ పదవిలో రెండేళ్లు జర్నలిస్ట్ సోదరులకు వెన్నంటి ఉండి, వారి సమస్యల కృషి చేస్తానని రమేష్ గౌడ్ తెలిపారు.

# మండల కేంద్రములో దోమల నివారణకు ఫాగింగ్



వాంకిడి ,సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ఆధ్వర్యంలో పలు కాలనీల్లో దోమల నివారణకు పొగ (ఫాగింగ్) ను నిర్వహిం చారు. ఎస్ కె నగర్, పాత మజీద్, బండె వాడ, రాంనగర్, అర్జుగూడ, మండోకర్ వాడ, పెరిక వాడ, ధనత్రి వాడ, పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వాస్పత్రి తదితర ప్రదేశాల్లో పారిశుద్ధ్య పనులు జరిగాయి. కాలనీ వాసులు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచనలు ఇచ్చారు. గ్రామ పంచాయతీ అధికారులు ఇతర సిబ్బంది, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తగ్గించిన జీఎస్టీ ప్రకారం కిరాణా షాపులో వస్తువుల ధరలు తగ్గించాలి కుమార్

ఆలేరు తెలంగాణ పత్రిక ప్రతినిధి :

2017 నుండి ప్రజల సొమ్ముని జీఎస్టీ పేరుతో దోచుకున్న కేంద్ర ప్రభుత్వం ఇటీవల జీఎస్టీ లో మార్పుచేసింది సెప్టెంబర్ 22 2025 నుండి అమల్లోకి తెచ్చిన నూతన జిఎస్టి విధానం ప్రకారం కిరాణా దుకాణాల్లో నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమార్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు న్యూడెమోక్రసీ కార్యాలయం లో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ 8 ఏళ్లుగా ప్రజలపై జీఎస్టీ పేరుతో ఆర్థిక భారం మోపి జనాల శ్రమను దోచుకున్న కేంద్ర




ప్రభుత్వం గతవారం జీఎస్టీ లో కొన్ని మార్పులు తీసుకువచ్చిందని బిజెపి వాళ్లు తీసుకువచ్చిన జీఎస్టీ విధానం వాళ్లే తగ్గించి ఇవాళ ప్రజలకు ఏదో మేలు చేశామని ప్రచారాలు నిర్వహిస్తున్నారు అన్నారు. మరోవైపు 18% 12 శాతం ఉన్న వస్తువులను ఐదు శాతానికి ఐదు శాతం ఉన్న వస్తువులను సున్నా శాతానికి జీఎస్టీ తగ్గించినట్టుగా కేంద్ర ప్రకటించిందని ఇన్నాళ్లు దోపిడీకి గురైన ప్రజలకు ఈ కొత్త జీఎస్టీ రేట్ల వల్ల కొంత ఆర్థికంగా మేలు జరుగుతుందని భావిస్తే వ్యాపారులు మాత్రం ఆ ప్రయోజనాన్ని వినియోగదారులకు చేరడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిద్దేశ్వర్ , కార్యదర్శి శ్రీకాంత్ ,ఉపాధ్యక్షులు సిద్ధులు, వెంకటేష్ నాగరాజు, బాలకృష్ణ బీరయ్య ,కుమార స్వామి, కృష్ణ, నర్సింహ ,కృష్ణ తదితరు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై ఈనెల 29వ తేదీ సోమవారం సాయంత్రం జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఏర్పాట్లను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద సినీ కళాకారుల విభావరి ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఉత్తమ బతుకమ్మలకు బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. మహిళలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా గజ ఈతగాళ్లు, వైద్య సిబ్బంది, తాగునీరు, విద్యుత్ దీపాలు, పోలీసు సిబ్బంది అన్ని విధాలుగా సిద్ధంగా ఉంటారని వెల్లడించారు. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డీసీ సురేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఇంజనీరింగ్ విభాగం



అధికారులు సురేష్, కృష్ణవేణి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిట్కుల్, ముత్తంగి నూతన కాలనీలలో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

- త్వరలో 6 కోట్ల రూపాయలతో బాక్స్ డ్రైనేజీ పనులు..
- జాతీయ రహదారి నుండి విజేత కాలనీ వరకు నూతన సిసి రోడ్డు..
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- వరద ముంపు కాలనీలలో స్వయంగా క్షేత్రస్థాయి పర్యటన

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ముత్తంగి, ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామాల పరిధిలో నూతనంగా ఏర్పడిన కాలనీలలో వరదనీరు మూలంగా ఏర్పడుతున్న సమస్యకు శాశ్వత ముగింపు పలుకుతూ అతి త్వరలో ఆరు కోట్ల రూపాయలతో బాక్స్ డ్రైనేజ్ నిర్మాణ పనులను ప్రారంభించ బోతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ముత్తంగి పరిధిలోని విజేత కాలనీ, చిట్కుల్ పరిధిలోని ఓడిఎఫ్ కాలనీ, రమణయ్య ఎంక్లేవ్, నాగార్జున కాలనీ, రాధమ్మ కాలనీ, బాలాజీ నగర్, బృందావన్ కాలనీ, రాయల్ కాలనీలలో ఎమ్మెల్యే జిఎంఆర్ స్వయంగా పర్యటించారు. వివిధ శాఖల అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. స్వయంగా ప్రజలను కలిసి వారి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. ముత్తంగి, ఇస్నాపూర్ చెరువుల నుండి అలుగులు పారుతూ జాతీయ రహదారి మీదుగా ప్రవహిస్తున్న నీటిని కాలనీలలోకి వెళ్లకుండా నూతన బాక్స్ డ్రైనేజీ ద్వారా చిన్న వాగు లోకి పంపించడం





జరుగుతుందని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న నూతన కాలనీలలో మౌలిక వస్తువుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఇస్నాపూర్, ముత్తంగి చిట్కుల్ గ్రామాల పరిధిలో ఇటీవల పదుల సంఖ్యలో నూతన కాలనీలు ఏర్పాటయ్యాయని.. వాటిలోనూ మౌలిక వస్తువుల కల్పనకు నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ముత్తంగి పరిధిలోగల ఎంక చెరువు సుందరీకరణ పనులు కొనసాగుతున్నాయని.. 29వ తేదీన జరగనున్న బతుకమ్మ పండుగ సందర్భంగా చెరువు ప్రాంగణంలో పూర్తిస్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను రెండు రోజుల్లో తొలగించాలని అధికారులను ఆదేశించారు. గుర్రపు డొక్క తొలగింపు యంత్రాన్ని వెంటనే పంపించాలని హెచ్ఎండిఏ ఉన్నత అధికారులకు సూచించారు. జాతీయ రహదారి విస్తరణ పనుల మూలంగ గత కొన్ని నెలలుగా ముత్తంగి గ్రామ పరిధిలోని వివిధ కాలనీలకు మంచినీటి సరఫరా ఆగిపోయిందని వెంటనే మంచినీటి పైపు లైన్ల పునరుద్ధరణ పనులు ప్రారంభించాలని నేషనల్ హైవేస్ డి ఈ రామకృష్ణ ను ఆదేశించారు. పటాన్చెరు నుండి రుద్రారం వరకు జాతీయ రహదారిపై వరదనీరు నిలవకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని సూచించారు. ముత్తంగి గ్రామ పరిధిలోని విజేత కాలనీలో అతి త్వరలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ఎజెండా అని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు వెంకట కిషన్ రావు, అజయ్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డి ఈ సురేష్, ఇరిగేషన్ డిఈ రామస్వామి, జాతీయ రహదారుల డి ఈ రామకృష్ణ, విద్యుత్ శాఖ డిఈ తులసిరావు, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ముత్తంగి మాజీ సర్పంచ్ ఉపేందర్, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు స్వప్న శ్రీనివాస్, ప్రభాకర్, ముత్తంగి పిఎసిఎస్ అధ్యక్షులు బిక్షపతి, కిట్టు, విష్ణువర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మేరాజ్ ఖాన్, శ్రీనివాస్ రెడ్డి, రామకృష్ణ, ఆంజనేయులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా సీఎం సహాయ నిధి 57 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళ వారం జరిగిన సమావేశంలో ఆయన 125 మంది లబ్ధిదారులకు రూ.57.74 లక్షల విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో వైద్య సహాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,



సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ తాపీ మేస్త్రి మృతి

వెల్దుర్తి మండల ప్రతిని సెప్టెంబర్,23(తెలంగాణ పత్రిక):

విద్యుత్ షాక్‌తో ఓతాపీమేస్త్రి మృతి చెందిన సంఘటన వెల్దుర్తిలో సోమవారం రాత్రి జరిగింది. బీహార్ రాష్ట్రానికి చెందిన తాపీ మేస్త్రీలు నారాయణ శర్మ37, ప్రభు కుమార్ శర్మ వినోద్ శర్మ సంతోష్ శర్మ దల్లుశర్మలు కలిసి గత కొన్ని సంవత్సరాలుగా వెల్దుర్తిలో పని చేసుకుంటూ ప్రభుత్వ డబల్ బెడ్రూంలో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం కూలి పనులు ముగించుకొని ఇంటికి రాగా విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఇంటి పై కప్పు ఎక్కి నారాయణ శర్మతో పాటు తోటి మేస్త్రీలు మరమత్తులుచేస్తున్నారు. నారాయణ శర్మకు విద్యుత్ షాక్ తగిలి కింద పడడంతో గాయపడ్డారు.చికిత్స నిమిత్తం తూప్రాన్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే నారాయణ శర్మ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుని సోదరుడు సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వెల్దుర్తి ఎస్ఐ రాజు తెలిపారు.



# అత్యుత్తమ వంటగది సందర్శన

**– రూపకల్పన – ఆవిష్కరణల తాజా పురోగతులను అన్వేషించిన గీతం విద్యార్థులు**

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

మార్పు ఏ ఒక్క రంగానికే పరిమితం కాదు – వంటగది కూడా అందుకు మినహాయింపు కాదు. ఆధునిక జీవనశైలికి అనుగుణంగా వంటశాలలు ఎలా రూపకల్పన కావాలి, వాటిలో సాంకేతికతను ఎలా సమన్వయం చేయాలి అనే అంశాలను ప్రత్యక్షంగా అనుభవించేందుకు గీతం, హైదరాబాద్ ఇంటీరియర్ డిజైన్ (7వ సెమిస్టర్) విద్యార్థులు మంగళవారం బీఎస్‌హెచ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ను సందర్శించారు.ఈ సందర్శనలో విద్యార్థులు సిమెన్స్,



గగ్గెనౌ, బోష్ వంటి ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్ల ప్రీమియమ్ ఉపకరణాలనుదగ్గరగా చూసే అవకాశం పొందారు. స్మార్ట్ ఆటోమేషన్, సహజమైన కార్యాచరణ, ఖచ్చితమైన పనితీరు ప్రదర్శనలతో పాటు ముఖాముఖి వంట సెషన్లలో పాల్గొని, సాంకేతికత ఆధునిక వంటశాలలను ఎలా పునర్నిర్వచిస్తున్నదో ప్రత్యక్ష అనుభవించారు. నిపుణులైన కన్సల్టెంట్ల మార్గదర్శకత్వంలో విద్యార్థులు స్పేషియల్ లేఅవుట్ ఆప్టిమైజేషన్, మెటీరియల్ హార్మోనీ, వినియోగదారుల సౌకర్యం పెంపు వంటి అంశాలను లోతుగా అర్థం చేసుకున్నారు. అధునాతన ఉపకరణాలను బెస్పోక్ ఇంటీరియర్లలో ఎలాఅనుసంధానించాలో అవగాహన ఏర్పరచుకున్నారు. ఈ ప్రయాణం విద్యార్థుల విద్యా ప్రస్థానంలో ఒక విలువైన మైలురాయిగా నిలిచింది. ఇంటీరియర్ డిజైన్ రంగంలో శైలి, ఆవిష్కరణ, వినియోగాన్ని సమతుల్యం చేసే వంటశాలలను తిరిగి ఊహించుకోవడానికి ఇది వారిని ప్రేరేపించింది.

# గీతం పరిశోధక విద్యార్థిని డి.రమాదేవికి డాక్టరేట్

పటాన్చెరు నియోజకవర్గంలో సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ఈఈసీఈ విభాగానికి చెందిన పరిశోధక విద్యార్థిని డి.రమాదేవి డాక్టరేట్ పట్టా కోసం అర్హత సాధించారు. "ఎమ్ఐ ఎన్ఓ–ఓఎఫ్‌డిఎమ్ ఫ్రేమ్‌వర్క్ కోసం పీఏపీఆర్ తగ్గింపు, నిర్మాణాత్మక నమూనా కోసం ఆప్టిమైజ్డ్ టెక్నిక్‌ల అమలు"లిపై ఆమె చేసిన పరిశోధనను విశ్వవిద్యాలయం ఆమోదించింది. ఈ పరిశోధనకు గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ పి. త్రినాథరావు మార్గదర్శకత్వం వహించారు. ఓఎఫ్‌డిఎమ్, యూఎఫ్ఎమ్‌సీ వ్యవస్థలలో పీక్–టు–యావరేజ్ పవర్ రేషియో (పీఏపీఆర్) సమస్యను అధిగమించేందుకు డీకంపోజ్డ్ సెలెక్టివ్ మ్యాపింగ్ (డీకాంప్–ఎస్ఎల్ఎమ్) అనే వినూత్న పద్ధతిని ప్రతిపాదించారు. ఇది స్పెక్ట్రల్ సామర్థ్యాన్ని కొన సాగించడమే కాకుండా సిస్టమ్ పనితీరును మెరుగు పరుస్తుందని ఆయన వివరించారు. అంతేకాక, ఫైవ్–జీ మరియు భవిష్యత్ కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లకు అవసరమైన మెరుగైన బిట్ ఎరర్ రేట్ (బీఈఆర్), తగ్గిన అవుట్–ఆఫ్–బ్యాండ్ రేడియేషన్ కోసం ఈఏపీసీ, లాగ్ కంపాండింగ్ వంటి అధునాతన పద్ధతులను కూడా పరిశీలించారు. డాక్టర్ రమాదేవి సాధన పై గీతం అదనపు ఉపకులపతి ప్రొ. డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీ.వి.వి.ఎస్.ఆర్. వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొ. వి.ఆర్. శాస్త్రి, అసోసియేట్ డైరెక్టర్ ప్రొ. ఎన్. సీతారామయ్య, ఈఈసీఈ విభాగాధిపతి ప్రొ. టి. మాధవితో పాటు పలు అధ్యాపకులు అభినందించారు.



# రెండవ రోజు ఘనంగా సాగిన శరన్నవరాత్రి ఉత్సవాలు

దేవరుప్పుల, సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక:

దేవరుప్పుల మండల కేంద్రంలోని శ్రీ చండీ పరమేశ్వరి పీఠం ఆధ్వర్యంలో శ్రీ వాసవి సాయి సంతోషిమాత దేవాలయంలో చండీ పరమేశ్వరి పీఠ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో రెండవ రోజైనా మంగళవారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 2వ రోజు చండీ అమ్మవారిని శైలపుత్రి అలంకరణలోను, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని బాలా గాయత్రి అవతారం లోనూ అలంకరించారు. అదేవిధంగా నిత్య మహా





విద్యాయాగాలతోనూ అవతారం మూలమంత్ర హోమాలతోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా అమ్మవారి అన్న ప్రసాద సేవ పేరుతో



మండల కేంద్రంలోని చౌరస్తా ప్రాంతంలో 300 మందికి సుమారుగా అమ్మవారి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.

# మన ప్రియతమ నాయకులు దేశ ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

నర్సంపేట సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గం,నర్సంపేట పట్టణం వరంగల్ రోడ్ చౌరస్తా దగ్గర మన దేశ ప్రధాని నరేంద్ర మోదీ జిఎస్టి తగ్గింపు చేసిన సందర్భంగా నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాలాభిషేక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని, నరేంద్ర మోదీ చిత్రా పటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం పేదల, రైతుల, విద్యార్థుల, మధ్యతరగతి కుటుంబాల, ఎం ఎస్ ఎంఈఎస్ అందరి జీవితాన్ని సులభతరం చేయడానికి – జిఎస్టి లో 28% నుంచి 18%, 18% నుంచి 5%, 12% నుంచి 5% 18% నుంచి 0% వరకు భారీ తగ్గింపులు చేసింది. ఇది నిజమైన పండుగ కానుక. మహిళలు, గృహిణులు ఆనందంగా చెబుతున్నారు.. ఇంటి ఖర్చులు తగ్గడం వల్ల పండుగలలో మరింత సంతోషం వచ్చింది. ఇది మాకు మోదీ కానుక అని సంతోషిస్తున్నారు. వ్యవసాయ యంత్రాలపై పన్ను తగ్గడం వల్ల ఖర్చులు తగ్గి, ఆదాయం పెరగనుంది. ఎప్పటిలాగే మోదీ ప్రభుత్వం రైతు స్నేహపూర్వక ప్రభుత్వం అని మరోసారి నిరూపించుకుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దినసరి అవసరాల వస్తువులు, గృహ వినియోగ వస్తువులపై



ధరలు తగ్గడం వల్ల జీవన వ్యయం గణనీయంగా తగ్గనుంది. పండుగల సమయంలో పేద కుటుంబాల కు ఇది నిజమైన బహుమతి. రైతు ఖర్చులు తగ్గి ఉత్పత్తి పెరిగేలా మోదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల పై భారమయ్యే పన్నులు తగ్గించి, విద్య ఖర్చులు తక్కువ చేయబడింది. మధ్యతరగతి కుటుంబాల కలల వాహనాలు ఇప్పుడు మరింత అందుబాటులో ఉండేలా.. సామాన్యుడి కలల వాహనాలు ఇక మరింత తక్కువ ధరకు లభించనున్నాయి. ఇంటి సదుపాయాలు తక్కువ ధరలో అందేలా మోదీ ప్రభుత్వం మార్పులు చేసింది. ప్రాసెస్ రిఫార్మ్స్ ఎంఎస్ ఎంఈఎస్ కి పెద్ద వరం లాంటిది. ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ 3 రోజుల్లో



,సులభమైన రీఫండ్ సిస్టమ్, జీరో రేటెడ్ సప్లైలు. చిన్న వ్యాపారాలు, ఎమ్మెస్ ఎంఈఎస్ కి భారీగా ప్రయోజనం జరగనుంది.నీతి గల, నిజాయితీ గల మోదీ ప్రభుత్వంలో సామాన్య ప్రజలపై పన్నుల భారం తగ్గింది. కేంద్రమంతటా వినియోగదారులకు ఉపశమనం కలిగించేలా నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నర్సింహ రాములు, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, జిల్లా నాయకులు కునమల్లా పృథ్వీ, జిల్లా బీజేవైఎం నాయకులు అచ్చ దయాకర్, జూలూరి మనీష్, మాజీ కౌన్సిలర్ బోడ గోల్య ,సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు ,ఉపాధ్యక్షులు,వివిధ మోర్చాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 23:

దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు రెండో రోజున మంగళవారం గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామునంటే అర్చకులు అమ్మవారి మూల విరాట్ తో పాటు ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకాలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అమ్మవారిని గాయత్రీ దేవి అవతారంలో విశేషంగా అలంకరించారు. ఉత్సవమూర్తిని ఆర్యవైశ్య మహిళలు అలంకరించారు. పట్టణ ఆర్యవైశ్యులు మహిళలు యువకులు చిన్నారులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ, అన్న ప్రసాద వితరణ స్వీకరించారు.



## రాత్రి కురిసిన భారీ వర్షానికి పశువులపాక ధ్వంసం

**– లక్ష రూపాయల మేర ఆస్తి నష్టం**



వెల్దుర్తి మండల ప్రతిని సెప్టెంబర్,23(తెలంగాణ పత్రిక):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఎల్కపల్లి గ్రామంలో సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పశువులపాక ధ్వంసం అయింది. అర్ధరాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో గ్రామానికి చెందిన కానికే యాదగిరి అనే రైతుకు చెందిన పశువులపాక పూర్తిగా ధ్వంసం అయింది. పశువుల పాక ధ్వంసం కావడంతో పశువులకు గాయాలయ్యాయి. పశువులపాక పూర్తిగా ధ్వంసం కావడంతో లక్ష రూపాయల మీద ఆస్తి నష్టంజరిగిందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

## నాగులమ్మ ఆలయం వద్ద రిటనింగ్ వాల్ శంకుస్థాపన



పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

రామచంద్రపురం డివిజన్ రాయసముద్రం చెరువు వద్ద ఇటీవల నిర్మించిన శ్రీశ్రీశ్రీ నాగులమ్మ తల్లి దేవాలయం వద్ద మట్టి కుంగిపోతుందన్న సమస్యను పరిష్కరించేందుకు సుమారు రూ.16లక్షల వ్యయంతో రిటనింగ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ పనులకు రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ శంకుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ ఎంసి ఏఈ దివ్య, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు చిగురు శ్రీను, కిరణ్ గౌడ్, అప్పల భాస్కర్, నవీన్ గౌడ్, కావలి నగేష్, ఐలాపూర్ ఐలేష్, గారెల్ల శ్రీశైలం, సిఎం మల్లేష్, రవి గౌడ్, సంతోష్, బైకన్ నవీన్ యాదవ్, కుమ్మరి రాజు, బికె శ్రీనివాస్, ఎర్ర హన్మంతు, నాగరాజు గౌడ్, కిట్టు, కుమ్మరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రెండవ రోజు గాయత్రి మాత అవతారం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 23:



పెబ్బేరు పట్టణ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరి దేవి ఆలయంలో పెబ్బేరు తొగట వీర క్షత్రియుల సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ దేవి నవరాత్రి ఉత్సవం లో భాగంగా రెండవ రోజు సకల విద్యలకు ఆదిదేవత శ్రీ గాయత్రి దేవి అలంకరణలో అమ్మవారు మనకు దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులు పెద్దికోట్ల ఈశ్వరయ్య, బలుపాల సుధాకర్, దంపతులు, బలపాల రమేష్, రంగం అజయ్, రంగం మధు కుటుంబాలు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది ఇట్టి పూజా కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు శ్రీ గాయత్రీ దేవి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా కమిటీ తరఫున కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో తోగుట వీర క్షత్రియ సేవా సంఘం సభ్యులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సంగారెడ్డి నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



సంగారెడ్డి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

సంగారెడ్డి నియోజకవర్గంలో తెలంగాణ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి 19 మంది లబ్ధిదారులకు 55 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఆర్థిక సాయం అందిస్తున్న ప్రభుత్వానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ప్రతివారికి ఈ జ్వరం వచ్చిన ఈ బాధలు వచ్చినా సీఎం అందిస్తున్నటువంటి రిలీఫ్ ఫండ్ చెక్కులను పేదవాళ్లకు అందించడం గర్వకారణమని ఆమె తెలిపారు. లబ్ధి పొందినటువంటి ప్రజలు అన్ని వర్గాల్లో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని ఆమె తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి, బ్లాక్ ప్రెసిడెంట్ రామా గౌడ్, కందిమండల అధ్యక్షుడు మోతిలాల్, సదాశిపేట మండల అధ్యక్షుడు సిద్దన్న, నాయకులు పూనా సంతోష్, కిరణ్ గౌడ్ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## సదాశివపేటలో ఉచిత ఆరోగ్య శిబిరం



సదాశివపేట, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

విస్డం రైజింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీ ఆధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సహకారంతో మంగళవారం శివపురి కాలనీలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ శిబిరానికి విశేష ప్రజా ఆదరణ లభించింది. క్యాంపులో షుగర్, బీపీ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా ఇతర వ్యాధులకు సంబంధించి తగిన సూచనలు, సలహాలు వైద్యులు అందించారు. కాలనీ వాసులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ఈ శిబిరం ద్వారా లబ్ధి పొందారు. ఈ కార్యక్రమంలో శ్రీ ఆధ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ సిబ్బందితో పాటు విస్డం రైజింగ్ ఫౌండేషన్ సదాశివపేట సభ్యులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## గాయత్రి దేవిగా అమ్మవారి దర్శనం



ఇల్లంతకుంట సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

దేవి నవరాత్రి శరణోత్సవాల సందర్భంగా ఇల్లంతకుంట మండల కేంద్రం లోని హిందూ వాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి మండపంలో అమ్మవారు గాయత్రి దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. గాయత్రి దేవి మంత్ర స్మరణ వలన ఆరోగ్యం, లక్ష్మీకటాక్షం, సిరిసంపదలు కలుగుతాయని పురోహితులు రాజేష్ శర్మ పేర్కొన్నారు. అనంతరం గోపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హిందూ వాహిని ఉత్సవ సమితి అధ్యక్షుడు నాగసముద్రాల బాలకృష్ణ, సమితి సభ్యులు, సీనియర్ భక్తుడు మేకల మల్లేశం , యువ నాయకుడు ఎం. రాజు, అంతగిరి వినయ్, ఎర్రోజు సంతోష్, అనిల్, నిఖిల్, సన్నీ, కాసుపాక కిషన్, మామిడి శ్రీను, ,భక్తులు పాల్గొన్నారు.

## కార్మిక నేత బోట్ల శ్రీనివాస్ ఆశయాలు కొనసాగిస్తాం

- సీఐటీయు ఆధ్వర్యంలో ప్రదమ వర్ధంతి



దేవరుప్పుల, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రానికి చెందిన కార్మిక నేత బోట్ల శ్రీనివాస్ ఆశయాలను కొనసాగిస్తామని సిఐటియు మండల అధ్యక్షులు బసవ రామచంద్రు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బోట్ల శ్రీనివాస్ స్వగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జనగామ జిల్లా కార్మికొద్యమ నేత బోట్ల శ్రీనివాస్ ఆశయాలను కొనసాగిస్తామని ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామ న్నారు. సీఐటియు మండల కమిటీ అధ్వర్యంలో బోట్ల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సీఐటీయూ గ్రామ పంచాయతీ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి వెంకట్ రెడ్డి, మండల నాయకులు ఐలయ్య, ఉప్పలయ్య, అశోక్, ఎల్లయ్య, రమణ, రేణుక, లావణ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎలగందుల వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ

వరంగల్ జిల్లా సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

ఎలుకుర్తి, ఆరేపల్లి హవేలీ గ్రామస్తుల సహకారం తో వరంగల్ జిల్లాలో ఉన్న ఎల గందుల వృద్ధాశ్రమంలో గొల్లపల్లి యూత్ భవాని మాత స్వాములు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం



వృద్ధాశ్రమ నిర్వా హకులు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం చేయడం మంచిదని, ఆ దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు దీవించారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, వృద్ధాశ్రమ నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హేమచంద్రపురం వాగులో అక్రమ ఇసుక దందా జోరుగా ప్రజల్లో ఆవేదన

- చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్న రెవిన్యూ అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 23 ( తెలంగాణ పత్రిక):

కొత్తగూడెం పరిసర ప్రాంతంలోని హేమచంద్ర పురం వాగు అక్రమ ఇసుక రవాణాకు అడ్డాగా మారింది. రాత్రి వేళల్లో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు బీభత్సం సృష్టిస్తూ ఇసుకను తోలుకు పోతున్నాయి. ఎడ్లబండ్ల సహాయంతో కూడి కుప్పలు గా నిల్వచేసి ఇసుక దిబ్బలుగా పేరేస్తూ దందా సాగుతుండటంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం టెండర్ల ద్వారా ఇసుక తవ్వకాలను అనుమతి స్తే ఖజానాకు కోట్ల రూపాయల ఆదాయం వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు చెబుతున్నారు. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఇసుక మాఫియాలు గుప్పు మంటూ దందా కొనసాగిసు న్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "రాత్రి వేళల్లో ట్రాక్టర్లు దూసుకెళ్లినా అధికారులు కళ్లెదుటే చూస్తూ



మూగ బోయారు. నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. వాగు గుంటలు ఎండిపోయి రైతుల పంటలకు నీరులేని పరిస్థితి వస్తోంది" అని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక దందా కారణంగా వాగు పూడిపోవడం, భూగర్భ జలాలపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రజలు డిమాండ్ చేస్తున్నారు – "వెంటనే అక్రమ ఇసుక రవాణా పై



ప్రత్యేక దళాలతో దాడులు జరిపి, వాగులను రక్షించాలి. టెండర్లు పిలిచి చట్టబద్ధంగా ఇసుక తవ్వకాలు జరిగేలా చర్యలు తీసుకోవాలి" అని. ప్రజలు కోరుకుంటున్నాను.

## ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించిన ఎస్ఐ వెంకటకృష్ణ

- ప్రమాదాలు జరిగినప్పుడు స్టేషన్ కు సమాచారం ఇవ్వండి..
- మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్..

తల్లాడ, తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23

ప్రధాన రహదారుల పై ప్రమాదాలు జరిగినప్పుడు తక్షణమే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ సూచించారు. మంగళ వారం తల్లాడలో ఆటో డ్రైవర్లకు ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు.



ఆటోలలో కూలీలను అధికంగా ఎక్కించుకొని నడప వద్దని, నిబంధనల మేరకే ప్రయాణికులను ఎక్కించాలని వెల్లడించారు. ఇటీవల ప్రమాదాలు జరిగినప్పుడు సమాచారం ఇవ్వకుండా కొందరు భయపడుతున్నారని, అలా కాకుండా స్టేషన్ కు సమాచారం ఇవ్వచ్చునని సూచించారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఇటువంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. జరిగినది వివరిస్తే ఎటువంటి తప్పు లేదని, భయపడవద్దని సూచించారు. ఆటో డ్రైవర్లు తప్పకుండా అన్ని పత్రాలు కలిగి ఉండాలని వెల్లడించారు. నిబంధనలు అతిక్రమిస్తే ఎంతటి వారి పైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై వెంకటేష్, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## దసరాకు ఊరెళ్తున్నారా భద్రం జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

- ఊరెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్'లో సమాచారమివ్వండి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23:

దసరాకు ఊరెళ్లేవారు జాగ్రత్త. సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించండి. మీ సమాచారం స్థానిక పోలీస్టేషన్లో ఇవ్వండి. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లో పెట్టడం మంచిదని ఇంటి తాళాలు మీతో పాటే తీసుకెళ్లండని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఎక్కువ రోజులు ఊరెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్'లో సమాచారమివ్వండి. ఇంటి తాళాలు పూలకుండీలు, షూ రాక్స్, డోర్ మ్యాట్స్ కింద పెట్టొద్దు ఇంటి తాళాలు, విలువైన వస్తువులను మీ వెంటే తీసుకెళ్లండి వాహనాలను ఇంటి ఆవరణలో పార్క్ చేయండి. వాహనాల డిక్కీల్లో విలువైన వస్తువులను పెట్టకండి పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి ఇంటి డోర్కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోండి సీసీ కెమెరాలను ఆన్లైన్ ద్వారా తరచూ పరిశీలించండి





డివియర్ కనపడకుండా ఇంటి లోపల రహస్య ప్రదేశంలో పెట్టండి ఊరేళ్తున్న విషయాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దు కొత్త వ్యక్తుల కదలికలను




గుర్తిస్తే తక్షణమే 100 డయల్ చేసి సమాచారం ఇవ్వండి పోలీసులతో సమన్వయం ద్వారా చోరీల నియంత్రణ సులభం అవుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## లిటిల్ ఫ్లవర్ స్కూల్లో చిన్నారుల బతుకమ్మ సంబురాలు

ఏన్కూర్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23:

మండల పరిధిలోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ ప్రాంగణం మంగళవారం బతుకమ్మ శోభతో కళకళలాడింది. దుర్గా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు కలిసి ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులతో స్కూలు ఆవరణను అందంగా అలంకరించారు. తంగేడు, బంతి, గునుగు, మందార వంటి వివిధ రకాల పూల తో బతుకమ్మలను ఆకర్షణీయంగా పేర్చారు. సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులు



బతుకమ్మల చుట్టూ తిరుగుతూ, లయబద్ధంగా పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఆ దృశ్యం చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది.పాఠశాల ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల లో బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను, అలాగే నవరాత్రి, దసరా ఉత్సవాల విశేషాలను విద్యార్థులకు వివరించారు. ఈ వేడుకల ద్వారా విద్యార్థులకు తెలంగాణ సంస్కృతిని, సంప్రదాయాల ను పరిచయం చేయడమే కాకుండా, వాటి పట్ల గౌరవాన్ని పెంచడం తమ లక్ష్యమని పాఠశాల యాజమాన్యం పేర్కొంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ పి భూమేశ్వర్ రావు, కరస్పాండెంట్ వి వెంకట సాయి, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చిన్న గోపతి ఎస్సీ కాలనీలో వర్షంతో ఇల్లు మునక

- సైడ్ కాలువలు లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు
- పట్టించుకోని గ్రామపంచాయతీ అధికారులు

సెప్టెంబర్ 23 కొణిజర్ల (తెలంగాణ పత్రిక)

కొనిజర్ల మండలం చిన్నగోపతి గ్రామం ఎస్సీ కాలనీలోని వర్షం వస్తే ఇండ్లు నీట మునక ఈ మధ్యనే సిమెంట్ రోడ్లు వేయడం వలన గ్రామంలో ఎస్సీ కాలనీలో సైడ్ కాలవలు లేక ఇండ్లు నీట మునుగుతూ తేలి ఆడుతూ కనిపిస్తున్న దృశ్యం కాలనీలో ఎటు చూసినా వర్షపు నీటితో నీరు నిలవ ఉండటం వల్ల కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారు. ఎస్సీ కాలనీ లో సరైన వీధి స్తంభాలు కూడా లేక కాలనీవాసులు చాలా ఇబ్బంది పడుతున్నారు గ్రామపంచాయతీ సిబ్బంది గానీ అధికారులు గానీ పట్టించుకునే నాధుడే కరువయ్యారు ఇకనైనా గ్రామపంచాయతీ అధికారులు కాలనీలో వర్షం వచ్చినప్పుడు నీటి నిలవ లేకుండా చూడాలని చిన్న గోపతి గ్రామ ఎస్సీకాలనీ వాసులు వేడుకుంటున్నారు.



# గ్రామ పంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు వితరణ చేసిన కాంగ్రెస్ నేత భరత్ గౌడ్



**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక)**

తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామ పంచాయతి సిబ్బందికి బతుకమ్మ,దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను తన స్వంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీ మానవ హక్కుల యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు గుగ్గిళ్ళ భరత్ గౌడ్ వితరణ చేశారు.గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు గొప్పవని తెలిపారు.ఈ సందర్బంగా భరత్ గౌడ్‌కి గ్రామ పంచాయతీ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మునిగేలా రాజు, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎండి సమీర్, మాజీ ఉపసర్పంచ్ గుండి పరశురాములు, ఎండి హనీఫ్,మునిగేలా అంజయ్య, గుగ్గిళ్ళ నర్సయ్య,గుండి అంజయ్య, వంగపెల్లి రమేష్,కోల వినేష్,గుగ్గిళ్ళ అభిషేక్,గుగ్గిళ్ళ శరత్,బోనుగాని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లి చేతుల మీదుగా షాపును ప్రారంభింప చేసిన తనయులు



**సదాశివపేట,సెప్టెంబర్ 23,(తెలంగాణ పత్రిక)**

సదాశివపేట లోని శాస్త్రి రోడ్డు లో ఏ వన్ బ్యాంగిల్స్ స్టోర్ ను రీ ఓపెనింగ్ చేయడం జరిగింది. మాతృదేవోభవ అనే పదాన్ని అక్షరాల చూయించిన ఏ వన్ బ్యాంగిల్ స్టోర్ ఏర్పాటుదారులు అబ్దుల్ వహాబ్, అబ్దుల్ రౌఫ్ లు వారి తల్లి అమీనాభి చేతుల మీదుగా బ్యాంగిల్స్ స్టోర్ ను రీఓపెనింగ్ రిబ్బన్ కటింగ్ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా అబ్దుల్ వహాబ్, అబ్దుల్ రౌఫ్ లు మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు చిన్నప్పటి నుండి ఎన్నో కష్టాలు ఎదుర్కొని మమ్మల్ని వ్యాపారంలో ఉన్నత స్థాయిలోకి తీసుకురావడం జరిగింది అన్నారు. తమ తల్లి ద్వారా షాపును రీఓపెనింగ్ చేయడం అనేది చాలా సంతోషకరంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి వాజిద్, అబ్దుల్ అయూబ్, అబ్దుల్ రెహమాన్, ఎండి రజవాన్, ఎండి అక్బర్, ఎండి నిజాం, సాయి కృష్ణ, సోలాపురం నవీన్ కుమార్, సోలా పురం శ్రావణ్ కుమార్, రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం

**- సొంతింటి కల సాకారం.. ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం**

**- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**నార్సింగి సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక**

మెదక్ జిల్లా నార్సింగి మండలం వల్లూరు గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ లో పూర్తి అయిన చిన్నవల్లి రూప ఇంటి గృహ ప్రవేశాన్ని మంగళవారం దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన అన్ని హామీలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని అన్నారు.పేదల స్వంత ఇంటి కల సాకారం చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుందని ప్రజా ప్రభుత్వంలో ఉచిత కరెంట్ సన్న బియ్యం మహిళలకు ఉచిత ప్రయాణం ఐదు వందలకే వంట గ్యాస్ సిలిండర్ పథకాలను విజయవంతంగా అమలు చేస్తూ ఇప్పుడు పేదల స్వంత ఇంటి కలను సాకారం చేస్తూ పేదలకు అండగా నిలుస్తున్నారని అన్నారు.



అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇళ్లు తప్ప ఇప్పటికీ మండలంలో వేరే ఇళ్లు లేవని మళ్ళీ కాంగ్రెస్ హయాంలోని ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.గతంలో నార్సింగి ను దత్తత తీసుకుని అభివృధి చేస్తామని ప్రగల్భాలు పలికి కనీసం ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని వారి స్వంత అభివృద్ధి తప్ప ఇక్కడ ఇసుమంత కూడా అభివృధి జరగలేదని ఎద్దేవా చేసారు. ఎన్నికలలో తాను ఓడిపోయినా మండలంలో అనేక అభివృధి కార్యక్రమాలకు నిధులు తెచ్చానని ఒక్క వల్లూరు గ్రామానికే పైలెట్ ప్రాజెక్ట్ కింద 90 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించానని చేతల నాయకులు ఎవరో కోతల నాయకులు ఎవరో అన్న విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. స్థానిక ఎన్నికలలో జరుగుతున్న అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీ కి భారీ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు.తన స్వంత ఇంటి కలను సాకారం చేసినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,చెరుకు శ్రీనివాస్ రెడ్డి లకు లబ్ధిదారు చిన్నవల్లి రూప కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం చెరుకు శ్రీనివాస్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిప్పిరి వినోద్ గుప్తా, చేగుంట మండల అధ్యక్షుడు వడ్ల నవీన్, మత్స్య శాఖ మండల అధ్యక్షుడు సుధాకర్,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సంపత్ రెడ్డి, మాజీ యూత్ అధ్యక్షులు బాచి స్వామి, కాంగ్రెస్ నాయకులు జహీర్,శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆనందాస్ సుధాకర్, చాకలి స్వామి, అఫ్సర్, ఆనందాస్ రాజు, పోచం రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ చోరీ పై రాహుల్ గాంధీకి తోడుగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ మద్దతు

**తెలంగాణ పత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 23,**

ఖమ్మం జిల్లా కేంద్రంలోని 316, 317 బూత్ లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు మరియు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ ఖలీద్ బాయ్,కో.ఇంచార్జ్‌లు భవ్య కే.ఆర్. రోషి కుశాల్ జైస్వాల్ గార్ల ఆదేశానుసారం ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ గారు ఇంటి ఇంటికి వెళ్ళి ఓట్ చోరీ అంశం పై ప్రజలకు వివరించారు,ప్రజల నుంచి సంతకాలు సేకరించారు.ఈసందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ గారు మాట్లాడుతూ ఓట్ చోరీ పై ప్రశ్నిస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారికి తామంతా అండగా



ఉన్నామన్నారు.దొంగ హామీలు, దొంగ ఓట్లతో గద్దెనెక్కిన మోడీ ప్రతి ఏటా యువతకు 2,కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేస్తుందని విమర్శించారు.మోడీ సర్కార్ ఈసీ కుమ్మక్కై దేశ ప్రజల ఓట్లను దొంగిలించడం సిగ్గుచేటని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్స్ బెజ్జం బలగంగాధర్, ఆదర్శ నాయుడు, ఖమ్మం నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఖైజర్ చల్లగుండ్ల సాయితేజ, ఆకాష్. జిల్లా సోషల్ మీడియా కో ఆర్డనేటర్ బెల్లం సాయి తేజ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డనేటర్ దేనేష్ నాయుడు 27వ డివిజన్ SC సెల్ అధ్యక్షులు పులి ఉపేందర్ సేవాదళ్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జానీ గారు ఖమ్మం మాజీ నియోజకవర్గ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు సంపత్, అఖిల్, ప్రవీణ్, మధు, ప్రశాంత్, శివ గార్లు పాల్గొన్నారు.

# ఈఎస్ఐ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి సిఐటియు

**పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక**

రామచంద్రపురం ఈఎస్ఐ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణం చెల్లించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. ఈఎస్ఐ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు నాయిని నరసింహారెడ్డి నేతృత్వంలో సంగారెడ్డి ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి, అనంతరం ఈఎస్ఐ హాస్పిటల్ ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులకు నెలనెలా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం, ఈఎస్ఐ కార్పొరేషన్ వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయి అని విమర్శించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా మూడు నెలలు తమ ఖర్చుతో జీతాలు చెల్లిస్తామని ఒప్పుకున్న కాంట్రాక్టర్లు, ఇప్పుడు బడ్జెట్ ఉన్నా బిల్లులు పెట్టుకోకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంట్రాక్టర్లు, హాస్పిటల్ అధికారులు, ట్రెజరీ అధికారులు కమిషన్ల కోసమే పని చేస్తూ




కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. పండుగ సమయంలో కష్టపడి పని చేసిన కార్మికులు పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో జీతాలు చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి. సురేష్, ఏ. యాదయ్య, లోకనాథ్, సంతోష్, పోచమ్మ, లక్ష్మి తదితర కార్మికులు పాల్గొన్నారు.

# సిరంగి సౌందరయ్యా వర్ధంతి

**- నివాళులర్పించిన బిజెపి మండల శాఖ**



**ఆత్మకూర్ సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక):**

బిజెపి ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో సిరంగి సౌందరయ్య వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆర్టిఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్ కుమార్ బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ గట్టు వేణు బిజెపి మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం కిసాన్ మోర్చ నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి భయ్యా పైడి మాజీ మండల ప్రధాన కార్యదర్శి బొల్లెపల్లి రాజు గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్ రెడ్డి మహిళా మోర్చా మండల అధ్యక్షులు వేములపల్లి శ్రీలత మండల కోశాధికారి జక్కుల మహేందర్, బూరదశరథం, భయ్యా శ్రీనివాస్ ,వెల్లిదే అయోధ్య, బూర రామనాథం, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల త్రిపుర సుందరి దేవి రూపంలో అమ్మవారి అలంకరణ

**సంగారెడ్డి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.**



సంగారెడ్డి పట్టణ శివారులోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శరన్నవ రాత్రి వేడుకలు భాగంగా వైభవంగా జరుగుతున్నాయి. రెండో రోజు అమ్మవారి ని బాలత్రిపుర సుందరి దేవి రూపంలో ప్రత్యేకంగా అలంకరణ చేశారు. ఆలే కమిటీ చైర్మన్ తో పాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. నవరాత్రుల్లో భాగంగా వాసవి దేవాలయంలో ఉన్నటు వంటి దుర్గామాతను తొమ్మిది రోజులపాటు భక్తులందరూ ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తూ అధిక సంఖ్యలో పాల్గొంటారని తుపాకీ అనంత కిషన్ తెలిపారు. ప్రతిరోజు ఒక రూపంలో కనిపిస్తున్నటువంటి మాటకు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని ఆయన కోరారు.

# పాపడపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో )**



పాపడపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వడ్లమూడి వెంకటయ్య కి ప్రభుత్వం మంజూరు చేసిన చెక్కును గ్రామ పెద్దలు సమక్షం లో అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు దుంపటి నగేష్, డాక్టర్ బాబు, వెంకటేశ్వర్లు ముఖ్యపాత్ర పోషించారు. ప్రభుత్వం ఎల్లప్పుడూ కష్టాల్లో ఉన్న ప్రజల పక్షాన నిలబడి సహాయం చేస్తుందని, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలు, బలహీన వర్గాల వారికి ఊరటనిచ్చేలా సహాయం అందజేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి, మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలిపారు. చెక్కు అందజేత కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ



**సదాశివపేట, సెప్టెంబర్ 23,(తెలంగాణ పత్రిక)**

మంగళవారం నాడు సదాశివపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో టీజిజి ఐసీ చైర్మన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు 9 మందికి 5,80000 రూపాయల చెక్కులు అందజేయడం జరిగింది. చెక్కులు తీసుకున్నవారు టీజీజిఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి , టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జయప్రకాశ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్, గుండు రవికుమార్, ఆత్మ కమిటీకమిటీ డైరెక్టర్ రాములు గౌడ్, మాజీ కౌన్సిలర్ వాజిద్,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కేబుల్ వంతెన నిర్మాణానికి మంత్రికి ప్రతిపాదనలు

వాంకిడి, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక):-


TELANGANA PRADESH CONGRESS COMMITTEE
GHANDHI BHAVAN, HYDERABAD, 500001.

వాంకిడి మండల కేంద్రములోని శివకేశవ ఆలయం నుండి వార సంత వరకు చిక్లి వాగు మీద కేబుల్ వంతెన నిర్మాణాన్ని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ పర్యాటక శాఖ మంత్రిని కోరారు. వెంటనే స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు పంచాయతీ రాజ్ మంత్రి సీతక్కను తదుపరి చర్యలకు అభ్యర్థించారు. వంతెన పూర్తి ఐతే పర్యాటకంగా అభివృద్ధి చెందడమే కాకుండా, చిన్న చిన్న వ్యాపారాలకు, రోజువారి కూలీలకు మరియు అతిథి సేవల వంటి రంగాల్లో అవకాశాలను కల్పించి జీవనోపాధిని మెరుగుపరచడానికి దోహద పడుతుం దని ఆయన వినతి పత్రంలో పేర్కొన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న హనుమాన్ చాలీసా పారాయ



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 23:

పెబ్బేరు హిందూ జాగృతం ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న హనుమాన్ చాలీసా పారాయణం నేటితో 33వారాలు పూర్తి చేసుకున్నది. కంచిరావుపల్లి గ్రామంలో శ్రీ చెన్నకేశవ స్వామి సహిత మహాదేవ సహిత ఆంజనేయ స్వామి దేవాలయంలో మొదటి వారం విజయవంతంగా పూర్తి చేసుకున్నది. ఈ కార్యక్రమం సహకరించిన పెబ్బేరు, కంచిరావుపల్లి గ్రామ హిందూ బంధువులకు హిందూ జాగృతం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.

## జర్నలిస్ట్ శ్రీనివాస్ గౌడ్‌ను పరామర్శించిన మోకుదెబ్బ నాయకులు



నర్సంపేట సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

నర్సంపేట పట్టణానికి చెందిన టీవీ 5 సీనియర్ రిపోర్ట్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ తండ్రి వెంకటయ్య గౌడ్ ఇటీవల స్వర్గస్తులయ్యారు. మంగళవారం రోజున గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నాయకులు ఆయన స్వగృహం లో కీ.శే. వెంకటయ్య గౌడ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, జిల్లా సలహాదారులు రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జునూరి నరేష్ గౌడ్, గంధసిరి సాంబరాజ్యం గౌడ్,డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, పుల్లూరి రమేష్ గౌడ్, రవి గౌడ్, కొంకాల గౌతమ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత



మునగాల - ప్రతినిధి, సెప్టెంబర్ 23, (తెలంగాణ పత్రిక)

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదిన సందర్భంగా వెంకట రామపురం గ్రామంలో భారతీయ జనతా పార్టీ మునగాల మండలం అధ్యక్షుడు మైలారిశెట్టి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశ భద్రత, దేశ రక్షణ ఒక్క మోడీకే సాధ్యమన్నారు. పరిసరాల శుభ్రత మనందరి బాధ్యత, మన పరిసరాలను మనం శుభ్రం చేసుకోవడంతో దేశం ఆరోగ్యవంతంగా తయారవుతుందన్నారు. గ్రామంలోని బొడ్రాయి చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలు చెత్తచెదారాన్ని తీసి శుభ్రం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్రాంపురం గ్రామ కార్యదర్శి సిహెచ్ జ్యోతి గారు దొంగరి నాగజ్యోతి అదేవిధంగా బిజెపి సీనియర్ నాయకులు రానబోతు శ్రీనివాస్ రెడ్డి వీరబోయిన వినోద్ రెడ్డిపల్లి సైదులు గుండు ప్రకాష్ వెంకట్రాంపురం బూత్ కమిటీ అధ్యక్షుడు దొంగరి సత్యం అదేవిధంగా గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# దరఖాస్తు చేసి మూడు సంవత్సరాలైనా పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదు

- మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు మేల్కొని అర్హులకు వెంటనే పెన్షన్ ఇవ్వాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.నర్సిములు డిమాండ్.
- దరఖాస్తుదారులతో సంతకాల సేకరణ

సదాశివపేట,సెప్టెంబర్ 23,(తెలంగాణ పత్రిక )





తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సదాశివపేట మండల పరిధిలోగల ఏటిగడ్డ సంఘం గ్రామ పర్యటన నిర్వహించడం జరిగింది. దరఖాస్తుదారులతో సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం. నర్సిములు మాట్లాడుతూ. వితంతువు, వృద్ధాప్య పెన్షన్‌ల కొరకు దరఖాస్తు చేసుకొని 3 సంవత్సరాలైనా పెన్షన్లు అందక వితంతువులు,వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే పెన్షన్లను మంజూరు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది.సదాశివపేట మండలం ఏటిగడ్డ సంఘం గ్రామంలో 15 మంది భర్తలు కోల్పోయి వితంతువులుగా మారారని, ఇంకో 15 మంది 57 సంవత్సరాలు పూర్తయిన వారు దరఖాస్తు చేసుకుని మూడు సంవత్సరాలు అయినా ఎందుకు పెన్షన్లు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వాలు పేరుకే గొప్పలు చెబుతున్నట్టు కనిపిస్తుందని, ఏరు దాటే దాకా ఓడ మల్లన్న ఏరు దాటిన తర్వాత బోడి మల్లన్న అన్న చందంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు వితంతువులకు 2000 నుండి 4000 రూపాయలకు పెన్షన్లను పెంచుతామని గొప్పలు చెప్పినటువంటి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా ఎందుకు అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు.నూతన పెన్షన్ల కొరకు మూడు సంవత్సరాల క్రితం ఆన్లైన్ దరఖాస్తు చేసుకున్న అర్హులైనటువంటి వారికి స్థానిక ఎంపీడీవో ఆఫీసులలో ఆన్లైన్ చేయ లేదని, జిల్లా సంబంధిత ఆఫీసుకు పంపలేదని పై అధికారులు చెబుతున్నారంటే మండల స్థాయి అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఒక గ్రామంలోనే ఇంతమంది అర్హులు ఉన్నారంటే మండలం, జిల్లాస్థాయిలో వేల సంఖ్యలో పెన్షన్ దారులు దరఖాస్తు చేసుకొని ఉంటారని వీరందరికీ వెంటనే పెన్షన్లు అందించకపోతే రాబోయే రోజుల్లో వీరందరినీ సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి.ఏ షోబు,సుల్తాయ్య, సంగయ్య, అబ్దుల్, తుల్జయ్య, మల్లేశం, మొగులయ్య, శంకరయ్య, యాదయ్య, సత్యమ్మ, చంద్రయ్య, సుశీల, నర్సమ్మ, అంజమ్మ, శంకరమ్మ, లక్ష్మీ, మల్లమ్మ, నాగమ్మ, సుగుణ, పుష్పమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులను కేవలం ఓటు బ్యాంకు కోసం వాడుకోవద్దు

- ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక



ప్రపంచానికి వెలుగులు అందిస్తున్న సింగరేణి కార్మికుల జీవితాల్లో మాత్రం ఇప్పటికీ వెలుగులు నిండలేదని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా కార్మికుల జీవన ప్రమాణాల్లో ఎలాంటి మార్పు రాలేదని ఆయన విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ సింగరేణి కార్మికులను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వం 33 శాతం వాటాను ఇస్తే, ప్రస్తుత ప్రభుత్వం కంటి తుడుపు చర్యగా ఒక శాతం పెంచి 34 శాతం వద్దనే ఆగిపోయిందని ఆయన తెలిపారు. రెగ్యులర్ కార్మికులు - కాంట్రాక్టు కార్మికులుగా వర్గీకరించి, కార్మికుల మధ్య అభిప్రాయ భేదాలు తీసుకురావడం ప్రభుత్వ తప్పిదమని ఆయన అన్నారు. పర్మినెంట్ కార్మికులకు లభిస్తున్న వేతనాల్లో కనీసం 2.75 శాతం కూడా కాంట్రాక్టు కార్మికులకు అందకపోవడం దారుణమని విమర్శించారు. అనాలోచిత నిర్ణయాలతో కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అందక కుటుంబ పోషణ కష్టసాధ్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ ఉద్యోగులైన 41 వేల మందికి ఒక్కొక్కరికి 1,95,610 రూపాయల బోనస్ ఇవ్వగా, 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులకు మాత్రం కేవలం 5,500 రూపాయల బోనస్ ఇచ్చి ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకుందని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్టు కార్మికులకు కనీసం 30 వేల రూపాయల బోనస్ ఇచ్చి ఉంటే దేశానికే వెలుగులు నింపుతున్న వారి కుటుంబాల్లోనూ వెలుగులు నింపిన ప్రభుత్వంగా గుర్తింపు వచ్చేదని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి దేశానికి వెలుగులు ఇస్తోందని గొప్పలు చెప్పుకుంటూనే, కాంట్రాక్టు కార్మికుల జీవితాల్లో మాత్రం చీకట్లు నింపుతున్న పరిస్థితి దురదృష్టకర మన్నారు. సింగరేణి లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరినీ పర్మినెంట్, కాంట్రాక్టు అనే తేడా లేకుండా సమానం గా గుర్తించి, అందరికీ సమాన బెనిఫిట్లు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. శ్రమించే ప్రతి ఒక్కరు శ్రామిక సోదరులే అని గుర్తించి, ప్రభుత్వం మరోసారి పునరాలోచన చేసి కార్మికులందరికీ న్యాయం చేయాలని చిన్న మైల్ అంజిరెడ్డి స్పష్టం చేశారు.

# బ్రతకటం కోసం రాజకీయాలు చేయకండి

- బ్రతుకులు మార్చటానికి రాజకీయాలు చేయండి
- సీనియర్ న్యాయవాది. డాక్టర్ రేట్ గ్రహీత. గడిదేసి కాంతారావు

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని. కోర్టు ఆవరణలో. ఈనెల 20వ తారీఖున. అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం. శుద్ధికరణ పాంప్లెట్లను, ఆవిష్కరించిన. నర్సింగ్ గోజు నరసింహ చారి, ఊటుకూరి రామారావు, పాల్గొని మాట్లాడుతూ, బోధించు సమీకరించు పోరాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు, వారసుల ఐక్యవేదిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్రతకడం కోసం రాజకీయాలు చేయకండి బ్రతుకులు మార్చడానికి రాజకీయాలు ఒక సామాజిక బాధ్యతగా భావిద్దాం, సీనియర్ న్యాయవాది డాక్టరేటు అవార్డు గ్రహీత గడిదేశి కాంతయ్య చేతుల మీదుగా ఊటుకూరు రామారావు నర్సింగో గోజు నరసింహా చారి సున్నం రాము సీనియర్ న్యాయవాదుల చేతుల మీదుగా అంబేద్కర్ భావజాలం నీ అంబేద్కర్ వాదులు ఒక్కతాటిపైకి వచ్చేలా చేసే పోరాటాలకి బాటలు వేసేలా తీసుకున్న నిర్ణయాలకు బహుజనులంతా కలిసి రావాలని పిలుపునివ్వడం జరిగినది ఈ ఒక కార్యక్రమం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా చేస్తున్నటువంటి భాగంలో కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుద్ధికరణ పాలాభిషేకం, చేయుటకు 25వ తారీకు ఈ నెల ఉదయం 11 గంటలకు జిల్లా వ్యాప్తంగా అంబేద్కర్ వాదులు వచ్చి విజయవంతం చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రావు వారసుల ఐక్యవేదిక పిలుపునివ్వడం జరిగినది, ఈ యొక్క కార్యక్రమాల్లో, నాగేల్లి శోభారాణి, సున్నం రాము, వ్యవస్థాప అధ్యక్షులు, వానపాకుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు,

## టూ ఇంక్లైన్ గ్రామపంచాయతీలో దేవి నవరాత్రుల సందర్భంగా పూజలు నిర్వహించిన

- ఆలయ కమిటీ నిర్వాహకులు. కోడి చర్ల, తరుణ్

కొత్తగూడెం ఆర్ సి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల పరిధిలోని టూ ఇంక్లైన్ గ్రామపంచాయతీలో ఘనంగా నవరాత్రి వేడుకలు జరుగుతున్నాయి. కోడిచెర్ల తరుణ్, పులి గీత, మాజీ సర్పంచ్ గూగులోతు నాగేష్,తాటిపాముల మల్లికార్జున్, ఎనగందుల రమేష్, మండల రాజు, తిరుపతి, వడ్డేపల్లి శీను తూముల శివ, గుంజపడుగు సాయి, చొప్పరి శివ,ఆధ్వర్యంలో ప్రతిరోజు పూజలు నిర్వహిస్తూ గ్రామంలో భక్తిమయ వాతావరణాన్ని నెలకొల్పారు. దేవి అమ్మవారిని అలంకరించి ఆధునిక లైటింగ్ సెట్టింగ్లతో మంత్రముగ్ధంగా సజ్జీకరించడం భక్తులను ఆకట్టుకుం టోంది. ప్రతి రోజు ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామస్తులు, భక్తులు విశేషంగా పాల్గొంటున్నారు.,భక్తి, ఆనందం, ఉత్సాహం మధ్య టూ ఇంక్లైన్‌లో నవరాత్రులు ఘనంగా సాగుతున్నాయి.

## మల్లారెడ్డిపల్లి రామాంజనేయ దేవాలయ కాంపౌండ్ నిర్మాణానికి ఐదు లక్షలు మంజూరు చేయించిన ప్రణవ్ బాబు..

వీణవంక, సెప్టెంబర్ 23 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల మల్లారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీరామాంజనేయ దేవాలయ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు, మల్లారెడ్డిపల్లి గ్రామస్తుల కోరిక మేరకు, కాంగ్రెస్ ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలను మంజూరు చేయించారు. అడిగిన వెంటనే ఐదు లక్షలు మంజూరు చేయించినందుకు, ప్రణవ్ బాబుకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి, పల్లెర్ల కిరణ్, కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడలను ఎస్టీ జాబితాలో చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ

- 1976 సంవత్సరంలో శ్రీమతి ఇందిరా గాంధీ గారు లంబాడీలను చట్టబద్ధంగా ఎస్టీ జాబితాలో చేర్చారు
- ఖబర్దార్ లంబాడి వ్యతిరేకులారా
- మహబూబాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్ నాయక్.

డోర్నకల్ సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక)

లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది ఆనాటి ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీది అని అన్నారు. మంగళవారం స్థానిక మరిపెడ మున్సిపాలిటీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జరుపుల విజయ్ నాయక్ మాట్లాడుతూ,1976 కి ముందు స్వతంత్ర భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం కాలేదు ఇది నిజాం పరిపాలన ఉండేది. ఆంధ్ర రాష్ట్రం 1956 సంవత్సరంలో మద్రాస్ నుంచి విడిపోయి తెలంగాణ హైదరాబాద్ ను కలుపుకొని ఆంధ్రప్రదేశ్ గా అవతరించబడింది అప్పుడు ఆంధ్ర లో ఉన్న లంబాడా సుగాలి బంజారా వీరు ఎస్టీలుగా పరిగణించారు. ఈ ఆధారంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఈ బంజారా లంబాడాలను శ్రీమతి సోనియా గాంధీ గారు రాజ్యాంగబద్ధంగా 1976లో ఎస్టీ జాబితాలో చేర్చారు ఎందుకనగా ఈ లంబాడాలకు ఒకే రకమైన వేషధారణ ఆహార అలవాటులు లిపి లేకపోవడం ఒకే రకమైన భాష కలిగి ఉండడం వల్ల వీరిని ఎస్టీ జాబితాలో చేర్చు చేశారు. 1831 సంవత్సరంలో బ్రిటిష్ కాలంలో వీరిని క్రిమినల్ ట్రైబ్స్ గా గుర్తించబడ్డారు ట్రైబ్స్ అదే కాకుండా గోల్కొండ కోటలో ఇప్పటికీ బంజారా దర్వాజా మరియు హైదరాబాదులో బంజారాహిల్స్ బంజరులో ఎక్కువగా నివసించే ప్రాంతాన్ని ఇప్పుడు బంజారాహిల్స్ గా చెబుతున్నారు. ఇదే కాకుండా చిత్తూరు జిల్లా తిరుమల తిరుపతి దేవస్థానంలో హథిరాం బాబాజీ ఒక బంజారా బిడ్డ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి సేవకుడిగా ఇప్పటికీ అతని మఠము అక్కడే కలదు. వీటికి సంబంధించిన ఇంకా మరెన్నో ఆధారాలు మేము మీకు చూపియ గలము ఇవన్నీ తెలుసుకోకుండా కావాలనే మా లంబాడ బంజారా పైన అనైక్యంగా రాజకీయ లబ్ధి కోసం దూసిస్తున్న వారిని మా గత చరిత్ర తెలుసు కోవాలని ఇతవు పలుకుతున్న. గిరిజన బిడ్డలమైన మేముఅన్నదమ్ములాగా జీవిస్తున్న తరుణంలో రాజకీయ లబ్ధి కోసం స్వయం బాబురావు తెల్లం వెంకటరావు గిరిజన తెగల మధ్య గొడవ పెట్టడం తీవ్రంగా ఖండిస్తున్నాను. డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ జాటోత్ రాంచందర్ నాయక్ గిరిజనుల పట్ల ఎనలేని సేవలు గత 10 సంవత్సరాల నుంచి చేస్తున్నారు. అదే డోర్నకల్ ప్రజలు అంటే మా నాయకుడికి ఎనలేని ప్రేమ మాకు ఎప్పుడు సమస్య వచ్చినా నేనున్నాను అని ప్రజల మధ్యకు వచ్చి సమస్యని వెంటనే పరిష్కరించి మా వెంట ఉండి నడిచే నాయకుడి పైన కావాలనే కుట్రపూరితంగా బంజారా జాతి సంఘాల విద్యార్థి నాయకులు కొంతమంది నాయకులు వారి స్వార్థం కోసం వాళ్ల మోచేతు నీళ్లను తాగి మా నాయకుడి పైన ఆధారాలు లేని నిందలను మోపుతున్నారు.కొంతమంది లంబాడీలపై లంబాడీలను ఆసరాగా చేసుకుని లంబాడ కుల జాతి సంఘాలు పెట్టుకుని ఈరోజు ఈ క్లిష్టమైన పరిస్థితిలో లంబాడీలు అందరూ ఏకతాటిపై నడవాల్సిన రోజున ఎవరి రాజకీయ లబ్ధి కోసం వారు లంబాడీల నాయకులను విమర్శించడం సబబు కాదని అలాంటి వారిని లంబాడీలు బుద్ధి చెప్పే రోజు దగ్గర్లోనే ఉన్నదని హెచ్చరించారు. ఈ తరుణంలో డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ లంబాడీలకు అన్యాయం జరగవద్దని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా ఉన్న బంజారా జాతి మేధావులు, మరియు అన్ని పార్టీల బంజారా ఎమ్మెల్యేలు, ఎంపీలను అందరినీ కలుపుకొని గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రాంచందర్ నాయక్ , తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఇలాంటి నాయకుని పట్టుకొని హైదరా బాదులో ఇంద్ర పార్క్ వద్ద బంజారాల ఆత్మీయ సభలో భాగంగా మన బంజారా జాతి బిడ్డలు అందరూ కలిసి మన జాతి కోసం పోరాటం చేస్తున్న తరుణంలో కొందరు బంజారా జాతి కుల సంఘాల నాయకులు మన బంజారా ముద్దుబిడ్డ 15 సంవత్సరాలు తన డాక్టర్ వృత్తిని పక్కనపెట్టి ప్రజా సంక్షేమమే తన సంక్షేమం గా భావించిన అనునిత్యం గిరిజనుల హక్కుల పోరాటాలకై పాటుపడుతున్న మన అందరివాడు తెలంగాణ డిప్యూటీ స్పీకర్ ప్రభుత్వ విప్ డోర్నకల్స్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ జాతి ద్రోహి కాదు మన బంజారా జాతి మిత్రుడు ఇదే కాకుండా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కానుంచి తెలంగాణలో ఉన్న బంజారా సుగాలి లంబాడాలకు ఆర్ అండ్ బి ఈఎంసి గా మోహన్ నాయక్ సార్ , ఒక ఉమెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ గా సూర్య ధనంజయ్ గారు, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషనర్ సభ్యులుగా లక్ష్మీ రాథోడ్ గారు, రిటైర్డ్ ఐఏఎస్ శరత్ సార్ రెడ్డికో చైర్మన్గా, మరి ఎన్నో ఉత్తమ పదవుల్లో మన బంజారా బిడ్డల్ని జాతిని గౌరవించి గుర్తించి ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మరియు మన ప్రియతమ నాయకుడు రామ చంద్రు నాయక్ ఆధ్వర్యంలో ఈ అన్ని చెయ్యగలిగా మని మిమ్మల్ని తెలియపరుస్తున్నాను. అదేవిధంగా ఈ ఐదు సంవత్సరాలు కాదు ఇంకా 20 సంవత్సరాలు డోర్నకల్ స్థానిక ఎమ్మెల్యే ఇక్కడే చేస్తారు అనీ మిమ్మల్ని తెలియపరుస్తున్నాను.అలాంటిది వారిపై అనుచిత వాక్యాలు చేస్తే ఖబర్దార్ అని హెచ్చరిస్తున్న. కొందరు గిరిజన సంఘాల కుల నాయకులు వారు చేసిన అనుచిత వాక్యాలను తక్షణమే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తున్నాను.



# గ్లోబల్ రెయిన్బో స్కూల్ ,జేవియర్ కాలేజ్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

(తెలంగాణ పత్రిక )సెప్టెంబర్ 22 కూసుమంచి

గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి ఉట్టి పడిన సంస్కృతీ సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా పది అడగుల బతుకమ్మ ప్రారంభించిన ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి, కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతిమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాల జిస్టు సుష్మ ముందుడి నడిపించిన అధికారుల సతీమణులు కూసుమంచి:మండల కేంద్రంలో గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురం అంబరాన్ని తాకింది. కోటి వెలుగులై విరపూసింది. అవనిమీదికి వంగిన పూల సింగిడిగా మారింది. రంగుల రంగుల పూల హంగులై బతుకమ్మ నాట్యమాడింది. తీరొక్క పువ్వులతో కలబోత కనువిందు చేసింది. చిత్తూ చిత్తూల బొమ్మగా శివుడీ ముద్దుల బొమ్మగా బతుకమ్మ పూజలందుకుంది. పాఠశాలంతా పూలవనంలా మారింది. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోటకు చేర్చి ఆడి పాడగా పాఠశాల మార్మోగింది. బతుకమ్మ సంబురాలు సంస్కతి సంప్రదాయలకు అద్దం పట్టాయి. సోమవారం గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. సోమవారం గ్లోబల్ రెయిన్ స్కూల్స్, జేవీఆర్ కళాశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ అధ్యక్షతన జరిగిన బతుకమ్మ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. ఖమ్మ ప్రభుత్వ మెడికల్ కళాశాల అసిస్టెంట్





ప్రొఫెసర్ కూరపాటి ప్రీతి,కూసుమంచి సబ్ ఇన్ స్పెక్టర్ సతీమణి పూజ, ఎంఈవో రామచారి సతీమణి సుధారాణి, సైకాలజిస్టు సుష్మ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. మండల అధికారుల సతీమణులు బతుకమ్మకు పూజలు చేసి ఆడిపాడారు. బతుకమ్మలతో పాఠశాల కళకళలాడింది. పూలసింగిడిని తలపించింది. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలతో అలరించారు. తెలంగాణ సంస్కృతి ఎంత గొప్పదో చూపరులకు ప్రస్ఫుటం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరు దేవుళ్లను పూలతో పూజించడం మనం చూస్తాం. మన తెలంగాణలో మాత్రం పూలనే బతుకమ్మగా పూజించడం మన సంస్కృతిలో ఉన్న విశిష్ట సంప్రదాయమన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం కోసం గ్లోబల్ రెయిన్ స్కూల్ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. ప్రకృతిని ప్రేమించి పూజించడమే బతుకమ్మ అన్నారు. ప్రపంచంలో అనేక జాతులు ఉన్నా ప్రకృతిని ఆరాధించే ఏకైక జాతి తెలంగాణ వాసులే అన్నారు. విద్యార్థినులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా ఆటపాటలతో కోలాటాలు, నృత్యాలు చేసి హెూరెత్తించారు. 'చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ.. బంగారు బొమ్మ దొరికేనమ్మా.. ఈ వాడలోనా'..! 'ఏమేమి పువ్వప్పునే గౌరమ్మా.. ఏమేమి కాయొప్పునే గౌరమ్మా..! తంగేడు పువ్వొప్పునే గౌరమ్మా.. తంగేడి కాయొప్పుడే గౌరమ్మా'.. అంటూ ఆడి పాడి సందడి చేశారు. పది అడుగుల బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారీ బతుకమ్మను మధ్యలో ఉంచి కోలాటాలు, నృత్యాలు చేసి సంబురంగా ఆడి పాడారు. ఉత్సాహంగా పాల్గొని ఆడిపాడి సందడి చేసి అనంతరం ఊరిచెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రామచారి, కూసుమంచి ఎడ్యుకేషన్ సొసైటీ కరస్పాడెంట్ , సెక్రటరీ పారుపల్లి రమేశ్, అకడమిక్ ఇన్ చార్జి మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ ,ఇన్ చార్జిలు జహ్నవి, పాపారావు,శేఖర్ రెడ్డి, నాజియా విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్‌ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి

(తెలంగాణ పత్రిక )సెప్టెంబర్ 23 కూసుమంచి

మాజీ డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ తల్లి భద్రమ్మ కొద్దిరోజుల క్రితం గుండెపోటుతో మరణించారు. నాటి నుంచి నేటి వరకు ఇంటూరి శేఖర్ యోగక్షేమాలు తెలుసుకుంటూ, వారికి వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని కల్పిస్తూ, నేడు మరొక్కసారి వారి కుటుంబాన్ని పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు..ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్ పాషా , తిరుమలాయపాలెం మండల పార్టీ అధ్యక్షులు బాసబోయిన వీరన్న , జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న, మాజీ ఎంపీటీసీ జర్పుల బాలాజీ నాయక్, మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్, రాయబారపు స్వాతి-రమేష్,కొండ సత్యం,పడిశాల గోపి ఎస్సీ సెల్ గోపె రాము యూత్ ప్రెసిడెంట్ తంగేళ్ల బుచ్చిబాబు సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ గ్రామ శాఖ అధ్యక్షులు, దాసరి బాలకృష్ణ, వడ్త్యా సైదులు, కొండపల్లి సతీష్,మాజి గుడి చైర్మన్ బొడ్డు నరేందర్ నాయకులు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు కిరణ్ రెడ్డి ,బులికొండ వెంకన్న ,



వడ్త్యా రాజేష్, వడ్త్యా లాలు,గూగుల్ రామారావు, ఇంటూరి ఉమేష్, హరీష్, బానోతు రవి,నలగంటి నాగయ్య, దాసరి వెంకన్న,ప్రసాద్,వడ్త్యా జగిత్యా, దోమల కోటి, ఆడెపు వెంకటేష్,కుమార్కుట్ల వీరభద్రం ,బాలబోయిన వీరబాబు కొండ వెంకన్న, కొండం నాగయ్య, స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లమ్మ ఆలయంలో భక్తుల పూజలు

ముధోల్,23 సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



దేవి శరన్న నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలను చేసి భక్తులు మొక్కులను చెల్లించుకుంటున్నారు. మండలం లోని కారేగాం గ్రామంలోని ఎల్లమ్మ అమ్మవారికి పూజారుల ఆధ్వర్యంలో అభిషేకం,హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దోళ్ల సాయి రెడ్డి అనే భక్తుడు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహింప చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్లాస్టిక్ ను నిషేధించాలని సాయ రెడ్డి స్టీల్ ప్లేట్స్ లో అన్నదాన చేపట్టారు.

# సీఎంఆర్ఎఫ్ 60,000 రూపాయల చెక్ అందజేత.



నేరేడుచర్ల: సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన 60,000/- రూపాయల చెక్కును నేరేడుచర్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల సందీప్ రెడ్డి లబ్ధిదారు షేక్ సమీర్ బాబాకు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నేరేడుచర్ల లోని మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందించినట్లు తెలిపారు. పేదలు వైద్యం కోసం ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని, అలాంటి కష్ట కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఎంతో మేలు చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామావత్ పాండు నాయక్ ప్రధాన కార్యదర్శి జంగిలి. వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులు పాల్వాయి కృష్ణమూర్తి, చింతమల్ల సైదులు ,లక్ష్మయ్య ,మెండే జాను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దేవి నల్లపోచమ్మ అమ్మవారిని పూజి స్తే కోరిన కోర్కెలు తీరతాయి..జంపన ప్రతాప్



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్23 తెలంగాణ పత్రిక :

దసరా శరన్నవరాత్రి మహెూత్సవం పురష్కరించుకొని న్యూ బోయినపల్లి బాపూజీ నగర్ లోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయం వద్ద ఈ రోజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిధిగా హాజరై అన్నదానం ప్రారంభించి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ మాట్లాడుతూ నవరాత్రుల్లో ప్రతిరోజు వివిధ విశేషాలంకరణ లో ఉన్న అమ్మవారిని పూజిస్తే కోరినకోర్కెలు తీరుతాయాని అన్నారు.నవరాత్రుల్లో ప్రతి రోజు ఆలయం వద్ద అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పుట్టి నరసింహ,ప్రేమ్ ముదిరాజ్,శ్రీకాంత్, రామరావు,నరేందర్ తదితరులు పాల్గొన్నారు..

# నెహ్రూ యువజన కేంద్రం ఆధ్వర్యంలో క్రీడల పోటీలకు ఆహ్వానం

- జిల్లా యువజన అధికారి వెంకట్ రాంబాబు..

వీణవంక, సెప్టెంబర్ 23( తెలంగాణ పత్రిక)



భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర మై భారత్ ఆధ్వర్యంలో, ఈ నెల 26,27 తేదీలలో వీణవంక మండలం చల్లూరు గ్రామం లో బ్లాక్ లెవల్ హుజురాబాద్ నియోజక వర్గనికి చెందిన యువ క్రీడాకారులకు, క్రీడా పోటీలు నిర్వహించు న్నట్లు జిల్లా యువజన అధికారి వెంకట్ రాంబాబు,టోర్నీ నిర్వాహకులు యువ చైతన్య యూత్ క్లబ్ అధ్యక్షులు కర్రె నాని ఒక ప్రకటనలో తెలిపారు.బాలుర కు వాలీబాల్, కబడ్డీ, 400 మీటర్లు రన్నింగ్, షాట్ పుట్ ,షెటిల్ బ్యాట్మెంటన్, చెస్ పోటీలను నిర్వహిస్తున్నారు. వివరాలకు కర్రెనాని9989139012,దూలం సురేష్ 9502365465 సంప్రదించగలరు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా కీలక అంశాల పై సీఎం రేవంత్‌తో చర్చ

-మొదటిపేజీ తరువాయి

వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కీలక అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం గురించి ముఖ్యమంత్రితో విస్తృతంగా చర్చించినట్టు సమాచారం..

## శ్రీరాజరాజేశ్వరి దేవిగా ముమ్మదేవి అమ్మవారు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్23



దసరా నవరాత్రి ఉత్సవాల్లో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్న సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన రాయికోడ్‌లోని ముమ్మదేవి అమ్మవారు మంగళవారం రెండవ అవతారంగా శ్రీరాజరాజేశ్వరి దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు, ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## సిద్దిక్ నగర్‌లో నవరాత్రుల ఘనోత్సవం



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం సిద్దిక్ నగర్ గ్రామంలో నవరాత్రుల ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామమంతా పండుగ వాతావరణంలో అలరారుతుండగా, భక్తుల జయజయధ్వానాలతో అమ్మవారి ఆశీస్సులు కోరుకున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం వాస్తవ్యులు నలబోలు జనార్దన్ రెడ్డి, వారి ధర్మపత్ని సూర్యకళ, కుమారుడు నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, ధర్మపత్ని సౌమ్య అమ్మవారి విగ్రహాన్ని దాతలుగా సమర్పించడం విశేషంగా మారింది. ఈ దాతృత్వం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. గ్రామమంతా "జై దుర్గా జై జై దుర్గ" నినాదాలతో మారుమ్రోగింది. చిన్న పిల్లల నుండి పెద్దల వరకు అందరూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు సంప్రదాయ దుస్తులతో, పూల బతుకమ్మలతో ఆలయ ప్రాంగణం సందడి చేశారు. యువతులు పాటలు, నృత్యాలతో భక్తి తరంగాలను పెంచారు. బజరంగ్‌దళ్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ, "నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐకమత్యానికి ప్రతీకలు. అమ్మవారి విగ్రహ దానం చేసిన నలబోలు కుటుంబం సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి. వారి కుటుంబం పైన అమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం" అన్నారు. ఈ కార్యక్రమం లో నలబోలు జనార్దన్ రెడ్డి, నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, బీరెల్లి జానకి రెడ్డి, శీలం పుల్లారెడ్డి, శీలం వెంకటరెడ్డి బజరంగ్‌దళ్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. గ్రామమంతా ఉత్సవ శోభతో కళకళలాడగా, నవరాత్రులు ఐకమత్యం, సద్వర్తన, భక్తి సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలిచాయి.

## రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు

- వ్యవసాయ అధికారి రచన



ముధోల్,23సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ యాంత్రికరణ (ఎస్ఏంఎఏం) సబ్మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానిషన్ పనిముట్లను మహిళ రైతులు పొందాలని ముధోల్ వ్యవసాయ అధికారి రచన అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలానికి చేతితో, బ్యాటరీతో మందు కొట్టే పంపులు 179, పవర్ స్పేయర్/ పవార్ ఆపరేటెడ్ 30, రోటవేటర్ 18, సీడ్ కం ఫర్టి డ్రిల్ 5,డిస్క్ హారో, కల్టివేట ర్,నాగలి,కేజ్ వీల్స్ రోటో పడిస్క్ హారో, కల్టివేటర్ , కేజ్ వీల్స్ రోటో పడ్లరు 16, పవర్ విడర్ 5, పవర్ టిల్లర్ 2, బ్రష్ కట్టర్ 3 ఉన్నాయన్నారు. చిన్న సన్న కారు మహిళ రైతులకు 50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకి 40 శాతం సబ్సిడీపై(ట్రాక్టర్ సంబంధించిన పనిముట్లు) రాయితీతో అందజేయడం జరుగుతుందన్నారు. మహిళ రైతులపై భూమి ఉండాలన్నారు. పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సితో దరఖాస్తులను చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని మహిళ రైతులు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాల తయారీ ముఠా అరెస్టు రిమాండ్‌కు తరలింపు ఎస్సై కూసుమంచి

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

కూసుమంచి మండలం జక్కేపల్లి గ్రామానికి చెందిన కొంతమంది రైతుకు పట్టాదారు పాస్ బుక్స్ ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ తయరు చేసి ఇచ్చారని జక్కేపల్లి గ్రామానికి చెందిన కళ్ళెం అంజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు కూసుమంచి ఎస్సై నాగరాజు తెలిపారు. మంగళ వారం తెల్లవారుజామున గంగాబండ తండ ఫ్లై ఓవర్ దగ్గర నకిలీ పాస్ పుస్తకాల తయారీ చేస్తున్న ఐదుగురు ముఠా సభ్యులను కూసుమంచి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.



నిందుతుల నుండి రెండు కార్లు,10 నకిలీ పట్టాదారు పాస్ బుక్స్ స్వాదినం చేసుకునట్లు తెలిపారు. నిందితుల వివరాలు 1. కొత్త జీవన్ రెడ్డి, 53 సం.లు, జక్కేపల్లి గ్రామము కూసుమంచి మండలం. 2 .కొండూరి కార్తీక్ 36సం, గార్ల బయ్యారం, మహబూబాద్ జిల్లా ప్రస్తుతం సాయిగణేష్ నగర్, ఖమ్మం 3.పారిపత్తి సాయి కుశాల్, :28 సం.ల, టిచర్స్ కాలనీ, పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 4, జక్కపల్లి వరప్రసాద్ 39 సం. ఇందిరా నగర్ కాలనీ, లక్ష్మీదేవిపల్లి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా 5.నందమూరి లక్ష్మన్ రావు:43 సం. బొక్కలగడ్డ, మంచికంటి నగర్, ఖమ్మం, ప్రస్తుతం మసీద్ ఏరియా, AK ప్రింటింగ్స్, సారాపాక, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, స్వాదిన పరచుకున్న సొత్తు వివరములు1. TS 28 K 8811 మహింద్రా థార్ కారు 2. TG 28 3779 గల ఎర్టిగా కారు 3. తయారు చేసిన దొంగ పట్టాదారు పాస్ బుక్స్-10.

# వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట,సెప్టెంబర్ 23,తెలంగాణ పత్రిక:





ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజా సంక్షేమం దిశగా చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఆసుపత్రి లోని వార్డులు, ల్యాబ్, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరమైన వైద్యులు, ఇబ్బందిని నియమించి మందులను అందుబాటులో ఉంచి ప్రజల సంక్షేమం కొరకు తగు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ క్రమంలో వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిధిలో కొనసాగుతున్న క్యాంటీన్, మార్చురీ గదుల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల లు కొనసాగుతున్న పనులను పరిశీలించారు. దసరా సెలవులు ముగిసి పాఠశాల ప్రారంభం లోపు పనులు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్ తో కలిసి అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకుల ద్వారా నిరంతరం త్రాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నివాస ప్రాంతాలలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా పాటించ వలసిన జాగ్రత్తల పై ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి మాల మహానాడు విస్తృత సమావేశానికి హాజరుతున్న

- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి
- ఖమ్మం పర్యటనను విజయవంతం చేయండి
- మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నేడు ఖమ్మం నగరంలో జరిగే మాల మహానాడు విస్తృత సమావేశానికి హాజరవుతున్నమాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి పర్యటనను విజయ వంతం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి తెలిపారు ఖమ్మం నగరం ఆర్టీవో ఆఫీస్ ఎదురుగా ఉన్న కార్యాలయంలో ఉదయం 10:30 జరుగుతుందని తెలిపారు. రోస్టర్ విధానంతో జరిగిన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా, మాలలు తీవ్రంగా నష్టపోయారు సుప్రీంకోర్టు సూచనలు పట్టించుకోకుండా వన్ మెన్ కమిషన్ రిపోర్టు ప్రతి పక్షాలకు ఇవ్వకుండా ఏకసభ్య కమిషన్ నిర్ణయాన్ని తీసుకొని చట్టసభలలో బిల్లు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ,బిల్లుకు మద్దతు ఇచ్చిన ప్రతిపక్ష పార్టీలను మాల మహానాడు తీవ్రంగా విమర్శిస్తుంది .ఇట్టి విషయంపై మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి,రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తూ ,మాలలను ఏకం చేసి మాలలపై జరుగుతున్నటు వంటి కుట్రను తిప్పి కొట్టాలని మలిదశ ఉద్యమానికి సిద్ధం కావాలని, లేని పక్షంలో రిజర్వేషన్లు తొలగించే కుట్ర దేశవ్యాప్తంగా జరుగుతుంది కనుక మాలలు మేధావులు, కవులు, కళాకారులు, ఉద్యోగస్తులు, రైతులు , ప్రైవేటు ఉద్యోగులు ,మహిళలు విద్యార్థులు చైతన్యవంతులై మాలల పై జరుగుతున్న కుట్రను తిప్పికొట్టేందుకు, ఖమ్మం జిల్లా లో మాలలకు జరిగిన



అన్యాయంపై సమావేశానికి విచ్చేస్తున్నారు ఈ విస్తృత సమావేశానికి జిల్లాలోని మాలలు అందరూ విచ్చేసి ఈ సమావేశాన్ని జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

# ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా దొంకేన రవి నియామకం

పెద్దపల్లి,నియోజకవర్గం సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

ప్రముఖ ప్రజా ఉద్యమకారుడు,సీనియర్ న్యాయవాది అయిన దొంకేన రవిని ప్రభుత్వం ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమించింది. ఈ పదవిని స్వీకరించిన సందర్భంగా దొంకేన రవి తన గత పోరాటాలను,భవిష్యత్ లక్ష్యాలను వెల్లడించారు. తన విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలపై పోరాటాలు చేశానని తెలిపారు. డీఎన్ఆర్ లా కాలేజీ,భీమవరం ఆంధ్ర యూనివర్సిటీల్లో చదువుతున్నప్పుడు ర్యాగింగ్ కు వ్యతిరేకంగా అనేక ఉద్యమాలు నడిపినట్లు గుర్తు చేసుకున్నారు. గిరిజన ప్రాంతాలైన పాడేరు, రంపచోడవరం సందర్శించి,అక్కడి ప్రజల మధ్య ఐక్యత కోసం కృషి చేశామన్నారు.తెలంగాణ ఉద్యమం లో కూడా చురుకైన పాత్ర పోషించి ,తెలంగాణ విద్యావంతుల వేదిక,తెలంగాణ జేఏసీలలో కీలక సభ్యుడిగా పనిచేసి ఉద్యమానికి తన వంతు సహకారం అందించానని



వివరించారు. పెద్దపల్లిలో న్యాయవాదిగా పనిచేస్తున్న కాలంలో ఇటుక బట్టీ కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ,పోరాటం కొనసాగించినట్లు తెలిపారు. ఈ ప్రజా సేవలను గుర్తించి ప్రభుత్వం తనకు ఈ కీలక పదవిని అప్పగించిందని ఆయన పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు,రాష్ట్ర మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్,ఎంపీ గడ్డం వంశీ,కోదండరాం,ఎమ్మెల్సీ విజయశాంతి,మాజీ జెడ్పీటీసీ సారయ్య గౌడ్‌తో పాటు జిల్లాలోని కాంగ్రెస్ నాయకులకు,కార్యకర్తలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమాజానికి మరింత సేవ చేస్తూ,ప్రజలకు న్యాయం అందించడమే తన ప్రధాన లక్ష్యమని దొంకేన రవి పేర్కొన్నారు. తన అనుభవాన్ని,న్యాయ పరిజ్ఞానాన్ని ఉపయోగించి సామాన్యులకు సైతం న్యాయం అందేలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# రైతులకు రాయితీ పై వ్యవసాయ పనిముట్లు వ్యవసాయ అధికారి రచన

ముధోల్,23సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా రాయితీపై అందజేస్తున్న వ్యవసాయ యాంత్రికరణ (ఎస్ఏంఎఏం) సబ్మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకానిషన్ పనిముట్లను మహిళ రైతులు పొందాలని ముధోల్ వ్యవసాయ అధికారి రచన అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మండలానికి చేతితో, బ్యాటరీతో మందు కొట్టే పంపులు 179, పవర్ స్పేయర్/పవార్ ఆపరేటెడ్ 30, రోటవేటర్ 18, సీడ్ కం ఫర్టి డ్రిల్ 5,డిస్క్ హారో, కల్టివేట ర్,నాగలి,కేజ్ వీల్స్ రోటో పడిస్క్ హారో, కల్టివేటర్ , కేజ్ వీల్స్ రోటో పడ్లరు 16, పవర్ విడర్ 5, పవర్ టిల్లర్ 2, బ్రష్ కట్టర్ 3 ఉన్నాయన్నారు. చిన్న సన్న కారు మహిళ రైతులకు 50శాతం సబ్సిడీ, పెద్ద రైతులకి 40 శాతం సబ్సిడీపై(ట్రాక్టర్ సంబంధించిన పనిముట్లు) రాయితీతో అందజేయడం జరుగుతుందన్నారు. మహిళ రైతులపై భూమి ఉండాలన్నారు. పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్ సితో దరఖాస్తులను చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని మహిళ రైతులు మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# ప్రజలను, పార్టీలను మోసగించడంలో అరికెపూడి గాంధీ ఘనుడు

**-గాంధీ అని మహాత్ముడి పేరు పెట్టుకొని.. చేసేది ఆక్రమణలా..?**
**-భూ ఆక్రమణలపై కాంగ్రెస్ సర్కార్ వెనకడుగు వెనుక మతలబేంటీ..?**
**-ప్రభుత్వ భూమి ఆక్రమించారని వస్తున్న ఆరోపణలపై వెంటనే క్షమాపణ చెప్పి నిజం ఒప్పుకోవాలి**
**-పేదోడిపైనే హైడ్రా ప్రతాపం.. తిమింగళాల జోలికి వెళ్లని అధికారులు..**
**-ఎమ్మెల్యే ఆక్రమించిన భూములను స్వాధీనం చేసుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం..**
**-పార్టీ మారిన ఎమ్మెల్యేకు త్వరలోనే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు..**
**-పేదోడికి పదేళ్ల కేసీఆర్ పాలనలో శ్రీరామ రక్షగా కేటీఆర్ అండగా నిలిచారు..**
**-భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయలో ధ్వజం..**

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, సెప్టెంబర్ 23,( తెలంగాణ పత్రిక)




కాంగ్రెస్ ప్రభుత్వం, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై భారాస సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. భూ ఆక్రమణలపై వస్తున్నఆరోపణలు నిజమేననేలా అరికెపూడి గాంధీ వ్యవహరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సైతం దొంగలకు సహకరిస్తూ, పేదలకు కూడు, గూడు లేకుండా చేస్తుందన్నారు. గాజులరామారంలోని భూ ఆక్రమణలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంలో వెనకాడటం వెనుక మతలభేంటీ..? అని ప్రశ్నించారు. పేదలు కట్టుకున్న ఇండ్లను కూల్చిన హైడ్రా, ఆ భూమి పక్కనే శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆక్రమించినట్లుగా వస్తున్న సర్వే నెంబర్ 307ని భూములపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీ అని మహాత్ముడి పేరు పెట్టుకొని.. చేసేది అక్రమాలు, ఆక్రమణలా..? అని ప్రశ్నించారు. ప్రజలు గెలిపిస్తే పార్టీ మారి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అక్రమాస్తులను కాపాడుకునేందుకు పార్టీ మారారా..? అని ప్రజలు చర్చించుకుటున్నారని వెల్లడించారు. ప్రజలను, పార్టీలను మోసగించడంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఘనుడిగా కీర్తించబడుతున్నారని స్పష్టం చేశారు. ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై ఉందన్నారు. పేదల తరుపున ఎప్పుడూ అండగా ఉంటూ వస్తున్నది కేవలం భారాస మాత్రమేనన్నారు. కేసీఆర్ పాలనలో ఏ ఒక్క పేదవారికి అన్యాయం జరగకుండా కేసీఆర్ శ్రీరామ రక్షగా నిలిచారని గుర్తు చేశారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ నాయకత్వంలో త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తున్న అన్యాయాలపై, అక్రమాలపై పోరాటం సాగిస్తామని రవీందర్ యాదవ్ స్పష్టం చేశారు..

# భార్యాభర్తల అనుబంధం అమృత వాక్యాలు మీకోసం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం సెప్టెంబర్ 23:

నీకెంత అదృష్టం కలసి వచ్చినా నువ్వెంత కష్టం చేసే వాడివే అయినా నీ భార్య సహకారం లేనిదే నువ్వే రంగంలోనూ రాణించలేవు. తన భర్త ఆదాయం, ఖర్చులను గమనిస్తూ తనకు సంబంధించిన ఖర్చులను తగ్గించుకునే భార్య నిజంగా ఓ వరమే. అర్థం చేసుకునే భార్య దొరికితే అడుక్కుతినేవాడు కూడా హాయిగా జీవిస్తాడు. అహంకారి భార్య దొరికితే అంబానీ అయినా సన్యాసంలో కలవాల్సిందే. ప్రతి భర్త తన భార్యను మరో తల్లి రూపంగా భావిస్తే ప్రతి భార్య తన భర్తను.. మొదటి బిడ్డగా పరిగణిస్తుంది. ఇదే మధురమైన బంధం ఇప్పటికీ ఎప్పటికీ భార్యకు సేవ చేయడం అంటే బానిసగా బ్రతుకుతున్నామని కాదు అర్థం బంధాన్ని గౌరవిస్తున్నామని అర్థం. సంసారం అంటే కలసి ఉండడమే కాదు. కష్టాలే వచ్చినా కన్నీరే ఏరులై పారినా ఒకరిని ఒకరు అర్థం చేసుకోని కడవరకూ తోడూ వీడకుండా ఉండడం. ఒక మంచి భర్త భార్య కన్నీరు తుడుస్తాడు ఏమో కానీ అర్థం చేసుకునే భర్త ఆ కన్నీటికి కారణాలు తెలుసుకుని మళ్లీ తన భార్య కళ్లలో కన్నీరు రాకుండా చూసుకుంటాడు. భార్యాభర్తల సంబంధం శాశ్వతం. కొంతమంది మధ్యలో వస్తారు. మధ్యలోనే పోతారు. భార్యకి భర్త శాశ్వతం. భర్తకు భార్య శాశ్వతం. ఇంటి వ్యవహారాలు చక్కగా నిర్వహించగలిగే ప్రతి గృహిణీ. గొప్ప విద్యావంతురాలి కిందే లెక్క...! అమ్మ లేకుంటే మనకు జన్మ లేదు. భార్య లేకుంటే ఆ జన్మకు అర్థం లేదు. మోజు తీరగానే మూలనేసేది కాదు మూడుముళ్ల బంధం ముసలితనంలో కూడా మనసెరిగి ఉండేది మాంగల్య బంధం బంధాలు శాశ్వతంగా తెగిపోకుండా ఉండాలి అంటే ఎదుటివారు తప్పు చేస్తే క్షమించాలి. మనం తప్పు చేస్తే క్షమించమని అడగాలి. మూరు?రాలైన మహిళ తన భర్తను బానిసను చేసి ఆ బానిసకు యజమానిగా ఉంటుంది. కానీ, తెలివైన మహిళ తన భర్తను రాజును చేసి ఆ రాజుకు తను రాణిగా ఉంటుంది. కుటుంబంలో ఎన్ని కీచులాటలున్నా... సమాజంలో భర్త పరువు నిలబెట్టాల్సిన బాధ్యత భార్యది. భార్యను చులకనగా చూడకుండా గౌరవించవలసిన ధర్మం



భర్తది. నీ సంతోషం నేను కాకపోయినా నా చిరునవ్వు మాత్రం నువ్వే. నీ ఆలోచన నేను కాకపోయినా నా ప్రతిఙ్ఞాపకం నువ్వే. ప్రేమ అనేది చాలా విలువైనది. దాన్ని 'వివాహం' అనే అద్దాల బీరువాలో పెట్టుకుంటేనే అది రాణిస్తుంది. సృష్టి తీర్చిదిద్దిన అతి గొప్ప కళాఖండం - కుటుంబం. గొడవ పడకుండా ఉండే బంధం కన్నా ఎంత గొడవ పడినా విడిపోకుండా ఉండే బంధం దొరకడం ఒక గొప్ప వరం. పెళ్లి అనేది అందమైన పూలవనం లాంటిది. ఆ వనంలో మనం నాటే చెట్లు అందమైన పువ్వులనిస్తాయి. వివాహ వార్షికోత్సవం అంటే ప్రేమ, విశ్వాసం, భాగస్వామ్యం, సహనం, ఓర్పుల సంగమాన్ని పండుగ చేసుకోవడమే. నేలకు జారిన తారకలై ముత్యాల తలంబ్రాలు ఇద్దరి తలపును ముద్దగ తడిపెను తుంటరి జలకాలు!!
సప్తపది ఏడు అడుగులు మొదటి అడుగు - అన్న వృద్ధికి రెండవ అడుగు - బలవృద్ధికి మూడవ అడుగు - ధన వృద్ధికి నాల్గవ అడుగు - సుఖవృద్ధికి ఐదవ అడుగు - ప్రజాపాలనకి ఆరవ అడుగు - దాంపత్య జీవితానికి ఏడవ అడుగు - సంతాన సమృద్ధికి కోరుకున్న ఇంతి నేడు నీ సతి నేడు పట్టుకున్న ఆమె చేయి విడవకు ఎన్నటికీ. వివాహాన్ని సుఖమయం చేసుకోవడానికి మీరెంత పొందికగా ఉన్నారనేది కాదు. పొందిక లేని విషయాలను మీరెలా సర్దుకుంటున్నారనేది ముఖ్యం. కలిమి లేములతో... కలసిన మనసులతో... కలివిడిగా



మసలుకో... కలకాలం సుఖసంతోషాలు పంచుకో... బంధం అన్నది అందమైన పుస్తకం లాంటిది. పొరపాటు అనేది అందులో ఒక పేజీ మాత్రమే. ఆ ఒక్క పొరపాటు జరిగితే సవరించాలి కానీ... మొత్తం పుస్తకాన్ని చించివేయకూడదు. మగవాడు గాలి పటం (అందని ఎత్తులకు ఎదగడం తెలుసు, కానీ తనను తాను నియంత్రించుకోవడం తెలీదు) ఆడది దారం, అతడికి ఆధారం (ఆమెకు వెన్నంటి ప్రోత్సహించడం తెలుసు, కానీ ప్రతిభను పదిమందికి ప్రదర్శించడం తెలీదు) విడివిడిగా దేనికీ విలువ లేదు ఒకటైతే ఇద్దరికీ తిరుగులేదు. భర్తకి భార్య బలం కావాలి బలహీనత కాకూడదు భార్యకి భర్త భరోసా కావాలి భారం కాకూడదు భార్యా భర్తల బంధం అన్యోన్యం కావాలి అయోమయం కాకూడదు. మనసులోని ప్రేమని, బాధని కళ్లలో చూసి చెప్పకుండానే గుర్తించగలిగిన వ్యక్తి భాగస్వామిగా దొరికితే అంతకుమించిన అదృష్టం మరొకటి ఉండదు. అందాన్ని చూసి పెళ్లి చేసుకోవడం అంటే ఇంటికి వేసిన రంగులు చూసి ఇల్లు కొనుక్కోవడమే. పెళ్లి అంటే ఈడూ-జోడూ, తోడూ-నీడా, కష్టం- సుఖం గురించి కాదు. ఇద్దరూ ఐక్యమైపోయి తమని ఉద్ధరించుకొనే ఒక మంచి అవకాశం. ప్రతీ అమ్మాయికి చదువుకున్న భర్త రావడం సహజం. కానీ తన మనసు చదివిన భర్త రావడం అదృష్టం. సేకరణ ఎస్.ప్రభాకర్ రిటైర్డ్ ఎంఈఓ

# అఖిలపక్షం నాయకులు అసత్య ప్రచారాలు చేయడం సరికాదు

**-మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్.**

కోటగిరి తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23.

కోటగిరి మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అఖిలపక్షం నాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు మద్దతుగా నిరాసన కార్యక్రమం చేపట్టడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన లేకుండా మాట్లాడడం ఇతర పార్టీల నాయకులపై బురద చాల్లే కార్యక్రమాలు చేస్తూ చిల్లర మాటలు మాట్లాడుతూ టీవీలలో పేపర్లలో రావాలని తపన ఉన్న నాయకులు పేద కుటుంబాలకు వారి సమస్యలను పరిష్కరించే దిశగా వారిని ఆదుకునే విధంగా ఉండలే తప్ప నాయకులపై బురద చాల్లే పనులు చేయరాదన్నారు. పార్టీలకతీతంగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లను



మంజూరు చేసిన ఘనత పోచారం శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందని అన్నారు.ఆయన నియోజకవర్గంలోని పేద కుటుంబాల అభివృద్ధి ధ్యేయంగా ప్రతి ఒక్కరికి ఇల్లు ఉండే సంకల్పంతో ఉండాలని మండల కేంద్రంలో 420 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేశారని గుర్తు చేశారు.విడతల వారీగా లబ్ధిదారులకు బిల్లులు పంపిణీ చేశాము కానీ,ఎవరి వద్ద ఏ ఒక్క రూపాయి కూడా ఆశించకుండా లబ్ధిదారులకు సహాయ సహకారాలు అందించామన్నారు. విడుదలవారీగా కట్టిన విధంగా లబ్ధిదారులకు బిల్లులను పంపిణీ చేశామని అన్నారు. ప్రభుత్వ మారడంతో బిల్లులు ఇప్పించడంలో జాప్యం జరిగిన మాట వాస్తవమే అని అన్నారు. లబ్ధిదారుల డబ్బులను ఏ నాయకుల వద్ద అధికారుల వద్ద లేవన్నారు. ఫైనల్ బిల్లు ఉన్నవారికి రికార్డు చేసి వారి ఇంటికెళ్లి అధికారుల చేత నాయకులు అందరం కలిసి లబ్ధిదారులకు బిల్లులు అందజేస్తామని అన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి క్రమశిక్షణకు మరు పేరు అని అన్నారు. ఆయన అడుగుజాడలో ఎల్లప్పుడూ ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనులు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దు శ్రీధర్ హావగిర్ రావు పటేల్ దయానంద్ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి ఏర్పాట్లు

**-వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, ఎస్పి**

మల్లాపూర్ సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

మంగళవారం హైదరాబాద్ సెక్రటరియేట్ నుండి సంజయ్ కుమార్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పరిశ్రమలు, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, రఘునందన్ రావు ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవసాయ శాఖ, సి.హెచ్ నర్సిరెడ్డి డైరెక్టర్ ఆఫ్ షుగర్ లతో కలిసి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభిచడానికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఎస్పి అశోక్ కుమార్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దశాబ్ద కాలం నుండి మెట్టుపెల్లి ప్రాంతంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ మూతపడగా ప్రభుత్వం పునః ప్రారంభించుటకు తగిన చర్యలు ఏర్పాటు చేయాలని స్థానిక రైతులతో ఈ నెల 26న ప్రత్యక్షంగా సమావేశం నిర్వహించడానికి పరిశ్రమలు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తారని అందుకు తగిన ఏర్పాట్లు చేయవల్సిందిగా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు చెరుకు రైతుల సమస్యలు, ఫ్యాక్టరీ ప్రారంభించుట గురించి రైతుల అభిప్రాయాలను ఉన్నతాధికారులు సేకరిస్తారని తెలిపారు. చెరుకు సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తూ మరియు ఫ్యాక్టరీ పునరుద్దరణకు కావాల్సిన ఏర్పాట్లను ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తారని సమీక్ష సమావేశంలో తెలిపారు. ఉన్నతాధికారుల పర్యటన నేపథ్యంలో రైతులు సంయమనం తో వారి సమస్యలను అధికారులకు తెలపాలని, అవాంఛనీయా సంఘటనలు జరుగకుండా భద్రత పటిష్టం చేయాలని జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ యాదగిరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, మెట్టుపెల్లి ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, మెట్టుపెల్లి డిఎస్పి రాములు, అసిస్టెంట్ చెరుకు కమిషనర్ వెంకటరవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వెల్దుర్తి మండల వ్యాప్తంగా 139 రకాల పనిముట్లపై రైతులకు ప్రభుత్వం సబ్సిడీ

**-వ్యవసాయ పనిముట్ల కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలి**
**-వెల్దుర్తి మండలం వ్యవసాయ అధికారి ఝాన్సీ**

వెల్దుర్తిమండలప్రతిని సెప్టెంబర్,23(తెలంగాణ పత్రిక):



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల వ్యాప్తంగా సబ్సిడీ వ్యవసాయ పనిముట్ల కోసం రైతులు దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ సూచించారు. ఎఫ్ఎం, ఎస్ ఎం ఏ ఎం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టి, బిసి రైతులకు 50% సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు పంపిణీ చేస్తున్నామని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొత్తం 139 రకాల పనిముట్లపై రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్న నేపథ్యంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ సూచించారు.

## గుంతను పూడ్చిన దుర్గ భవాని స్వాములు



మల్లాపూర్ సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండల కేంద్రం నుంచి మెట్ పల్లి వెళ్లే ప్రధాన రహదారి సిరిపురం గ్రామం వద్ద పెద్ద గుంత ఏర్పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇది గమనించిన మండలంలోని సిరిపూర్ దుర్గ భవాని స్వాములు మంగళవారం శ్రమదానం చేశారు. రోడ్డుపై ఉన్న గుంతలను సిమెంట్, కంకర కలిపి పూడ్చివేశారు శ్రమదానం చేసి సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చిన భవాని స్వాములను ప్రయాణికులు, గ్రామస్తులు, పలువురు అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)

వెల్దండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రేవెల్లి రాజు తండ్రి రేవల్లి సత్తయ్య అనారోగ్యంతో హైదరాబాదులోని నీలాద్రి బియన్ రెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రేవెల్లి సత్తయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, పురుషోత్తం చారి, తదితరులు ఉన్నారు.

## జర్నలిస్టుపై బిఆర్ఎస్ నాయకుడు దాడి

హుజురాబాద్ సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)



జమ్మికుంట లో ఒక ఘటనలో, జర్నలిస్ట్ పై బిఆర్ఎస్ నాయకుడు పోలునేని సత్యనారాయణ అనే వ్యక్తి దాడి చేసి బెదిరించినట్టు తెలిపారు , అంబులెన్సుకు అడ్డంగా ఉన్న వాహానాలను వీడియో విజువల్స్ తీస్తున్న సందర్భంలో ఇ ఘటన చోటుచేసుకుంది అక్కడి వాహనాల ముందు నిలబడి వీడియో తీస్తుండగా సత్యనారాయణ వచ్చి నా ఫోన్‌ను గుంజుకొని, చంపేస్తా" అని బెదిరించినట్టు కుమార్ తెలిపారు.సంఘటనలు, అక్కడి ఇతర ప్రజల ప్రతిక్రియలు సహా గుర్తించదగ్గ అంశాలు ఉన్నట్లు తెలుస్తోంది. న్యూస్ ఛానెల్ సిబ్బంది ఈ సంఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ నాయకుల లేక రౌడీలా అనేది అర్థం కానీ పరిస్థితి ఉంది.. మీడియా పై దాడి చేస్తే ఊరుకునేది లేదు అని ఈ సందర్భంగా తెలిపారు.

## మేడారం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినా

–పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ జిల్లా సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం జాతర అభివృద్ధి, ఆలయ విస్తరణ, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించే దిశగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేడారం పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు, ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ కు సంబంధించిన ఒక వ్యక్తితో ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడొద్దని పటంలో టం టమ్ చేయించారు

తెలంగాణ పత్రిక బోధన్ సెప్టెంబర్. 23



పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు బోధన్ పట్టణంలోని ప్రతి వార్డులో బోధన్ టౌన్ మొత్తంలో ప్రతి ఒక్క వ్యాపారి ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు అమ్మకూడదని మరియు ప్రజలు కూడా వాటిని వాడకూడదని తెలియజేశారు అయినప్పటికీ ఈ విషయం దృష్టిలో పెట్టుకొని ప్రతి వ్యాపారి ప్లాస్టిక్ ఒకవేళ వాడితే వారిపై కఠినమైన చర్య తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కృష్ణ జాదవ్ బాల్జీ అనే వ్యక్తితో మైకులు చెప్పించారు ఎటు ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి ఒక్కరు పాటించాలి పాటించని యెడల వారి పైన కఠినమైన చర్య తీసుకోబడును.

## దుర్గామాతను దర్శించుకున్న ఎంపీ ఈటెల

–అమ్మవారి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి...



హుజురాబాద్ సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు మాజీ మంత్రి బిజెపి నేత ఈటెల రాజేందర్ మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో ఏర్పాటు చేసిన దుర్గ మాత మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అందులో భాగంగా 29వ వార్డు లో కౌండిన్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపంలో ఈటెల రాజేందర్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ యువత భక్తి మార్గంలో ప్రయాణించడం శుభసూచకమని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కౌండిన్య యూత్ సభ్యులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో కౌండిన్య యూత్ సభ్యులతోపాటు జమ్మికుంట మాజీ జడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ వార్డు అధ్యక్షుడ గట్టు రాకేష్,గండికోట సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బాలవికాస సంస్థ సేవలు అభినందనీయం

–ఘనంగా అనాధ పిల్లల జన్మదిన వేడుకలు...
–ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే ఈ స్థాయిలో ఉన్నాను..
–హుజురాబాద్ నియోజకవర్గం నాకు పుట్టినిల్లుతో సమానం.
–మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్

హుజురాబాద్ సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)






హుజురాబాద్ నా పుట్టినిల్లుతో సమానమని నిరుపేదలకు అండగా బాల వికాస సేవలు చేస్తున్న సేవలు అభినందనీయమని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు.ఈటల రాకతో జనసంద్రంగా మారిన మార్కెట్ హుజురాబాద్ నియోజకవర్గం తనకు పుట్టినిల్లుతో సమానమని ఇక్కడికి వస్తే ప్రజల అభిమానము ఆదరణ కుటుంబ సభ్యుల వలే ఉంటుందని మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్లో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అనాధ పిల్లల పుట్టినరోజు వేడుకల్లో ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జమ్మికుంట పట్టణానికి వచ్చిన ఈటల రాజేందర్ కు కార్యకర్తలు మహిళలు బతుకమ్మ లతో ఘన స్వాగతం పలకగా జనసంద్రంగా వ్యవసాయ మార్కెట్ మారింది. అనంతరం ఈటల రాజేందర్ మాట్లాడుతూ పేదవారికి అండగా ఉండాలని బాల వికాస చేస్తున్న కృషి అభినందనీయమని వెల్లడించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రారంభమైందని ఈ సందర్భంగా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. సాంప్రదాయాలలో ఎక్కువగా పూజించేది అమ్మవారు నేనని అన్ని పండుగల్లో కొలిచేది మహిళలేనని పేర్కొన్నారు. స్త్రీలు పట్టించుకున్న ఇల్లు గొప్పగా ఉంటుందని, స్త్రీ గొప్పతనం వెలకట్టలేదని వారికి తొక్కుడు బండకు ఉన్నంత ఓపిక ఉంటుందని పేర్కొన్నారు. ధర్మం న్యాయం శాశ్వతంగా ఉంటుందని మంచి చెడును తర్కించే సత్తా ప్రజలకు ఉందని నమ్మే వ్యక్తిని నేను అని, నిరంతరం ప్రజల మధ్యనే ఉంటూ ప్రజా సమస్యల కోసం పోరాటం చేస్తున్న విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందే అన్నారు. హైడ్రా ఇల్లు కూలగొడితే వారి బాధకు కార్చిన కన్నీళ్ళకు పరిష్కారం చూపాలని హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ఇచ్చిన స్ఫూర్తితో కొట్లాడుతున్నానని అన్నారు. నిరుపేదల కోసం బాలవికాస సంస్థ ఎలా పనిచేస్తుందో భూమి మీద బ్రతికి ఉన్నంతకాలం పేదల కోసమే పని చేస్తానని వారి అభ్యున్నతికి పాటుపడతానని వెల్లడించారు. భవిష్యత్తు కాలంలో హుజురాబాద్ ప్రజలు తనను ఆదరించి అక్కున చేర్చుకోవాలని ఈటల రాజేందర్ ఎక్కడ ఉన్న తన ధ్యాస మాత్రం హుజరాబాద్ ప్రజల పైనే ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పెబ్బేర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన జిల్లా యూత్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా సెప్టెంబర్ 23:






అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరమయ్య సాయిరెడ్డి ఆధ్వర్యంలో పెబ్బేర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి ప్రారంభించిన వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాకిటి ఆదిత్య మాట్లాడుతూ రాబోవు స్థానిక ఎలక్షన్లో యువత పాల్గొని అభివృద్ధి కొరకై రాజకీయాల్లో యువత ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు యూత్ కాంగ్రెస్ డిస్టిక్ వైస్ ప్రెసిడెంట్ దివాకర్,డిస్టిక్ జనరల్ సెక్రెటరీ శివకుమార్, గాంధీ, మణిదీప్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ కార్యవర్గం, పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ , పెబ్బేర్ మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ అనిల్, సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్, శ్రీరంగాపురం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగాధర్ యాదవ్ శ్రీరంగాపూర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ సోప్పరి రమేష్,గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెబ్బేర్ యూత్ కాంగ్రెస్ సభ్యులు వినోద్, శ్రీరామ్ వరప్రసాద్ నరేష్, పురుషోత్తం, ప్రవీణ్, ఇమ్రాన్,యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణినగర్ వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారమే లక్ష్యం : యుగంధర్ రెడ్డి

కూకట్‌పల్లి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)



బాలానగర్ 120 డివిజన్ పరిధిలోని కళ్యాణినగర్ కాలనీకి వరద నీటి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొన్నారని, జి.హెచ్.ఎం.సి., హైడ్రా అధికార యంత్రాంగం అతిత్వరలో రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభించనున్నారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ్ చౌహాన్, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డితో కలిసి ఇంజనీరింగ్ ఈఈ దామెరగిద్ద గోవర్ధన్ గౌడ్ అధికారులతో కళ్యాణినగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కళ్యాణినగర్ ను అనుకుని ఉన్న జీడిమెట్ల పెద్ద నాలా ప్రవాహాన్ని పరిశీలించారు. స్థానికులు వర్షం వచ్చినప్పుడు వరద నీటితో కాలనీ ముంపునకు గురయ్యే తీరును జోనల్ కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కళ్యాణినగర్ కాలనీ ముంపు సమస్యను గతంలో పరిశీలించారని, ప్రజల సమస్యలను పరిష్కారానికి నడుం బిగించి అప్పుడే జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఫోన్ చేసి చెప్పారని తెలిపారు. నాలాకు మధ్యలో ఒక బ్రిడ్జిని నిర్మించేందుకు ఇంజనీరింగ్ అధికారులతో ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారని గుర్తుచేశారు. బండి రమేష్ ఆదేశాల మేరకే కళ్యాణినగర్ కాలనీలో జోనల్ కమిషనర్ పర్యటించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళ్యాణినగర్ అసోసియేషన్ సభ్యులు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**ఆ రాత్రి కార్పొరేటర్ ఎక్కడికి వెళ్ళారు.!?**

వరుసగా కురుస్తున్న వర్షాలకు కళ్యాణినగర్ వరదల్లో ముంపునకు గురైతే అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన కష్ట సుఖాల్లో ఉండాలనే ఒక మంచి ఉద్దేశంతో ఆ రోజు అర్ధరాత్రి వెళ్ళి నీళ్లలో దిగి ప్రజలకు ధైర్యం చెప్పారని యుగంధర్ రెడ్డి అన్నారు. ఆ రాత్రి కార్పొరేటర్ ఎక్కడకు పోయాడు.? రాత్రి సమయంలో వరద నీటిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, బాధలు పడుతున్న ప్రజల కష్టాలు తెలుసుకోలేని కార్పొరేటర్ ఉండి ఎందుకు ? అని ఆయన నిలదీశారు. ప్రజల కష్టాలు పట్టించుకొని కార్పొరేటర్ ఉండి దండగ.! అన్నారు.

## శ్రీ.శ్రీ శ్రీ దుర్గా దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విగ్రహ దాత అర్వపల్లి నాగేంద్రప్రసాద్ నాగమణి శ్రీ దుర్గ భవాని నవరాత్రి వేడుకలు

(తెలంగాణ పత్రిక )సెప్టెంబర్ 23 :కూసుమంచి







గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గా దుర్గామాత ఉత్సవ గౌడ్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ దేవి శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా నిర్వహిస్తున్న ఉత్సవాలు ఘనంగా ప్రారంభించడం జరిగింది. కూసుమంచి గ్రామంలో విగ్రహ దాత పుణ్య దంపతులు అర్వపల్లి నాగేంద్రప్రసాద్ నాగమణి దంపతులు తొలి రోజు పూజ కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్వపల్లి నాగేంద్రప్రసాద్ నాగమణి దంపతులు మాట్లాడుతూ అత్యంత భక్తీ శ్రద్ధ లతో నిర్వహిస్తున్న కార్యక్రమాలు సజావుగా సాగాలని,ఆ అమ్మ వారి ఆశీస్సులు ఎల్లవేళలా మీ అందరికీ ఉండాలని అమ్మవారిని వేడుకుంటున్నా అని అన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత పుణ్య దంపతులు నాగేంద్రప్రసాద్ నాగమణి, మంద నాగులు మంద రాంబాబు మంద నాగేశ్వరరావు మంద చంద్రశేఖర్ మంద ప్రసాదు అర్వపల్లి సాయి అర్వపల్లి ఉదయ్ గని నరేష్ మల్లేష్ ఉపేందర్ మంద పెద్ద వెంకన్న, మంద చిన్న వెంకన్న తాళ్ల పల్లి ఉపేందర్ మధు మోహన్ రావు జానకి రామ్ సుమన్ నగేష్ వీరస్వామి గౌడ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయకపోవడం సిగ్గుచేటు

-కౌలు రైతులను గుర్తించి పథకాలను వర్తింపచేయాలి

-ఏఐకేఎఫ్ జిల్లా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట సెప్టెంబర్ తెలంగాణ పత్రిక



రైతాంగం గత యాసంగిలో ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటాకు 500 రూపాయల బోనస్ నేటికీ రైతుల ఎకౌంట్లో జమ చేయకపోవడం అన్యాయమని తక్షణమే జమ చేయాలని అలాగే గత ఎన్నికల హామీ ప్రకారం కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలను వర్తింపచేయాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. అఖిలభారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ అధ్యక్షతన వరంగల్ లోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల మంది కౌలు రైతులు వ్యవసాయాన్ని నమ్ముకొని భూమి కౌలుకు తీసుకొని అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి పంటలు తీస్తున్నారని ఈ క్రమంలో పండిన పంట సరైన ధర రాక తెచ్చిన అప్పులు తీరక తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతూ ఆత్మహత్యలు సైతం చేసుకుంటున్నారని అలాంటి వాస్తవ సాగుదారులైన కౌలు రైతులను గుర్తించి ఆదుకుంటామని గత ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నేటికీ అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అలాగే గత రబీ సీజన్లో రైతులు పండించిన సన్న రకం వరి ధాన్యానికి క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తామని రైతుల ఖాతాలో జమ చేస్తామని ఎంతో ఆర్భాటం చేసిన వరి ధాన్యం అమ్మి యాసంగి సీజన్ ముగిసి మూడు నెలలు దాటిన డబ్బులు జమ చేయకపోవడం ఎంతవరకు సమంజసమని అన్నారు. ప్రస్తుతం రైతాంగం సరిపడా యూరియా దొరకక తీవ్ర మనోవేదనకు గురవుతున్న సరైన విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోవడం ఆందోళన కలిగిస్తుంది అన్నారు ఈ క్రమంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని రైతులకు ఇబ్బంది కలిగించే విధానాలకు స్వస్తిపలకాలని డిమాండ్ చేస్తూ ఈనెల 25న కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టాలని పిలుపునిచ్చారు. రాజకీయాల కతీతంగా రైతాంగం కనీస మద్దతు ధరల చట్టం కోసం, రుణ విముక్తి కై ఉద్యమించాలని కోరారు. ఈ సమావేశంలో ఏ ఐ కె ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబా బాబురావు కోశాధికారి సింగతి మల్లికార్జున్ జిల్లా సహాయ కార్యదర్శి గోనే రామచందర్ జిల్లా నాయకులు బుడిమే సురేందర్ పేర బోయిన ఐలోని గాజుల వెంకటయ్య జనార్ధన్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం

– పోచమ్మ గుడి సమీపం, కొడిమ్యాల పట్టణం

కొడిమ్యాల సెప్టెంబర్ 23. తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల పట్టణంలోని పోచమ్మ గుడి సమీపంలో ఉన్న శ్రీ హనుమాన్ దేవాలయంలో దేవి దసరా నవరాత్రి ఉత్సవాలు ఎంతో భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయి. ఉత్సవాల రెండవ రోజు శ్రీ గాయత్రి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.పట్టణం నలుమూలల నుండి వచ్చిన మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ నవరాత్రి ఉత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గత 26 సంవత్సరాలుగా నిరంతరాయంగా నిర్వహిస్తున్నారు.భక్తులు ఉదయం, సాయంత్రం జరిగే కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించవచ్చని నిర్వాహకులు తెలిపారు.ప్రతి రోజు పూజలు – 31 ఏళ్ల సంప్రదాయం ఈ ఆలయంలో గత 31 సంవత్సరాలుగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నిత్యం పూజలు అర్చకులు దెందుకూరి భాస్కర్ నిర్వహిస్తున్నారు.ప్రతి మంగళవారం ఉదయం. సాయంత్రం 7:30 గంటలకు.శ్రీ రామనామ సంకీర్తన.హనుమాన్ దండకం. హనుమాన్ చాలీసా.పారాయణం జరుగుతున్నాయి.ఈ పవిత్ర కార్యక్రమాలు ఆలయ అర్చకులు దెందుకూరి భాస్కర్ నేతృత్వంలో అర్చక సిబ్బంది సహకారంతో జరుగుతున్నాయని ఆలయ కమిటీ తెలియజేసింది. భక్తులందరిని కార్యక్రమాలలో పాల్గొనమని, అమ్మవారి కృపలభించమని కమిటీ విజ్ఞప్తి చేసింది.

# కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)





మందమర్రి బి1 కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 82 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి,షాది ముభారక్ చెక్కులను పంపిణీ చేసిన కార్మిక మైనింగ్ ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి. వివేక్ మాట్లాడుతూగత పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అక్రమ కేసులు,అక్రమ అరెస్ట్ లతో కేసీఆర్ రాచరిక పాలన సాగించిండు. 60 వేల కోట్లు అప్పును 8 లక్షల కోట్ల అప్పుల రాష్ట్రంగా కేసీఆర్ మార్చిండు.8 లక్షల కోట్ల అప్పు కు 5 వేల కోట్ల వడ్డీని కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుంది.కేసీఆర్ తీసుకున్న అనాలోచిత నిర్ణయాలతో తెలంగాణ రాష్ట్ర ఖజానా ఖాళీ అయింది.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది.గత ప్రభుత్వంలో బి ఆర్ఎస్ లీడర్ల కే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాను.9 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి సన్న బియ్యానికి పంపిణీ చేస్తున్నాం.గత పది యేండ్ల లో ఒక్క రేషన్ కార్డు,డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదుకాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 17 లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం.కొత్త గనులు రావాలి..కొత్త గనులపై సీఎం మంచి నిర్ణయం తీసుకున్నారు.బి ఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణి బొగ్గు గనుల ఆక్షన్ లో పాల్గొనకుండా చేసింది దీంతో ఈ ప్రాంత ప్రజలు ఉద్యోగాలు కోల్పోవడం జరిగింది.గతం లో మందమర్రి ప్రాంతంలో రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా ఉండేవి. కానీ నేను వచ్చాక 50 కోట్ల రూపాయల తో అభివృద్ధి పను జరుగుతున్నాయి కమిషన్ల కోసమే గత ప్రభుత్వం పెద్ద పెద్ద కట్టడాలు నిర్మించింది. అమృత్ స్కిం తో మందమర్రి ప్రజల కు శాశ్వత మంచినీటి సౌకర్యం కలుగుతుంది. 42 వేల కోట్ల రూపాయల తో మిషన్ భగీరథ పథకాన్నీ తీసుకు వచ్చి ఒక్క ఇంటికి చుక్క త్రాగు నీరు అందించలేదు. మిషన్ భగీరథ పథకం అట్టర్ ఫ్లాప్ ప్రాజెక్ట్ గత బిఆర్ఎస్ ప్రభుత్వం పథకాల పేరుతో వేల కోట్లు దోచుకుంది. అన్నారు

# సింగరేణి కార్మిక వర్గానికి అర్థిక దోపిడి

మందమర్రి టౌన్ సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)



వాస్తవ లాభాలపై వాటా ఇవ్వకుండా సింగరేణి కార్మికులకు జరిగిన మోసంపై టీబీజీకేస్ ఆధ్వర్యంలో కార్మికులతో పెద్ద ఎత్తున నల్ల బ్యాడ్జీల నిరసన కార్యక్రమ0 కాసిపేట్2 గని మంగళవారం రోజున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కారుకూరి తిరుపతి, మరియు సారంగపాణి, మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలు 6394 కోట్లకు 2360 కోట్లు మాత్రమే ప్రకటించి 4034 కోట్లు పక్కకు పెట్టడం అంటే సింగరేణి కార్మిక వర్గానికి ఆర్థిక దోపిడికి గురి చేయడమేనని ఐదు లక్షలు లాభాల వాటా రావలసిన కార్మికునికి లక్ష 95 వేలకే పరిమితం చేయడం సింగరేణి కార్మిక వర్గం శ్రమను దోచుకోవడమేనని గత సంవత్సరం సింగరేణి అభివృద్ధికి పక్కన పెట్టిన డబ్బులు ఏమయ్యాయో తెలియదు కానీ ఈ సంవత్సరం 34% లాభాలలో చెల్లిస్తామన్నామని చెప్పి 6394 కోట్లలో 2360 కోట్లకే లాభాల వాటా చెల్లింపును పరిమితం చేయడమంటే వాస్తవ లాభాలలో 12.8% మాత్రమే లాభాల వాటా కార్మిక వర్గానికి చెందిందని ఇటువంటి ప్రక్రియ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మాత్రమే మొదలైందని దీనిపై పోరాడాల్సిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు స్పందించకుండా ఆ కార్యక్రమంలో పాల్గొనడం శోచనీయమని గత సంవత్సరం కూడా తెలంగాణ బొగ్గు గాని కార్మిక సంఘం మాత్రమే లాభాల వాటా కోతపై నిరసన ప్రకటించడం జరిగిందని ఇకనైనా సింగరేణి కార్మిక సంఘాలు కార్మిక వర్గానికి జరుగుతున్న నష్టం పై కలిసికట్టుగా స్పందించాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పోషం, శివ, సతీష్, యాదగిరి , వెంకటేష్, రాజేశం, బాలాజీ, భాస్కర్, రాజయ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా పండగ ఏర్పాట్లు

– పనులను పరిశీలించిన దుబ్బాక మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్.

దుబ్బాక, సెప్టెంబర్23(తెలంగాణ పత్రిక):



దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ధర్మాజీపేట ఏడవ వార్డులో చెరువు కట్ట వద్ద బతుకమ్మ పండగ ఏర్పాట్లను మంగళవారం దుబ్బాక మున్సిపల్ కమిషనర్ కె.రమేష్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు వద్ద ఉన్న పిచ్చి మొక్కలను బ్లేడు ట్రాక్టర్ తో శుభ్రం చేయించడంతో, పాటు మట్టిని పోయాలని సిబ్బందికి సూచించారు. పండుగ సందర్భంగా పురపాలికలో బతుకమ్మ పండగ ఏర్పాట్లకు రూ.10 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. దుబ్బాక పట్టణంతో పాటు చెల్లాపూర్, దుంపలపల్లి, మల్లయ్యపల్లి, లచ్చపేట, చేర్వాపూర్, ధర్మాజీపేట వార్డుల్లో బతుకమ్మ మెట్లను, పరిసరాలను శుభ్రం చేయించడం, విద్యుత్ లైట్ల ఏర్పాటు, బతుకమ్మ మెట్లకు రంగులను వేయించనున్నట్లు తెలిపారు. పురపాలికలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు లేకుండా పూర్తిస్థాయిలో బతుకమ్మ సంబరాలకు ఏర్పాట్లను చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురపాలిక మేనేజర్ శ్రీనివాస్, సిబ్బంది బుస ప్రవీణ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే దంపతులకు ఆహ్వానం



కల్లూరు, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

కల్లూరు పట్టణం మెయిన్ రోడ్ లో కల్లూరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు సత్తుపల్లి అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, ఆశ ఫౌండేషన్ చైర్మన్, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, కల్లూరు పట్టణ ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# లక్షెట్టిపేట కోర్టు ఏజిపి సంతోష్ కు ఘన సన్మానం



జన్నారం మండల ప్రతినిధి సెప్టెంబర్23(తెలంగాణ పత్రిక)

మారుమూల గిరిజన తండా నుంచి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియమితులైన బానావత్ సంతోష్ ను ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం, లంబాడ హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జన్నారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లంబాడ హక్కుల పోరాట సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం తరపున న్యాయ సహాయం అందించాలని ఏజిపి సంతోష్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రాజేష్ నాయక్ , బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు అజ్మీర భీమ్లాల్ నాయక్, బాదావత్ ప్రకాష్ నాయక్, తిరుపతి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అంత్యక్రియలకు ఆర్థికసాయం



వరంగల్ జిల్లా సెప్టెంబర్ తెలంగాణ పత్రిక

దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన గీసుకొండ మండలకేంద్రానికి చెందిన మేకల చంద్రయ్య అనే నిరుపేద దివ్యాంగుని అంత్యక్రియల సహాయార్థం గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్లపాటి లక్ష్మీనారాయణ సార్ మానవత్వంతో స్పందించి రూ5000/- ల ఆర్థిక సహాయాన్ని పంపగా, అట్టి నగదును గీసుకొండ సోషల్ సర్వీస్ టీం ప్రతినిధులు కర్ణకంటి రాంమూర్తి, ముల్క సత్యనారాయణ,ఇనుముల ప్రభాకర్ కలిసి మృతుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.

# దివ్యాంగుని తల్లిని ఆదుకోవాలి

– తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిడిజెఏసి) నాయకులు

నంగునూరు, సెప్టెంబరు 23(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలంలోని అప్పలాయ చెరువులో శత శాతం కండరాల క్షీణతతో దివ్యాంగుడు అయిన పెద్దమ్మల రమేశ్ (43) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల సంయుక్త కార్యాచరణ కమిటీ (టిజిడిజెఏసి) నాయకులు బొంగోని శ్రీశైలం గౌడ్, పిడిశెట్టి నారాయణ, పిల్లి అంజయ్య, గంధమల జగన్, యాకూబ్, ఆకారం రాణి తదితరులు మంగళవారం పెద్దమ్మల రమేశ్ తల్లి కనకవ్వను పరామర్శించి బియ్యం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కండరాల క్షీణతతో బాధపడిన దివ్యాంగుడు రమేశ్ తండ్రి కొన్ని సంవత్సరాల కిందట మరణించాడని చెప్పారు. తల్లి కనకవ్వ అన్ని తానై తండ్రి లేని లోటు రాకుండా రమేశ్ ను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిందన్నారు. విధి వక్రించడంతో కండరాల క్షీణతతో బాధపడుతున్న రమేశ్ అనారోగ్యంతో మృతి చెందడంతో తల్లి ఒంటరై పోయిందని తెలిపారు. కనకవ్వను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## దసరా సెలవుల్లో బోధనలు నిర్వహిస్తే కఠిన చర్యలు - NSUI



(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

తెలంగాణ ప్రభుత్వం దసరా ఉత్సవాల సందర్భంలో ఈనెల 21వ తేదీ నుండి అక్టోబర్ 3వ తేదీ వరకు అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ప్రకటించింది. అయితే, కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నియమాలను ఉల్లంఘిస్తూ విద్యార్థులను నిర్బంధించి తరగతులు నిర్వహిస్తున్నాయని సమాచారం అందుతోంది. ఈ విషయం పై NSUI KMM జిల్లా ప్రధాన కార్యదర్శి సైద్ అసిఫ్ అలీ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ సెలవుల సమయంలో బోధనలు నిర్వహించే ఏ ప్రభుత్వ లేదా ప్రైవేట్ పాఠశాలలైనా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వెంటనే కఠిన చర్యలు తీసుకునేలా NSUI విద్యార్థి విభాగం చర్యలు చేపడుతుందని తెలిపారు. అలాగే, KMMజిల్లాలో ఏవైనా పాఠశాలలు లేదా కళాశాలలు అక్రమంగా నడుపుతున్నట్లు తెలిసిన వారు NSUIవిద్యార్థి విభాగాన్ని సంప్రదించగలరు.

## వీధి దీపాల వెలుగులతో వీణవంక వాడవాడనా పండుగ కళా..

-గ్రామ కార్యదర్శికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు..

వీణవంక, సెప్టెంబర్ 23 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండల కేంద్రంలో వీధిదీపాల ఏర్పాటుతో వాడ వాడనా పండుగ కళా సంతరించుకుంది. గ్రామంలో సర్పంచ్ లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతుంటే, గ్రామ కార్యదర్శి యశోద ముందస్తుగా ఆలోచించి, బతుకమ్మ, దసరా పండుగ సమయన, వీధులలో వీధిలైట్లను అమర్చి గ్రామ ప్రజల మన్ననలు పొందారు. రాత్రి సమయంలో వీధిలైట్ల ఏర్పాట్లతో వీణవంక వాడవాడలో వెలుగులు విరజిమ్ముతో పండుగ పూట వీధులన్నీ కళకళలాడుతున్నాయి. పండుగ పూట వీధిలైట్లను ఏర్పాటు చేసినందుకు గ్రామస్తులు,గ్రామ కార్యదర్శికి ప్రత్యేత కృతజ్ఞతలు తెలిపారు.

## సంస్కృతికి ప్రతీక నవరాత్రి గాజుల సంబరాలు



కూకట్‌పల్లి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

పీవీఎన్ఆర్ పార్కులో నవరాత్రి గాజుల సంబరాలను రేఖ రాజు ఆధ్వర్యంలో స్నేహితులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. అమ్మవారిని ఇందిర అలంకరించారు. 9యార్డ్స్ జి.లక్ష్మణ్ వేడుకలకు విచ్చేసిన మహిళలందరికి సారీస్ అందజేశారు, కృషవేణి మహిళలందరికి గాజులు, పసుపు కుంకుమ అందజేశారు. సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా మహిళలందరు ఆటపాటలతో అలరిస్తూ సందడి చేశారు. కార్యక్రమానికి విచ్చేసిన మహిళలంరికీ భోజనాలు అందించారు.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి చొరవతో బునాదిగాని కాలువ గండి పూడ్చివేత.



సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 23.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ వలిగొండ మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో గల బునాది గాని చెరువులోకి వచ్చే కాలువకు ఎర్రబెల్లి సమీపంలోని నార్లకుంట వద్ద గండి పడింది. ఈ విషయాన్ని రైతులు వెంటనే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే కుంభం ఆదేశాలతో వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపిటిసి గాడిపల్లి యాదయ్య ఆధ్వర్యంలో జెసిబిలతో గండి పడిన ప్రాంతాన్ని గత రెండు రోజులుగా నిరంతరం శ్రమించి పూడ్చివేశారు. దీంతో కాల్వ ద్వారా చెరువు ద్వారా సాగునీరు ఉపయోగించుకునే రైతులంతా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అనిల్ కుమార్ జాదవ్

ముధోల్,23సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)





వర్షాలు వరుసగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవస రమైన చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ముధోల్ ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ అనిల్ కుమార్ జాదవ్ అన్నారు. నియోజకవర్గ కేంద్ర మైన ముధోల్ ప్రభుత్వ ఆసుప త్రిలో మంగళవారం రోగుల తాకిడి అధిక సంఖ్యలో ఏర్పడింది. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు విష జ్వరాలు అంటు వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, జాగ్ర త్తలు పాటించాలని అన్నారు. కలుషిత నీరు కలుషిత, ఆహారం, అపరి శుభ్రత వాతావరణం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకుంటే వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నా యన్నారు.ముఖ్యంగా చిన్న పిల్లల్లో ఎలాంటి అనారోగ్య సమస్యలు కనిపించిన వెంటనే ఆస్పత్రికి తీసుకురావాలని తల్లిదండ్రులకు సూచించాలని తెలిపారు.

# ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

కామారెడ్డి, సెప్టెంబర్23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ మంగళవారం మాచారెడ్డి మండలం చుక్కాపూర్ ఆయుశ్మాన్ ఆరోగ్య మందిర్ ( ఆరోగ్య ఉప కేంద్రం ) ను అకస్మిక తనిఖీ చేసినారు. ఇట్టి తనిఖీలో ఈ కేంద్రంలో అందుతున్న ఆరోగ్య సేవల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఇట్టి ఈ కేంద్రంలో వసతులు మెరుగు పర్చాలని సుచించారు. నీటి సరఫరా వసతి కల్పించడానికి తగు ఏర్పాట్లు చేయాలని స్థానిక పంచాయతీ కార్యదర్శిని ఆదెశించారు. ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లో రోజుకి ఎంత మంది రోగులు వస్తారు, ఎంత మంది గర్భిణీ లకు పరీక్షలు చేస్తున్నారు అని ఆరా తీశారు. గర్భిణీ పరీక్షల కోసం కావలసిన ఎక్సామినేషన్ మంచాలు / టేబుల్స్ ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లో అందుబాటులో లేని విషయం గమనించిన కలెక్టర్ జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారిని అడుగగా అవి సరఫరా లేవని తెలుపగా మొత్తం ఎన్ని ఆయుశ్మాన్ ఆరొగ్య మందిర్ లకు మంచాలు / టేబుల్స్ అవసరం అవుతాయో ప్రతిపాదనలు తయారు చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారిని ఆదేశించినారు. గ్రామం లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరియు డెంగ్యూ తదితర వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ తనిఖీలో జిల్లా వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్ , జిల్లా ఉప వైద్య మరియు ఆరొగ్య శాఖాధికారి డా. ప్రభు దయా కిరణ్ , వైద్య అధికారి డా. ఆదర్శ్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ల మరమ్మత్తు పనుల ను పరిశీలించిన కలెక్టర్

కామారెడ్డి, సెప్టెంబర్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాలో వర్షాలతో దెబ్బతిన్న పంచాయతీ రాజ్ రోడ్ పునరుద్ధరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పాల్వంచ మండలంలోని పిడబ్ల్యుడి రోడ్డు నుండి మంథని దేవునిపల్లి వరకు గల రోడ్డుకు జరుగుతున్న మరమత్తు పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరదల ప్రభావంతో దెబ్బతిన్న రహదారులను త్వరగా మరమ్మత్తులు చేసి పునరుద్ధరించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఉండాలని అవసరమైన నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం ప్రజా రవాణాకి ఇబ్బంది కలగకుండా సకాలములో రోడ్డు మరమ్మతులు పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఈఈ దుర్గాప్రసాద్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పాల్వంచ తహసిల్దార్ హిమబిందు, మండల అభివృద్ధి అధికారి కే. శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డిప్యూటీ ఈఈ స్వామి దాస్, ఏఈఈ సంజయ్ తదితరులు ఉన్నారు.

## మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)



మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం, కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల వాడకం, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచార వ్యూహాలు తదితర అంశాలపై చర్చ జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతిగృహాలు, గురుకుల పాఠశాలల్లో వైద్యాధికారుల సహకారంతో డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి, అవసరమైన చికిత్స, కౌన్సెలింగ్ అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని, డీ-అడిక్షన్ సెంటర్ ద్వారా అవసరమైన చికిత్స అందించాలని తెలిపారు. అటవీశాఖ అధికారులు, వారి పరిధిలోని అటవీ భూములను పరిశీలించి, గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే, ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సూచనలు జారీ చేయడం జరిగింది. ఇంటర్ కళాశాలల్లో మాదక ద్రవ్యాల వినియోగ వల్ల కలిగే నష్టాలపై ఈ వారం లో ప్రణాళికలు రూపొందించాలని, యువత, విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అని అన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ మొదటదశలోనే కట్టడి చేయాలని, కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లు, నడవడికను ఎప్పటికప్పుడు గమనించాలని సూచించారు. అదనంగా, యువతలో రక్తదానం అవగాహన కల్పించి రక్తదాన శిబిరాలు, అనిమీయ పరీక్షలు నిర్వహించమని, నర్సింగ్, NCC శిక్షణ ద్వారా యువతకు మార్గనిర్దేశం చేయాలని, మాదకద్రవ్య నియంత్రణకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం, యంత్ర పరికరాలు సమకూర్చేందుకు అవసరమైన నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్య, ఇంటర్మీడియట్ అధికారి వేంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి, రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గౌడ సంఘం నూతన కమిటీని సన్మానించిన మోకుదెబ్బ నాయకులు

నర్సంపేట సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక



నర్సంపేట పట్టణ గౌడ సంఘం నూతన కమిటీని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ నాయకులు శ్రీ కంఠ మహేశ్వర ఆలయం ఆవరణలో మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానం చేసింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా గౌడ సంఘం పదవి బాధ్యతలు చేపట్టిన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. గౌడ సంఘ కమిటీకి, గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మోకుదెబ్బ అండగా నిలుస్తుందన్నారు. అక్టోబర్ 4 నుండి 7 వరకు జరిగే శ్రీ కంఠ మహేశ్వరా స్వామి కళ్యాణ వేడుకలు విజయవంతం చేయుటకు అందరం కలిసి కట్టుగా ఉండి ఐక్యతను చాటుతామని రమేష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ గౌడ సంఘం అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు గౌడ్, కార్యదర్శి మద్దెల శ్రీనివాస్ గౌడ్, కమిటీ సభ్యులు గిరగాని కిరణ్ గౌడ్, మోకుదెబ్బ నాయకులు గోడిశాల సదానందం గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, రామగోని సుధాకర్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, జులూరి హరిప్రసాద్ గౌడ్, గందసిరి సాంబ్రాజ్యం గౌడ్, జూనూరి నరేష్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,గాదెగోని బాబు గౌడ్, గిరాగాని రమేష్ గౌడ్, తాబేటీ లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు..ప్రముఖులను సన్మానించిన కాలనీవాసులు

(తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం పట్టణంలోని ౖకైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలోని రోడ్డు నెంబర్3,4,ప్రధాన సెంటర్లోని బతుకమ్మ వేడుకలను మహిళలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మణులు పెద్ద ఎత్తున బతుకమ్మల పేర్చుకొని వైభవపేతంగా వేడుకలను నిర్వహించారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మా తల్లి బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడపడుచులు ఉత్సాహ భరత వాతావరణం లో నృత్యాలు చేస్తూ పాటల పాడుతూ ఆనంద కేరింతలతో బతకమ్మ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాలనీలోని ప్రముఖులను దుస్సాల్వాతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ప్రముఖ సీనియర్ జర్నలిస్టు డాక్టర్ ఎట్ అవార్డు గ్రహీత ఇండియన్ జర్నలిస్టుల యూనియన్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు





ఎంపీ డాక్టర్ బాబురావు తో పాటు ఉపాధ్యాయ వృత్తి నుంచి పదవి విరమణ పొందిన కేశవతోపాటు ప్రశంస అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు సీతారాములను రైల్వే కాలనీ కమిటీతోపాటు మహిళా మణులు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ప్రముఖులు మాట్లాడి తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. మహిళా మణులు ఆడిన బతుకమ్మ వేడుకలలో కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా బతుకమ్మ వేడుకలలో పాల్గొన్నటువంటి మహిళలకు మొదటి రోజు ఐదో రోజు తొమ్మిదో రోజు వేడుకల్లో పాల్గొన్న మహిళలకు బతుకమ్మల యొక్కవేడుకల్లో బతుకమ్మను పూలతో పేర్చిన విధానాన్ని బట్టి కొందరు ప్రముఖుల ద్వారా పరిరక్షణ జరిపి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను అందించే విధంగా కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**-సీఎం తో మేడారం పర్యటనలో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**

ఉమ్మడి వరంగల్ జిల్లా సెప్టెంబర్ 23 తెలంగాణ పత్రిక

తెలంగాణ ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మేడారం సమ్మక్క సారలమ్మ ములుగు జిల్లా పర్యటన సందర్భంగా అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో పాల్గొని ఆలయ అభివృద్ధి పనులకు సంబంధించి డిజిటల్ ప్లాన్ ను విడుదల చేశారు. మంగళవారం రోజు సభలో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, కొండ సురేఖ,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కెఆర్ నాగరాజు,రేవూరి ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.మేడారం బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీచ్ స్క్రోలింగ్ పాయింట్స్..ఇది కేవలం ఒక బాధ్యత కాదు.. ఇది బాధ్యతతో కూడిన భావోద్వేగం ,ఆనాడు పాలకులు సమ్మక్క సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు ,సమ్మక్క



సారలమ్మ ఆశీస్సులతో ఆనాడు ఇక్కడినుంచే నేను పాదయాత్ర మొదలుపెట్టా ,ఫిబ్రవరి 6, 2023 న ఈ గడ్డపై నుంచి తెలంగాణకు పట్టిన చీడ, పీడను వదిలించేందుకు అడుగులు వేశాం ,ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులు ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం ఏ సంక్షేమ కార్యక్రమం తీసుకున్నా ఆదివాసీ, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రణాళికలు వేస్తున్నాం సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణంతో సీతక్కకు, నాకు ఈ జన్మ ధన్యమైనట్లే ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది ఆదివాసీలను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఆలయ అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నాం రాతి కట్టడాలు ఎప్పటికీ చరిత్రకు సాక్ష్యాలుగా నిలిచిపోతాయి అందుకే



సమ్మక్క సారలమ్మ అభివృద్ధిలో రాతి కట్టడాలే నిర్మిస్తాం మహా జాతర నాటికి భక్తులకు అసౌకర్యం కలగకుండా పనులు పూర్తి చేస్తాం పగలు, రాత్రి నిర్విరామంగా పనులు చేస్తేనే ఇది సాధ్యమవుతుంది స్థానికుల భాగస్వామ్యం, సహకారం ఉంటేనే ఇది జరుగుతుంది సమ్మక్క సారక్క మాలధారణ చేసినట్లుగా భక్తితో పనులను నిర్వహించాలని అధికారులను ఆదేశించా,మహాజాతరకు మళ్లీ వస్తా ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం .కుంభమేళాకు వేలకోట్లు ఇస్తున్న కేంద్రం ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు ఎందుకు నిధులు ఇవ్వడంలేదు .జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా .మేడారం మహాజాతరకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరుతున్నా.. అన్నారు.

# రాజకీయ రంగంలో మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ రాజకీయ తెరాగ్రేటం

**ప్రజాసేవే లక్ష్యంగా ప్రజల మన్నలు పొందిన నాయకుడిగా గుర్తింపు**

కామారెడ్డి ,సెప్టెంబర్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం గ్రామానికి చెందిన మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలో కీలకపాత్ర వహిస్తూ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారు. తనకంటూ భారీగా ఓ పాపులారిటీ, ఇమేజ్ సంపాదించుకుంటూ గ్రామంలో ఉంటూ చిన్న పెద్ద అని తేడా లేకుండా అందరితో కలిసిమెలిసి ఆప్యాయతగా పలకరిస్తూ, చిరునవ్వులు చిందిస్తూ , బాగోలు తెలుసుకుంటూ తనవంతుగా ఆర్థిక సహాయం అందిస్తున్న తీగల తిరుమల్ గౌడ్ తనదైన స్టైల్లో ముందుండి నడిచారు. తీగల తిరుమల గౌడ్ కు కాంగ్రెస్ పార్టీలో పలు పదవులుతీగల తిరుమల్ గౌడ్ 1977 సంవత్సరంలో దోమకొండ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుకుడిగా కోనసాగింపు. 1978 సంవత్సరంలో శ్రీమతి ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీ ఏర్పడిన హస్తం గుర్తు ఆధ్వర్యంలో బి.బాలయ్య ఎమ్మెల్యేగా గెలుపు కు కృషి చేశారు. ఇట్టి సమావేశంలో ఉండి అర్ధ రాత్రి 3డు గంటల 30 నిమిషాల నుంచి సిద్దిపేట నుండి కామారెడ్డి గాంధీ గంజి లో శ్రీమతి ఇందిరాగాంధీ సమావేశం నిర్వహించి ఫారఖ్ భాయ్ ఇంట్లోనే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించారు. అందులో కీలక పాత్ర వహించారు. 1980 సంవత్సరంలో ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా, ఉప కార్యదర్శిగా ఉన్నాడు. 1983 సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జెడ్పీఎస్ఎస్ బాయ్స్ స్కూల్ లో రాజీవ్ గాంధీ తో తీగల తిరుమల గౌడ్ పాల్గొన్నారు. 1985 సంవత్సరంలో కాంగ్రెస్ మండల కిషన్ అధ్యక్షులుగా ఎడ్ల రాజిరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఉన్నాడు. 1987 సంవత్సరంలో



దోమకొండ సింగిల్ విండో వైస్ చైర్మన్ గా ఒక నెల 30 రోజులు చైర్మన్ గా కొనసాగింపు. 1989 సంవత్సరములో మహమ్మద్ షబ్బీర్ అలీ కామారెడ్డి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన సందర్భంలో వారికి అండగా ఉండి గెలుపుకు ప్రధాన పాత్ర వహించారు. 1990 సంవత్సరంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ బీసీ సెల్ కార్యదర్శిగా రాష్ట్ర అధ్యక్షుడు సుధీర్ కుమార్ ఆధ్వర్యంలో పదవి చేపట్టాడు. 1990 సంవత్సరము నుండి 1997 సంవత్సరం వరకు పోచంపాడు గర్ల్స్ పాఠశాల అధ్యక్షుడిగా కొనసాగింపు. మంత్రి పివి రంగారావుతో నిధులు మంజూరు చేయించి పూర్తిగా డెవలప్మెంట్ చేశారు. 2000- సంవత్సరం నుండి రాష్ట్ర కాంగ్రెస్ బీసీ సెల్ కార్యదర్శిగా శ్రీ పిట్ల కృష్ణ అధ్యక్షతన కొనసాగారు 2004 సంవత్సరంలో నిజాంబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీలో ప్రధాన కార్యదర్శిగా కొనసాగింపు 2004 సంవత్సరములో మళ్లీ మహమ్మద్ షబ్బీర్ అలీ ఎమ్మెల్యేగా వారికి అండగా ఉండి గెలుపుకు కృషి చేశారు. 01-03-2007 నుండి డిఆర్డిఏ జిల్లా సభ్యునిగా 30-04-2009 వరకు నియమితులయ్యారు. 2013 సంవత్సరంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు.. 2018 సంవత్సరంలో కూడా షబ్బీర్ అలీ ఎమ్మెల్యే కు పోటీ చేసిన సందర్భంలో కూడా తన వంతుగా ముందుండి నడిచారు. 1997 సంవత్సరంలో దోమకొండ జడ్పిటిసి గా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ఉపఎన్నికలలో గెలుపు. 04-07-2019 నుండి కామారెడ్డి జిల్లా పరిషత్ సభ్యుడిగా 04-07-2024 వరకు పదవి చేపట్టాడు ... 2021 నుండి కామారెడ్డి జిల్లా అర్చరి అధ్యక్షులుగా కొనసాగుతున్నారు క్రీడాకారులను తనదైన శైలి స్ఫూర్తితో ప్రోత్సహిస్తున్నారు. ఇట్టి పదవులు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్అలీ ఆధ్వర్యంలో కొనసాగడం జరిగింది.అప్పటి నుంచి కాంగ్రెస్ పార్టీపై ఫోకస్ పెట్టారు, పార్టీలో ఉన్న నాయకుల్ని కలిసి కట్టుగా ఏక తాటిపైకి తెచ్చారు.

**తీగల విద్యాభ్యాసం**

1973-74 సంవత్సరంలో కామారెడ్డి ( సెక్షన్ )డి జడ్.పి.హెచ్.ఎస్ బాలుర పాఠశాలలో పదో తరగతి విద్యాభ్యాసం చేశారు.. 1976-77 సంవత్సరంలో ఇంటర్మీడియట్ ఆర్ట్ సైన్స్ కాలేజ్ కామారెడ్డిలో పూర్తి చేశారు.తెలంగాణ రాష్ట్రం కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం, గ్రామం లో జన్మించారు. 1958 వ సంవత్సరములో తల్లి దండ్రులు అయినా తీగల సత్తమ్మ- బాల గౌడ్ లకు సంతానం దోమకొండ మండల కేంద్రంలో లైబ్రరీ గ్రంథాలయం కి ఆర్థికంగా బుక్స్ ఇప్పించడం జరిగింది. ఉమ్మడి మండలంలోని ప్రస్తుత ఇప్పుడు దోమకొండ మండలంలో గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయించి తనకంటూ ప్రత్యేక కీలక పాత్ర వహించి ప్రజల మధ్య మమివేకముతో అయి నాయకుల పట్ల విద్యార్థుల పట్ల ప్రజల పట్ల మంచి గుర్తింపు ఉన్న వ్యక్తిగా కొనియాడిన తీగల తిరుమల్ గౌడ్మరోసారి ఏ పదవి అయినా అవకాశం వస్తే ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేస్తానని సందర్భంగా తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు బాలు నాయక్ ఘన సన్మానం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- సెప్టెంబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన భూక్య బాలు నాయక్ ను, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టే వెంకన్న, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్ లు శాలువతో సత్కరించి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాసమల్ల యాకయ్య, జిల్లా మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎలమందల శ్రీనివాస్, టౌన్ కార్యదర్శి సూర శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాసమల్ల రాములు, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వల్లేపు నాగరాజు, మండల కాంగ్రెస్ యూత్ నాయకుడు షాజహాన్, మండల నాయకులు తంగళ్ళపల్లి కృష్ణ, కుంచపు సాంబయ్య, డ్రైవర్ సాంబయ్య, వూట్ల రాజు, బెజ్జం మధుకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉషు ఎస్ జిఎఫ్ పోటీలలో గంభీరావుపేట క్రీడాకారుల ప్రతిభ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 23

ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రీడా సమైక్య అద్వర్యం లో గురువారం జరిగిన ఉషు అండర్ 19 బాలబాలికల ఎంపిక పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా కి చెందిన క్రీడాకారులు ఉషులో సన్ ద బాలికల విభాగంలో -40 అశ్విని, -48 కనక లక్ష్మి -60 శ్రీవాణి బాలుర విభాగం లో -80 శశిధర్ లు పాల్గోని 4 బంగారు పథకాలు సాధించారని జిల్లా ఉషు కార్యదర్శి విక్రం తెలిపారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను కోచ్ విక్రంని డివైఎస్ఓ అజ్మీరా రాందాస్ గంభీరావుపేట ఎంఈఓ గంగారాం దమ్మన్నపేట మోడల్ కళాశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయ బృందం పాఠశాల పిఈటి మంజుల, యోగా కోచ్ దేవయ్య, అథ్లెటిక్ కోచ్ జంపన్న, గంభీరావుపేట వాకర్స్ అసోసియేషన్ మెంబెర్స్ అభినందించారు.

## పెద్దపల్లిలో జోరు వాన



పెద్దపల్లి, నియోజవర్గం సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ వర్షం కురిసింది. పెద్దపల్లిలో మంగళవారం సాయంత్రం కురిసిన కుండపోత వర్షంతో ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకూడదని లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



శివంపేట/తెలంగాణపత్రిక 23

శివంపేట మండలం, గుండ్లపల్లి గ్రామంలో మొదటిసారిగా దుర్గామాత అమ్మవారిని నెలకొల్పి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, వైభవపేతంగా, వేదమంత్రాలతో, వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మహేందర్ యాదవ్, ఆంజనేయులు గుప్తా, శ్రీశైలం యాదవ్, వినయ్ గౌడ్, సతీష్, తిరుపతి రెడ్డి, మైపాల్ రెడ్డి, మహేష్, వినోద్, కృష్ణ గౌడ్, గడ్డం ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



మల్లాపూర్:సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక )

మండల కేంద్రంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా రెండవ రోజున దుర్గ భవాని మాతకు ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈసందర్భంగా మండలంలోని ఆర్యవైశ్య సంఘ సభ్యులు సతీ సమేతంగా వచ్చి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు,కుంకుమ పూజలు వేద పండితుల చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని మల్లాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోషక మాస ఉత్సవాలు



శివంపేట/తెలంగాణ పత్రిక 23

మండల కేంద్రమైన శివంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పోషణ మాస ఉత్సవాలు జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క మహిళ ఆరోగ్యంగా ఉండాలని అక్కడ వచ్చిన ప్రతి ఒక్క మహిళలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయించడం జరిగింది మరియు పోషణ లోపం ఉన్న పిల్లలని కూడా పరీక్షలు చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా స్థానికంగా దొరికే 40 రకాల ఆకుకూరలను సేకరించి అక్కడ ప్రదర్శించి వాటిలో ఉన్న పోషక విలువల గురించి తెలియపరిచి ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో సేంద్రియ పంటలతో పండించే వంటకాలను మాత్రమే తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటామని తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివంపేట సూపర్వైజర్స్ సంతోష వసుమతి మరియు స్థానిక డాక్టర్ మరియుఅంగన్వాడీ టీచర్లు స్థానిక పాల్గొన్నారు.

# వాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు

నల్లబెల్లి సెప్టెంబర్ తెలంగాణ పత్రిక



నల్లబెల్లి మండలం వాగ్దేవి యువజన కళా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మంగళవారం అమ్మవారిని గాయత్రీ దేవి అలంకరణలో పురోహితులు కడివండి ఆచార్య గణేష్ శర్మ, వాగ్దేవి యువజన కళా సంస్థ సభ్యులు, అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి విగ్రహ దాత గంగిశెట్టి శ్రీనివాస్ గుప్తా విజయ, అమ్మవారి మాల ధారణ భక్తులు ఉడుత దినేష్, గాజుల ప్రభాకర్, కళా సంస్థ గౌరవ అధ్యక్షులు సామల వీరన్న, బొద్దుల సాంబమూర్తి, అధ్యక్షుడు రఘుశాల ప్రదీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఉడుత నవీన్, మాజీ అధ్యక్షుడు ఉడత భాస్కర్, కమిటీ సభ్యులు తరుణ్, వికేష్, సుజిత్, రంజిత్, కోటిలింగా చారి, ఈశ్వర్, కిషోర్ తదితర భక్తులు పాల్గొన్నారు.

# స్నేహితుడికి ఆర్థిక సహాయం

మంచిర్యాల, తెలంగాణా పత్రిక, సెప్టెంబర్ 23:



పదో తరగతి వరకు తమతో కలిసి చదువుకోని అనారోగ్యంతో బాధపడుతున్న స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచారు. దండేపల్లి మండలం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి వరకు కలిసి చదివారు. ఎస్ కే వహీద్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని తమ వంతు సహాయంగా రూ. 33,500వేలు మిత్రులు గాండ్ల అశోక్ కుమార్, ముత్యాల రాధా కిషన్, అల్లంల రాజశేఖర్, గుడి కందుల సురేష్ ఆర్థిక సాయం అందజేశారు.

# ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోంది

-సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది.

-రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

ఏటూరునాగారం(ములుగు) సెప్టెంబర్23 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం కు హెలికాప్టర్ లో 12 గంటల 27 నిముషాలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గార్లకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎస్సి,ఎస్టీ, గిరిజన సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సిరిసిల్ల రాజయ్య రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మన్, మహబూబాబాద్, వరంగల్ పార్లమెంటు సభ్యులు పోరిక బాలరాం నాయక్, డా. కడియం కావ్య , ఎమ్మెల్సీలు, శాసన సభ్యులు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. శబరిష్, పుష్ప గుచ్చాలు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. హెలిపాడ్ నుండి కమాండ్ కంట్రోల్ రూం ప్రాంగణంలో ముఖ్య మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. గిరిజన కొమ్ము కోయ నృత్యంతో, గిరిజన సంప్రదాయం ప్రకారం గద్దెల వద్దకు సీఎం కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు 68 కేజీల నిలువెత్తు బంగారం సమర్పించి, శ్రీ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను, దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మేడారంలో గిరిజన సంక్షేమ శాఖ, దేవాదాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలోరాష్ట్ర మంత్రులు, సీనియర్ అదికారులు, పూజారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళిక, డిజైన్లను పూజారులు, ఆదివాసీ సంఘాలకు అధికారులు వివరించారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు సీఎం తెలుసుకున్నారు. ఆలయాన్ని విస్తరణ, అభివృద్ధిని ముక్తకంఠంతో పూజారులు, ఆదివాసీ సంఘాలు ఏకీభవించారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు సంబంధించి పలు అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి ఆదివాసీ సంఘాలు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ వందరోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించానాని, ప్రపంచంలో ఎక్కడాలేని విధంగా ప్రకృతి ఒడిలో ఉన్నట్టుగా సమ్మక్క సారలమ్మ ఆలయం ఉందనీ అన్నారు. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా నిర్మాణాలు చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేశాం అని స్పష్టం చేశారు. ఆలయ అభివృద్ధిలో భాగస్వాములయిన వారి జన్మ ధన్యమవుతుందనీ తెలిపారు. ఇలాంటి అవకాశం ఈ జన్మకు దక్కిన వరం లాంటిది....ఆదాయం ఆశించి కాదు%ొ% భక్తితో పనిచేయాలని సూచించారు. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించేలా పనిచేయాలన్నారు. జంపన్న వాగులో నీటి నిల్వ ఉండేలా సాగునీటిపారుదల శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైనచోట చెక్ డ్యామ్ లు నిర్మించాలని, రాబోయే వంద రోజులు



సమ్మక్క సారలమ్మ మాలధారణ చేసినట్లుగా నిష్ఠతో పనిచేయాలన్నారు. నిధులు గ్రీన్ చానల్ లో విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.. పనులు పూర్తి చేయించుకునే బాధ్యత మీపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక డెడికేటెడ్ టీమ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే మహా జాతరకు విచ్చేయు భక్తులకు మరింత సౌకర్య వంతంగా ప్రభుత్వ పక్షాన కల్పించాలనే ధ్యేయంతో, గిరిజనుల సంస్కృతి, సాంప్రదాయాలను పరిగణనలోకి తీసుకుని సమ్మక్క సారమ్మల గద్దెలు ప్రాంగణ మరియు పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలను, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకునే, వారిని భాగస్వాములను చేస్తూ ఆలయ అభివృద్ధి ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మేడారం జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిందని, ఈ జాతర తెలంగాణ ప్రజల ఆత్మీయత, భక్తి, సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మ తల్లులని, నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి అమ్మవార్లను సందర్శిస్తున్నాన ని, ఫిబ్రవరి 6, 2023 న ఈ గడ్డమీద నుంచే పాదయాత్ర మొదలుపెట్టా నని, సమ్మక్క సారలమ్మ ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అన్నారు. శ్రీ సమ్మక్క సారలమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం సంకల్పించి, శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం అని వివరించారి గౌరవం ఇవ్వాలనే ఆలోచనతో మీ అభిప్రాయాలు తీసుకునేందుకు ఇక్కడికి వచ్చాం అన్నారు. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం అన్నారు. ఇది డబ్బులతో కొలిచేది కాదు.. నమ్మకంతో కొలిచేదని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా అభివృద్ధి ఉండాలన్నారు. మేడారం జాతర తెలంగాణ సాంస్కృతిక గొప్పతనాన్ని, గిరిజనుల పోరాట చరిత్రను ప్రతిబింబిస్తుందని, ఈ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందేలా కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మేడారంలో శ్రీ సమ్మక్క-సారలమ్మ గద్దెలు మరియు ప్రాంగణ పునరుద్ధరణ పనుల డీజన్లను విడుదల చేశారు. కేంద్ర ప్రభుత్వం కుంభమేళాకు వేలకోట్ల రూపాయలు కేటాయిస్తున్న నేపథ్యంలో మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించడానికి నిధులను కేటాయించే విషయంలో కేంద్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేయాలని అన్నారు.తెలంగాణ ప్రాంతంలో ములుగు జిల్లా అటవీ ప్రాంతంలో ఉన్న సమ్మక్క సారలమ్మ ప్రాంగణం కూడా ఒక గొప్ప దేవాలయమని, ఈ జాతరకు ఎన్నో ఏళ్ల చరిత్ర పోరాట ప్రతిమ రాచరిక మీద తిరుగుబాటు జెండా ఎగరేసిన సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా కల్పించాల్సిన అవసరం కేంద్ర ప్రభుత్వానికి ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఆసియాలోని అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళాగా అభివర్ణించే శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణాన్ని పునరుద్ధరించడం కోసం స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మన



ప్రాంతానికి రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గద్దెల పునరుద్ధరణ లో భాగంగా భక్తుల విశ్వాసం నమ్మకం ఆదివాసీల ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా , జాతర ప్రాశస్త్యం అనేక శతాబ్దాలు గుర్తిండి పోయేలా ప్రణాళిక రూపొందించడం జరిగిందని పేర్కొన్నారు. వనదేవతల ప్రాంగణాన్ని పూర్తిగా గ్రానైట్ రాయి తో నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. శ్రీ సమ్మక్క సారలమ్మ చరిత్ర 13వ శతాబ్దంలో మొదలైందని మరో వెయ్యి సంవత్సరాలు జాతర వైభోగం, ఆదివాసి సాంప్రదాయాలు , గుర్తుండేలా అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేశామని అన్నారు. గతంలో శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరను అధికారికంగా నిర్వహించే అవకాశం ఇవ్వాలని కోరుకోవడం జరిగిందని అదే మాదిరిగా నా కోరికను తీరుస్తూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగి జాతరను అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనంతరమే మేడారం ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలని స్వయంగా ముఖ్యమంత్రితో చర్చించడం జరిగిందని అదే మాదిరిగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారని వెంటనే అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారని పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ ఆసీసుల ద్వారా సకల జనులు బాగుంటారని అన్నారు.ప్రజా పాలన రావాలని ముఖ్యమంత్రి మేడారం ప్రాంతం నుంచి పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని తల్లుల ఆశీర్వాదంతోనే ప్రజా పాలనకు శ్రీకారం చుట్టడం జరిగిందని అదే విధంగా మన ప్రియతమ ముఖ్యమంత్రి కి తల్లుల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. వెయ్యేళ్ళ పాటు పటిష్టమైన రీతిలో ఉండేలా నిర్మాణం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. గద్దెల విస్తరణ విషయంలో అనేక అపోహలు ఉన్న నేపథ్యంలో నిర్మాణం ఏ విధంగా జరగాలని, ఆచార సాంప్రదాయాలకు ఎలాంటి భంగం వాటిల్లకుండా చూడడం కోసం స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడికి రావడం అనేది చాలా సంతోషంగా ఉందని తల్లుల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం వర్ధిల్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు పింగిలి శ్రీపాల్ రెడ్డి, బస్వరాజు సారయ్య, శాసన సభ్యులుడా. తెల్లం వెంకట రావు, బాలు నాయక్, కడియం శ్రీహరి, డా. మురళి నాయక్ , రేవూరి ప్రకాశ్ రెడ్డి, నాయని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ రావు, కోరం కనకయ్య, జారె ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, వెడ్మా బొజ్జు, తెలంగాణ అటవి అభివృద్ధి సంస్థ చైర్మన్ పొదెం వీరయ్య, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి, దేవాదాయశాఖ ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, ఏటూరు నాగారం ఎపిస్ప్ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఈ ఓ వీరస్వామి, జిల్లా అధికారులు, పూజారులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మై భారత ఆధ్వర్యంలో నాచుపల్లి పాఠశాల మైదానంలో బ్లాక్ లెవెల్ క్రీడా పోటీలు







కొడిమ్యాల సెప్టెంబర్ 23. తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మైభారత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ హోరా హురిగా జరుగుతున్నాయి ,ఈ కార్యక్రమానికి కొడిమ్యాల్ మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో నుండి క్రీడాకారులు దాదాపుగా 200 మంది పాల్గొన్నారు ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిస్టిక్ చైల్డ్ మ్యారేజ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఈ భూమేష్ ,యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ప్రెసిడెంట్. ప్రధాన కార్యదర్శులు హరీష్, సుబ్బు స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి పోటీలు ప్రారంభించారు,పోటీలో భాగంగా కబడ్డీ విభాగంలో నాచుపల్లి. సూరంపేట్ జట్లు ఫైనల్లోకి చేరుకున్నాయి,వాలీబాల్ సెమీస్ ,ఫైనల్స్. అతలిటిక్స్ ఇతర ఈవెంట్లు రేపు యధావిధిగా కొనసాగుతాయి,క్రీడా పోటీలకు వాలీబాల్ 12 జట్లు. కబడ్డీ 08 జట్లు పాల్గొన్నాయి,ఈ కార్యక్రమంలో మై భారత్ జగిత్యాల యువజన వాలంటరీ మారం గణేష్. ప్రోగ్రాం ఆర్గనైజర్ సుబ్బు, రాహుల్ ,హరీష్ , ఇతరులు పాల్గొన్నారు,

## వినియోగదారులను మోసం చేస్తున్న సూపర్ మార్కెట్ పై కలెక్టర్ ఫిర్యాదు

కామారెడ్డి ,సెప్టెంబర్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నాసిరకమైన నిత్యవసర వస్తువులను అమ్ముతూ, తూకంలో మోసం చేస్తూ సూపర్ మార్కెట్ల యజమానులు ప్రజలను అందిన కాడికి దోచుకుంటున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే ఏమైనా చేసుకోండి అని వినియోగదారులపైనే సూపర్ మార్కెట్ యజమానులు మండి పడుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వేరియాలో గల ఒక సూపర్ మార్కెట్లో మంగళవారం జరిగిన సంఘటన దీంతో ఓ వినియోగదారుడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పప్పుల శ్రీకాంత్ సూపర్ మార్కెట్ పై ఫిర్యాదు చేశాడు. బాధితుని కథనం ప్రకారం వివరాలు ఈ



విధంగా ఉన్నాయి. కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి కొత్త బస్టాండ్ సమీపంలోని పప్పుల శ్రీకాంత్ సూపర్ మార్కెట్లో నిత్యవసర వస్తువులను కొనుగోలు చేశాడు. అందులో 250 గ్రాముల శనిగలు కొనుగోలు చేయగా ప్యాకింగ్ లో మాత్రము 180 గ్రాములు మాత్రమే ఉన్నాయి. అలాగే నల్ల నువ్వులు కొనుగోలు చేయగా వాటిని నీటిలో కడగగానే వాటి రంగు మారిపోయింది. తెల్ల నువ్వులకే నలుపు రంగు వేసి మార్కెట్లో విక్రయిస్తున్నారు. ఇలా రంగులు వేస్తూ నిత్యవసర వస్తువులను కల్తీ చేస్తున్నారని బాధితుడు ఆరోపించాడు. ఇదేమిటని సూపర్ మార్కెట్ యజమానిని అడిగితే ఏమైనా చేసుకో అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పాడని పేర్కొన్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కల్తీకి పాల్పడుతూ, తుకంలో మోసం చేస్తున్న సూపర్ మార్కెట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు.

## తెలంగాణ అండర్-15 మహిళ క్రికెట్ ప్రాబబుల్ జట్టుకు తాటిగూడెం యువతి

-సభ్యురాలుగా దేవి ప్రియ ఎంపిక

-హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

పినపాక ఆర్ సి, సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక)

తెలంగాణ అండర్ -15 మహిళ క్రికెట్ ప్రాబబుల్ జట్టుకు కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం తాటి గూడెం గ్రామానికి చెందిన బాలిక రామటెంకి దేవి ప్రియ ఎంపికైంది.చదువుతు క్రికెట్ లో సత్తా సాటి,తెలంగాణ అండర్-15 మహిళ క్రికెట్ ప్రాబబుల్ జట్టుకు ఎంపిక అవ్వడం పట్ల తల్లిదండ్రులు హనుమంతరావు,ఉమామహేశ్వరి సంతోషం వ్యక్తం పరిచారు.తండ్రికి క్రికెట్ అంటే చాలా ఇష్టం.క్రికెట్ ఆడుతూ పట్టుదలతో పోటి పరీక్షల్లో సత్తా సాటి ఉపాధ్యాయుడు అయ్యాడు.తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయుడు అయినా తనలో క్రికెట్ అనే ఆశ అలాగనే ఉండిపోయింది.తన కూతురున్ని దేవి ప్రియ క్రికెట్ ప్లేయర్ చేయాలని నిర్ణయించుకున్నాడు.తండ్రి



ప్రోత్సాహంతో హైదరాబాద్ లో నిర్వహించిన మహిళ క్రికెట్ అండర్-15 సెలక్షన్ లో దేవి ప్రియ ఎంపికయ్యింది.హెడ్ కోచ్ సురేందర్ రెడ్డి,కోచ్ లు వెంకట్ యాదవ్,బుచ్చిబాబు,రంజి కోచ్ ఇర్ఫాన్ సైతం ప్రత్యేకంగా అభినందించారు.కరకగూడెం మండాలనికి,తెలంగాణ ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు.మారుమూల ప్రాంతంలో పుట్టిన దేవి




ప్రియ అండర్ -15 మహిళ క్రికెట్ ప్రాబబుల్ జట్టుకు ఎంపిక కావడం పట్ల భద్రాద్రి జిల్లా క్రికెట్ సంఘులు,గ్రామస్తులు,రాజకీయ నాయకులు ప్రత్యేకంగా అభినంధించారు.

## ఘనంగా ప్రారంభమైన శ్రీ దేవీ నవరాత్రోత్సవాలు

-రెండవ రోజు గాయత్రీ దేవి గా దర్శనమిచ్చిన అమ్మవారు.

-వివిధ అవతారాల్లో భక్తులకు దర్శనమివ్వనున్న అమ్మవారు.

మణుగూరు సెప్టెంబర్ 23, తెలంగాణ పత్రిక.

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి ఆధ్వర్యంలో మణుగూరు రాజీవ్ గాంధీ నగర్ లో సోమవారం శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు యూత్ సభ్యుల సహకారం తో ఘనంగా ప్రారంబించారు. శ్రీదేవి నవరాత్రోత్సవాలు సోమవారం నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు నిర్వహించనున్నట్లు గురిజాల గోపి తెలిపారు.అదేవిధంగా సుందరయ్య నగర్ మరియు ముత్యాలమ్మ నగర్ ప్రాంతాలలో అమ్మవారి విగ్రహాలు ధూప ద్వీప నైవేద్యాలతో, బ్రాహ్మణులు మంత్రోత్సవాల మధ్య ఘనంగా ప్రతిష్టించారు. మొదటి రోజు అమ్మవారు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి గా దర్శనమిచ్చారు.సోమవారం నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు వరుసగా,గాయత్రీ దేవి, శ్రీ



అన్నపూర్ణాదేవి, శ్రీ కాత్యాయని దేవి, శ్రీ మహాలక్ష్మి దేవి, శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి, శ్రీ మహా చండీ దేవి, శ్రీ సరస్వతి దేవి, శ్రీ దుర్గా దేవి, శ్రీ మహిషాసుర మర్దని దేవి, శ్రీ రాజరాజేశ్వరీ దేవి వంటి అవతారాల్లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈనెల 29వ తేదీ సోమవారం కుంకుమార్చన, సరస్వతి పూజ నిర్వ హించనున్నారు. 30వ తేదీ మంగళవారం రోజున దుర్గాష్టమి చండీ సప్తశతి హెూమం, మహా పూర్ణాహుతి, అన్నదానం జరుపనున్నామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.అలాగే అక్టోబర్ 2 గురువారం విజయదశమి సందర్భంగా అమ్మవారికి పల్లకీ సేవ, అనంతరం శమీ దర్శనం, షమీ పూజ, రావణ దహనం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ప్రతిరోజు సాయంత్రం 6:30 గంటలకు సామూహిక సహస్రనామ కుంకుమార్చన, మహా మంగళహారతి తీర్థ ప్రసాదాలు వంటి కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా కోరారు.

## పోషణ మాసంలో పౌష్టికాహారంపై అవగాహన సదస్సు

పినపాక, సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక)




కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు 8వ రాష్ట్రీయ పోషణ మాసం వేడుకలు నిర్వహిస్తున్నారు అని సిడిపిఓ జయలక్ష్మి తెలిపారు. పినపాక మండలం భూపాలపట్నం గ్రామం లో బుధవారం నాడు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అంగన్వాడీలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సిడిపిఓ జయలక్ష్మి మాట్లాడుతూ పోషకాహార భద్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను వివరించారు. చిన్నారులకు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు నేర్పాలని, బాల్య దశ సంరక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. శిశు పోషణకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ, పోషణ అభి యాన్స్ నాగేశ్వరరావు, స్థానిక అంగన్వాడీల టీచర్లు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు పాల్గొన్నారు.

## రాబిస్ వ్యాధితో యువకుడు మృతి

-కుక్కకాటు నిర్లక్ష్యం చేయడంతోనే ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో ఘటన

పినపాక, సెప్టెంబర్ 23(తెలంగాణ పత్రిక)



కుక్క కాటు వేసిన వెంటనే ఇంజక్షన్ వేయించుకోకుండా నిర్లక్ష్యం చేసి రాబీస్ వ్యాధి సోకి యువకుడు ప్రాణాలు కోల్పోయిన ఘటన పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఏడూళ్ళ బయ్యారం గ్రామపంచాయతీ బుడ్డోడు గూడెం గ్రామానికి చెందిన ముట్టేబోయిన సందీప్ (25)మంగళవారం ఉదయం రాబిస్ తో మరణించాడు. రెండు నెలల క్రితం ఇంట్లో పెంచుకునే కుక్క గోరుతో గీకడంతో ఏమి కాదులే అని నిర్లక్ష్యం వహించాడు.ముట్టేబోయిన పున్నయ్య కు ఉన్న ఒకగానొక ఒక కుమారుడు ఇలా మృతి చెందడంతో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. రెండు నెలల క్రితం సందీప్ ను కుక్క పిల్ల గోరుతో గీకగా ఆ కుక్కను క్రాస్ రోడ్ లో వదిలి వేశారని కుటుంబ సభ్యులు తెలియజేశారు. ఆ కుక్కపిల్ల క్రాస్ రోడ్ లో మరొకరిని సైతం కరిసినట్లుగా సమాచారం.

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి ఆహ్వాన పత్రిక



సంగారెడ్డి సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పట్టణంలోని సన్ రైస్ హాస్పిటల్ రోడ్డులో ఈ నెల 25వ తేదీన మాజీ కౌన్సిలర్ కొత్తపల్లి శ్రీకాంత్ (నాని) ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివశక్తి డిజిటల్ ఫ్లెక్సీ ప్రింటింగ్ షాప్ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కు ఆహ్వాన పత్రిక అందజేసి ఆహ్వానం పలికారు. ఆహ్వాన పత్రిక అందించిన దాంట్లో మధుసూదన్ రెడ్డి, జీవి శ్రీనివాస్, వెంకటరెడ్డి, శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

## దసరా కప్ క్రికెట్ టోర్నీ ప్రారంభం..

-పోటీలను ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, సెప్టెంబర్ 23. తెలంగాణ పత్రిక.

దసరా సెలవుల నేపథ్యంలో చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ ఆధ్వర్యంలో దసరా కప్ క్రికెట్ టోర్నమెంట్ ను స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు బౌలింగ్ చేసి, ప్రముఖ ఐటీసీ బిపిఎల్ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్ బ్యాటింగ్ చేసి మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భద్రాచలం పట్టణంలో క్రికెట్ క్రీడ అభివృద్ధికి నిర్వాహకులు చేస్తున్న కృషిని ప్రశంసించారు.ఈ నెల 23 నుంచి 29 వరకు క్రికెట్ టోర్నమెంట్ జరగనుంది.ఈ టోర్నమెంట్ లో హైదరాబాద్, మహబూబ్ నగర్, కొత్తగూడెం, మణుగూరు, భద్రాచలం తదితర 5 జట్లు పాల్గొంటాయని నిర్వాహకులు చేతన బెస్ట్ క్రికెట్ అకాడమీ కోచ్ కుప్పాల చరణ్ తేజ తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఎలెక్ట్ ప్రెసిడెంట్ ఎస్.కే అజీము,స్థానిక ఎం.ఎల్.ఏ ప్రోగ్రాం ఇంచార్జి నవాబ్, క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.



## కంటోన్మెంట్ లో జర్నలిస్టులు,రాజకీయ నాయకులు,స్వచ్ఛందసంస్థలు పేరుతో బెదిరింపులు:బిజెపి నాయకుడు బి.ఎన్ శ్రీనివాస్ ..

-కంటోన్మెంట్లో మరోసారి సామాన్యుల మీదకు కాంగ్రెస్ బుల్డోజర్...

-కంటోన్మెంట్లో గుళ్ళకు అధికారులు నోటీసులు.. బానుక..



సికింద్రాబాద్/కంటోన్మెంట్ సెప్టెంబర్23 తెలంగాణ పత్రిక :

కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నిర్మాణదారులను జర్నలిస్టులు,రాజకీయ నాయకులు,స్వచ్ఛంద సంస్థల ముసుగులో కొందరు బెదిరింపులకు పాల్పడుతున్నారు అన్ని బి.ఎన్ శ్రీనివాస్ అన్నారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలో మార్టిగేజ్ నిబంధనలకు లోబడి నిర్మానాలు చేపట్టాలని బిజెపి నాయకుడు బి.ఎన్ శ్రీనివాస్ సూచించారు.. కంటోన్మెంట్లో మరోసారి సామాన్యుల మీదకు కాంగ్రెస్ బుల్డోజర్... సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో కూల్చివేతలు,పికెట్ ఎరుకల బస్తీలో నిర్మాణంలో ఉన్న భవనాన్ని పోలీసు బందోబస్తు నడుమ కూల్చివేసిన కంటోన్మెంట్ అధికారులు,ఎంతో కష్టపడి నిర్మించు కుంటున్న ఇంటిని కూల్చివేయడంతో ఇంటి యజమాని,కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరైన అయ్యారు.ఈ సందర్భంగా బి.ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూస్థానిక నాలుగో వార్డులో అక్రమంగా నిర్మించినట్లు అధికారులు గుర్తించి కూల్చివేయగా,డిఫెన్స్ ఎస్టేట్ ఆఫీసర్ తో మాట్లాడి వివరణ ఇచ్చారు.అక్రమ నిర్మాణాలపై బోర్డు సీఈఓ అధికారుల దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఇది నిర్మాణం పై అధికారులు సదర్ యజమానికి నోటీసు జారీ చేయగా వారు కోర్టును ఆశ్రయించినా,స్టే రాలేదన్నారు. దీనితో రంగంలోకి దిగిన డిఫెన్స్ ఎస్టేట్ అధికారులు జోక్యం చేసుకొని ఆ ఇంటిని కూల్చివేసినట్లు తెలిపారు.కూల్చి వేతల పై మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ కూడా ఆరా తీశారని,డిఫెన్స్ ఇస్ స్టేట్ అధికారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారని బి.ఎన్ శ్రీనివాస్ స్పష్టం చేశారు.

**కంటోన్మెంట్లో గుళ్ళకు అధికారులు నోటీసులు**

దేవి నవరాత్రులు వేలగుళ్ళకు మూడు రోజుల క్రితం నోటీస్ ఇచ్చినట్లు తెలిసిన బీజేపీ నేతలు సదరు అధికారులతో చర్చించారు. దేవాలయాలు, ప్రార్థన మందిరాలు ప్రయివేట్ వ్యక్తులు అదీనంలో ఉంటే చర్యలు తప్పవని ఆ అధికారి హెచ్చరించారని వివరించారు. పత్రికల్లో వచ్చిన కథనలా పై బిజెపి రాష్ట్ర నాయకుడు బానుక మల్లికార్జున్ స్పందిస్తూ, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామని మల్లికార్జున్ తెలిపారు. కంటోన్మెంట్లో అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు పత్రికలోవచ్చిన కథనాలపై ఆయన ఆ భవనాల నిర్మాణం పై బోర్డు అధికారులతో సమీక్ష చేస్తామని స్పష్టం చేశారు.పత్రికలో వచ్చిన కథనాలకు తగిన ఆధారాలు చూపాలని ఆయన డిమాండ్ చేశారు. అవినీతికి అధికారులు,బోర్డు సభ్యులు,ప్రజా ప్రతినిధులు అని పేర్లతో రాయడంను తప్పుపట్టారు. కేవలం 6 నెలల్లో భవన నిర్మాణం సాధ్యమా? అని నర్మదా ప్రశ్నించారు..నిర్మాణదారులను,అధికారులను బెదిరిస్తే పోలీసులకు ఫిర్యాదుచేయాలంటున్న నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున తెలియజేశారు.. బతుకమ్మ వేడుకలు..భానుక నర్మదా మల్లికార్జున్.. బతుకమ్మ వేడుకలకు అనుమతించగా, దండియాకు మాత్రం అనుమతి లేదని అధికారులు తెలిపినట్లు నామినేటెడ్ సభ్యురాలు నర్మద మల్లికార్జున్ తెలిపారు. తెలంగాణ అంటేనే బతుకమ్మ,బోనాలు వేడుకలని ఆమె గుర్తు చేశారు.బతుకమ్మ వేడుకలకు అనుమతి ఇవ్వకపోతే తామే స్వయంగా పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు.ఎవరైనా బతుకమ్మ వేడుకలకు అనుమతులు లేవని అడ్డుకుంటే తమ దృష్టికి తీసుకురావాలని బానుక నర్మద మల్లికార్జున సూచించారు..

## బతకమ్మ వేడుకలకు ఆహ్వానం



సత్తుపల్లి, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

సత్తుపల్లి పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సత్తుపల్లి జిల్లా పరిషత్ బాలికల పాఠశాల లో బతకమ్మ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిదులుగా సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు అభివృద్ధి ప్రదాత, డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉచిత వైద్య ప్రదాత, టైగర్ డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నానున్నారు. కావున అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు, సత్తుపల్లి పట్టణం మున్సిపల్ మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, నాయకులు, సత్తుపల్లి ప్రముఖులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలనీ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. .

## హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

-డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఎల్ కృష్ణ ప్రసాద్

హుజురాబాద్ సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి లో నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ ఎల్. కృష్ణ ప్రసాద్ అన్నారు. ఆయన హుజూరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎన్ నారాయణరెడ్డితో కలిసి రోగులకు అందుతున్న వైద్య సేవలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, హుజురాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 23,761 రక్త పరీక్షలు నిర్వహించామని తెలిపారు. ఆగస్టు నెలలో 109 లాబ్ పరీక్షలు, 13,510 మంది ఔట్ పేషెంట్లకు చికిత్సలు అందించగా, 1,083 మందిని ఇన్ పేషెంట్లుగా చేర్చుకున్నామని వెల్లడించారు.13




కుటుంబ నియంత్రణ ఆపరేషన్లుఅలాగే, ఆసుపత్రిలో 106 మేజర్ శస్త్రచికిత్సలు, 334 మైనర్ శస్త్రచికిత్సలు,13 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, 103 ఆరోగ్యశ్రీ చికిత్సలు నిర్వహించినట్లు చెప్పారు. వైద్య సేవలు ఇంతటితో ఆగలేదని, 423 మంది గర్భిణీ స్త్రీలకు అల్ట్రాసౌండ్ స్కానింగ్లు, 964 మందికి ఎక్స్రేలు తీసినట్లు ఆయన వివరించారు. ఆసుపత్రిలోని వైద్యుల సహకారంతో రోగులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.కార్పొరేట్ ఆసుపత్రులలో జరిగే వైద్య చికిత్సలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను చూసేందుకు వచ్చే బంధువులకు వైద్యుల పట్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటానికి, సందర్శన వేళలను ఏర్పాటు చేశామని, ఆ సమయంలోనే వారు రావాలని సూచించారు. కార్పొరేట్ ఆసుపత్రులలో జరిగే వైద్య చికిత్సలు హుజురాబాద్ ఆసుపత్రిలోనూ లభిస్తున్నాయని, ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. త్వరలోనే ఆసుపత్రికి స్కానింగ్ యంత్రం రానుందని, దీనితో మరింత మెరుగైన చికిత్సలు అందిస్తామని చెప్పారు. ఈ సమీక్షా సమావేశంలో కరీంనగర్ వైద్య విధాన పరిషత్ ఏ.డి. నజీముల్లా,ఏ.వో. అహ్మద్, డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గంధం వెదజల్లుతున్న వంద పడకల హాస్పిటల్

-స్వయంగా పరిసరాలను సందర్శించిన రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు.

మణుగూరు సెప్టెంబర్ 23,తెలంగాణ పత్రిక.

మణుగూరు కేంద్ర బిందువు అయిన వంద పడకల హాస్పిటల్ లో నిత్యం వైద్య సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే దానితోపాటు శానిటేషన్ లో బాగంగా టాయిలెట్స్ మౌలిక సదుపాయాలు లేక హాస్పిటల్ పరిసరాలు మొత్తం దుర్గంధం వెదజల్లుతోందని రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు.మంగళవారం మహిళా మండలి సభ్యులు స్వయంగా వెళ్లి వందపడకల ఆసుపత్రి మొత్తం కలియతిరిగి రోగులకు సంబంధించి టాయిలెట్లు,బాత్రూములు పరిశీలించారు. అయితే అక్కడికి వెళ్లగానే దుర్వాసన వస్తోందని ఆసుపత్రి



సూపరింటెండెంట్ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.అదేవిధంగా జనరల్ వార్డులో ప్రజలు అనేక ఇబ్బందులు, ఎదుర్కొంటున్నారని, అలాగే అపరిశుభ్రత తాడవిస్తుందని అన్నారు. వాటిని పట్టించుకునే పరిస్థితి లేదని రేణుక అక్షర మహిళా మండలి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అపరిశుభ్రత కారణంగా డెంగ్యూ మలేరియా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా దీనికి సంబంధించిన కాంట్రాక్టర్స్, సిబ్బంది ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని హాస్పిటల్ కి సంబంధించిన టాయిలెట్స్ మౌలిక సదుపాయాలను వెంటనే శుభ్రపరచి,దుర్గంధం రాకుండా చూడాలని కోరారు.లేదంటే శానిటేషన్ కాంట్రాక్టర్ పైకఠిన చర్యలు తీసుకునే విధంగా హాస్పటల్ యాజమాన్యం పూర్తి బాధ్యత వహించాలని ప్రజలకు మరిన్ని మెరుగైన వైద్య సేవలు అందించాలని రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు కోరారు. కార్యక్రమం లో రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, సీనియర్ మహిళా నాయకులు ఎండీ షబానా, కోరి శ్యామల మరియు బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజత డాకూరి సౌజన్య ,బడిశా పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## అధ్వానంగా మారిన... రోడ్లు

-ఓ సారు మా గోస చూడరా...?

తెలంగాణ పత్రిక, మంచిర్యాల అర్బీ,సెప్టెంబర్ 23:

స్వాతంత్రం వచ్చి 78... సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ జన్నారం మండలంలో పలు గ్రామాలలో గడ్డం గుడా, రాయికుంట, ఇస్లాంపూర్, అల్లి నగర్, దొంగ పెల్లి, మల్యాల, జన్నారం-గొండగూడెం, ఇతర తదితర గ్రామాల్లో సరైన రవాణా సౌకర్యం లేదు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం పల్లెల్లోనే ఉండాలని గొప్ప గొప్ప నేతలు కలలు కన్నప్పటికీ అవి కలలుగానే నిలిచిపోయాయి. కంప్యూటర్ యుగంలో మనిషి పోటీపడి మేధాశక్తిని పెంపొంది అంతరిక్షంలో అడుగుపెడుతున్న ఈ రోజుల్లో రవాణా సౌకర్యం లేక మండల వాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాలకులు, అధికారులు రవాణా సౌకర్యం పై శ్రద్ధ చూపకపోవడంతో మారుమూల ప్రాంతాల్లో రహదారులు అద్వానంగా మారాయి. రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఆర్టీసీ బస్సు సేవలు కూడా ప్రజలకు అందడం లేదు. గడ్డం గూడెం నుండి జన్నారం మండలానికి వెళ్లే దారి మధ్యలో వాగు ఉండడం వలన వర్షాకాలం వచ్చిందంటే దాదాపు మూడు నెలలుగా ఆ గ్రామ ప్రజలు విద్యార్థులు, వృద్ధులు, నరకయాతన పడతారు. దాదాపు మూడు కిలోమీటర్ల మేరకు గుంతల మయంగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు



పడుతూనే గమ్యస్థానాలను చేరుకుంటున్నారు. రవాణా వ్యవస్థ లేక గర్భిణీ స్త్రీలు, బాలింతలు మార్గమధ్యలో చనిపోయిన అనేక సంఘటనలు ఉన్నాయి.

**పాలకులు, అధికారుల పట్టింపు కరువు**

మండలంలో రవాణా సౌకర్యం మెరుగుపడేందుకు రహదారుల నిర్మాణం దిశగా కృషి చేయాల్సిన పాలకులు, అధికారులు నిర్లక్ష్య వైఖరి కారణంగానే మండలంలోని రహదారులు అధ్వానంగా ఉన్నాయని, కొత్త రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడం తో మండలంలోని ప్రయాణికుల ప్రమాదకరంగా ఉన్న రోడ్లపై తప్పనిసరి పరిస్థితుల్లో



ప్రయాణాలు చేస్తూ.. గమ్యస్థానాలను చేరుకుంటున్నారు. మండలంలోని 29 అనుబంధ గ్రామపంచాయతీయులు ఉన్నప్పటికీ సగానికి పైన గ్రామాలకు నేటికీ మట్టి రోడ్లు ఉన్నాయి. అవి వర్షాకాలంలో బురదమయంగా తయారవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు స్పందించి మండలంలోని రహదారులను నిర్మించి రవాణా సౌకర్యం కల్పించాలని, బీటీ రోడ్లపై క్రేజీ వీల్స్ తిరగకుండా, ప్రవేటు వాహనాదారుల దోపిడీకి అడ్డుకట్ట వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పేదలకు మెరుగైన వైద్యం ప్రభుత్వమే అందించాలి

-డ్రగ్స్, గంజాయి, మత్తు పానీయాలను నివారించాలి

-ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) గుండాల మండల కమిటీ డిమాండ్

గుండాల, సెప్టెంబర్ 23 (తెలంగాణ పత్రిక):

ప్రగతిశీల యువజన సంఘం (పి వై ఎల్) గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గుండాల మండల ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా నిర్వహించి పలు సమస్యలపై విన్నపత్రాన్ని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మల్లేష్ రెడ్డి గారికి అందజేశారు. అదే విధంగా, గంజాయి, డ్రగ్స్, మత్తు పానీయాలను అరికట్టాలని కోరుతూ గుండాల పోలీస్ ఎస్సై సైదా రహు గారికి కూడా విన్నపత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు వుకే శ్రావణ్ అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షుడు పూనెం మంగయ్య, మండల కార్యదర్శి కల్తి సుదర్శన్ మాట్లాడుతూ – గ్రామాల్లో వర్షాల కారణంగా రోడ్లు



బురదమయమై, మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధులు విస్తరిస్తున్నాయని తెలిపారు. ప్రజల ఆరోగ్యం కోసం గ్రామాల్లో శానిటైజర్, బ్లీచింగ్ పౌడర్ పిచికారీ చేయాలని, దోమల మందులు పిచికారి చేయాలని, అలాగే విస్తృత స్థాయిలో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని డిమాండ్ చేశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలనీ, ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. గ్రామాల్లో డెంగ్యూ, టిబి బాధితులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. అదేవిధంగా, యువత ఉపాధి




లేకపోవడం వల్ల చెడు అలవాట్లకు బానిసలవుతున్నారని, కాలేజీలు, స్కూళ్ల సమీపంలో బెల్టు షాపులకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతోందని మండల కమిటీ తీవ్రంగా విమర్శించింది. ఈ కార్యక్రమంలో పూనెం కృష్ణ, కొమరం సమ్మయ్య, కుంజ నరేష్, గట్టి సురేష్, వజ్జా ధర్మరాజు, మోకాళ్ళ పాపయ్య, నునావత్ శంకర్, ధరావత్ మోహన్, అరేం రమేష్, పూనెం ప్రభాకర్, కల్తి సాంబయ్య, కిరణ్, కల్తి కార్తిక్, సనప సంపత్ తదితరులు పాల్గొన్నారు.